
9-10-81
125 పైసలు

ఆంధ్రసచిత్రవారపత్రిక



కసి! కసి! కసి!





"స్త్రీ అంటే నాకు పరమ అసహ్యం! ప్రతి ఆడది ఒక బిచ్! ఆడవాళ్లంతా చెడ్డవాళ్లే! అందుకే... అందుకే నేను వాళ్లను ద్వేషిస్తాను. ఆడవాళ్లంటే నాకు అసహ్యం వాళ్లందర్నీ చిత్రవధ చేసి మరీ చంపాలన్నది నా ధ్యేయం!"... ఉద్వేగంగా, ఉద్రేకంగా అరుస్తోన్న ఇరవైయేళ్లన్నా నిండని కుర్రాడతను. అతని కళ్లలో కసి తప్ప మరొకటి కనపడదు. అతని మనస్తత్వం ఏమిటి? పసితనంనుండీ అతనిలో రాజుకొంటున్న ఆ కసి ఒక మహా నగరాన్నెలా గజగజలాడించగలిగింది? అంత రాక్షసంగా అతని ఆలోచనల్ని తీర్చిదిద్దిన ఆ పరిస్థితులెటువంటివి? భయంకరమైన ఆ మానసిక విశ్లేషణను సరికొత్త పంథాలో మలచిన ఆంధ్రేతర భాషల్లో సుప్రసిద్ధుడైన తెలుగు రచయిత రాండార్‌గై 'కసి' అక్టోబర్ నెల 'చతుర'లో చదవండి

నాలుగు రంగుల ఆఫ్‌సెట్ ముద్రణలో కంటికి, మనసుకు విందు చేసే నవ నవలా వేదిక చతుర. 132 పేజీల పత్రికలో నెల నెలా ఒక సమగ్ర నవలను అతి తక్కువ ధరకు తెలుగు పాఠకులకు అందజేసే ఏకైక పత్రిక 'చతుర'. నవలతో పాటు అదనంగా అద్భుత 'చతుర ప్రపంచం'లో విహరింపజేసే 'చతుర మినీ కథలు'తో ఆహ్లాదపరుస్తుంది చతుర.

చతుర

రెండు రూపాయలే





కాని మీరు వదిలించుకోవాల్సింది
ఓ పటాన లొంగని, తీవ్రమైన
చుండు అయితే మీకు
కావాల్సిన షాంపూ, క్లినిక్‌ని
మించినదై ఉండాలి మరి



కొత్తది

క్లినిక్ స్పెషల్


క్లినిక్ మీ చుండుపై పనిచేసిందని, మీకు సరిగ్గా సరిపడిందని మాకు తెలుసు. అయితే ఓ పటాన లొంగని, తీవ్రమైన చుండుగల వారున్నారన్న సంగతి మాకు తెలుసు.

అందుకే ఓ పటాన లొంగని, తీవ్రమైన చుండును తొలగించేందుకు కొత్త సూత్రీకరణను ప్రవేశపెట్టాం. క్లినిక్‌ని మించినదది...దాని పేరు క్లినిక్ స్పెషల్. ఆ! ఇప్పుడు రెండు క్లినిక్ షాంపూలు ఉన్నాయి, మామూలు చుండుకు క్లినిక్...ఓ పటాన లొంగని తీవ్రమైన చుండుకు క్లినిక్ స్పెషల్ ఇక ఈ రెండింటి కలయిక చుండు సమస్యలన్నింటికీ నివారణే మరి.

హిందుస్తాన్ లివర్ లిమిటెడ్ వారి విశిష్ట ఉత్పాదన,

HLSC-5041

లోకంపోకడ



ఆంధ్ర సచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
[1938 - 1972]

శుక్రవారం : 9-10-'81
దుర్మతి నామ సం. ఆశ్వయుజ శు. ఏకాదశి
సంపుటము 75 : సంచిక 5

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

పోస్టుతో ఏడాది చందా రు. 67-60
ఆరు మాసాల చందా రు. 33-80
విడిప్రతి వెల రు. 1-25 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం:
నటి కవితా కిరణ్
(ఫోటో : జగ్‌మోహన్)

YOU never got so much freshness out of a pack before!



Old Spice Talc in a trim new pack with 40g. more spice than before

Peppery, potent Old Spice. A masculine fragrance that refreshes. Now get more of it, in a more streamlined pack than before.

CHAITRA-OS-74


మిల్క్ మెయిడ్
రుచికరమైన పాల తయారీకి

అతి రుచికరమైన పాలకోసం
3 అనువైన పద్ధతులు.

400 గ్రా. మిల్క్ మెయిడ్ డబ్బాను
తెరవండి.



అందులో వున్నదాన్ని 2 లీటర్ల పాత్రలో
పోయండి.



ఖాళీ అయిన మిల్క్ మెయిడ్ డబ్బాతో
కొలిచి 3-4 రెట్లు మీ రుచిని అనుసరించి
నీళ్లు కలపండి. బాగా కలపండి. అత్యంత
రుచికరమైన తీయని పాలు మీకు
లభిస్తాయి.



ఇప్పుడు చెప్పినట్లు కలిపిన పాలు వంట
పదార్థములు వేయడానికిని మరియు
సాధారణ వాడకమునకు మాత్రమే.

కావలసిన విధంగా రుచి
కరమైన తీయని పాలను
తయారుచేసుకున్న
తర్వాత, ఆ పాలతో మీరు
పాయసం, మిల్క్ షేక్స్,
రాజ్‌భోగ్, బర్ఫీలాంటి నోరూ
రించే రుచికరమైన తీపి తినుబండా
రాల్ని తయారుచేసుకోండి. మిల్క్
మెయిడ్‌లో తీపి వున్నది. ధరలు
పెరిగిపోతున్న ఈ రోజుల్లో
మీకు పంచదార
ఖర్చు కలిసివస్తుంది
కూడ.



మిల్క్ మెయిడ్
అతి రుచికరమైనది

CAS-500R

వినాయక చవితి సంచిక

ఎంత వ్రాసినా ఇంకా తక్కువ వ్రాసినట్లు గానే ఉంటుంది విఘ్నేశ్వరుని ముఖచిత్రంతో వెలువడిన 11—9—81 సంచిక గురించి వ్రాయ వలసి వస్తే! ఈ సంచికలో ప్రతి పేజీ కూడా ఏదో ఒక ప్రత్యేకతను సంతరించుకొన్నది. ఈ సంచిక గురించి ఒక్కమాటలో చెప్పాలంటే సింప్లీ సూపర్బ్.

టి. వి. శ్రీనివాసరావు, టి. సత్యప్రసాదరావు (అండలూరు)

* * *

వినాయకుని ముఖ చిత్రముతో వెలువడిన సంచిక వర్ణించలేనంత ఆకర్షణీయంగా ఉంది. లోపలి పేజీల్లో ప్రచురించిన కార్టూన్స్ మమ్మల్ని పుల్లీ పుల్లీ నవ్వించేలా చాలా బాగున్నాయి.

పి. రవీందర్‌రెడ్డి (మహబూబ్‌నగర్)

* * *

11—9—81 వ తేది నాటి వినాయక చవితి సంచిక విఘ్నేశ్వరుని ముఖ చిత్రంతో చాల అందంగా ఉంది. కైలాసంలో కలికాలం కథ చాలా బావుంది.

యల్. శ్రీనివాస్ (భువనేశ్వర్)

* * *

11—9—81 నాటి వినాయక చవితి సంచిక ఎన్నో ప్రత్యేకతలను సంతరించుకుని వచ్చి మా ముందు వాలింది. తిమ్మిని మించిన బమ్మి కథ చదివాను. భలే గమ్మత్తుగా ఉంది. ఈ వారం అందించిన కార్టూన్స్ చదివి కడుపుబ్బ నవ్వుకున్నాను.

కందిగట్ల ప్రభాకర్ (జనగాం)

* * *

వినాయక చవితి ప్రత్యేక సంచిక చదివాను. చక్కని కార్టూన్‌లతో సంచిక ఆద్యంతం హాస్య వెల్లువలా ఉంది. చవితి చంద్రుడు మాము దూసి నవ్వకముందే మా పొట్టలు చెక్కలయ్యాయి.

పాటికాని ప్రకాష్ (విజయనగరం)


* * *

"తండ్రిని అభిషేకించే తనయుడు" వినాయక చవితి సంచిక ముఖచిత్రం అద్భుతంగా ఉంది. ఇంతవరకు ఇటువంటి చిత్రం ఏ పత్రికలోను చూడలేదు. 'కైలాసంలో కలికాలం' వ్యంగ్య రచన బాగుంది.

ఎస్. ఇందుముఖి (హైదరాబాద్)

* * *

'వినాయకచవితి' సంచిక (11.9.81) మా ఇంటిల్లిపాదిని విశేషంగా ఆకట్టుకున్నది. విఘ్నేశ్వరుని ముఖచిత్రం చాలా బాగుంది. నిజం చెప్పాలంటే వినాయక చవితి సంచిక వినాయక చవితి పండుగకు ఒక రోజు ముందు వచ్చింది కాని అదే వినాయకచవితిరోజు వచ్చిఉంటే వినాయకునిపై ప్రచురించిన కార్టూన్లకు మా పొట్టలు పగిలి మేము తిన్న ఉండ్రాళ్లు, కుడుములు బయటకు



వచ్చి ఉండేవి. 'వినాయకచవితి ఆరోగ్యపు టంతరార్థాలు' వ్యాసం ప్రశంసనీయంగా ఉంది. కావిలింగోండరరావుగారు వినాయకుడుచేసిన ఇంటర్వ్యూ చవితి ఉండ్రాళ్ల కార్టూనులు చాలా బాగున్నవి. 41వ పేజీలో ప్రచురించిన ఏకదంత మహాప్రభో పోటో చిన్నదయినా కన్నులపండుగా ఉంది.

ఇక మిగిలిన శీర్షికల విషయానికొస్తే సినిమా పేజీలలో పద్మనాభం, రమాప్రభలకు నచ్చిన జోకులు బాగున్నాయి. అలాగే సినిమా జోకాయణం ఈ వారం కార్టూన్లలో పోటీపడింది. కార్టూనులు, జోకులు ఎక్కువగా ఉండటమే గాకుండా అవి హాస్యపూరితంగాకూడా ఉన్నాయి.

టి. వెంకటేశ్వరరావు, టి. వాసు (అండలూరు)

* * *

వినాయకచవితి సంచిక ముఖచిత్రము అత్యంత ఆకర్షణీయంగా ఉన్నది. దీనిలో ప్రచురించిన కైలాసంలో కలికాలం కథ హాస్యరసంగా చాలా బాగుంది. రచయిత్రికి నా ధన్యవాదాలు. కార్టూనులు బాగున్నాయి.

కొమారి మాలతి (విశాఖపట్నం)

* * *

వినాయక చవితి సంచిక ముఖచిత్రం పలు పురిని ఆకర్షించే విధంగా ఉంది. వినాయకునిపై వేసిన కార్టూన్లు అన్నీ కడుపుబ్బ నవ్వించాయి. కార్టూనిస్టులందరికీ నా ధన్యవాదాలు.

అనితాపాకరే (ఆదోని)

11—9—81 వ తేదీ ముఖచిత్రం చాలా బాగుంది. గీతాగారికి నా అభినందనలు. "కైలాసంలో కలికాలం" "తిమ్మిని మించిన బమ్మి" కథలు బావున్నాయి.

ఎ. రాజ్యలక్ష్మి (అమలాపురం)

* * *

11.9.81 ఆంధ్ర సచిత్ర వారపత్రిక ముఖచిత్రము విఘ్నేశ్వరుడు మమ్మల్ని ఆకర్షించింది. మరియు 44వ పేజీలో కలిలో వినాయకుడు చాల బాగుంది.

ఆర్. శ్రీనివాస్, పద్మ, సుజాత, విజయ (విశాఖపట్టణం)

* * *

వినాయకచవితి సంచికలో వినాయకచవితి ఆరోగ్యపు టంతరార్థాలు శీర్షిక ఎంతో ఉపయుక్తకరంగా ఉంది. కార్టూన్లు చాల బాగున్నవి.

పులివర్తి శ్రీరంగ (మొగిలిచెర్ల)

* * *

11·9.81 తేది వినాయక చవితి సంచిక ముఖచిత్రం ఆకర్షణీయంగా కొత్తతరహాగా ప్రచురించినందుకు అభినందనలు. ఈ వారం పత్రిక వెల పెంచి దానికి తగ్గ విలువలో పేజీలను పెంచినందుకు థాంక్స్. ఇందులో ప్రతి కార్టూన్ మంచి హాస్యాన్ని కలిగించింది.

ఎస్. అన్వర్ హుస్సేన్ (చిన్నగొట్టిగల్లు)

కథలు

4—9—81 సంచికలో ప్రచురించిన నాలో నేను కథ బావుంది. ఆసాంతం ఎంతో సస్పెన్సుతో నడిచినది. చివరకు అర్థమయింది అది మంచము వ్యథ యని. కథకు వేసిన చిత్రం చాలా బావుంది.

ఆర్. జలజ [రామ్‌నగర్]

పై వారమే!

దసరా సంచిక

పెద్దకథ

ఓ సత్యం కథ

ప్రారంభం!

ఎక్కువ పేజీలు—ప్రత్యేక వ్యాసాలు—శీర్షికలు—కార్టూన్‌లు!

ఫాలాక్షుని డైరీ

భర్తని ముక్కలుగా కోసిన భార్య !

శంకరన్ కోవిల్‌కు చెందిన 28 ఏళ్ళ శాంతికి 31 ఏళ్ళ వెల్లసామికి నాలుగేళ్ల క్రితం పెళ్ళి అయిందట. రెండేళ్ల కొడుకున్నాడట. వీరిద్దరూ రెండేళ్ల క్రితం విడిపోయారట. ఈ ఇద్దరి హితులూ, సన్నిహితులూ, స్నేహితులు కలసి మొన్న గస్టు నెలలో యీ ఇద్దర్నీ సమాధానపరిచారట. ఆగస్టు 28 న రాత్రి నిద్రపోతున్న వెల్లసామిని ఇనప కడ్డీతో శాంతి ఒకే ఒక దెబ్బ తల మీద కొట్టి చంపేసి, ఇంటికి తాళం వేసి అక్కడికి దగ్గర్లో వున్న తన వూరు వంటరిగా నడిచివెళ్ళి వేలుసామి అనే ఒకతన్ని పిలుచుకువచ్చి అతని సహాయంతో భర్త శరీరాన్ని ముక్కలుగా కోసి, ఓ గోనెలో కట్టి ఆ మూటను ఓ చెరువు ఒడ్డున పాతిపెట్టిందట.

ప్రాణం తీసిన గాలికబురు !

తిరువారూరుకు చెందిన మొయిదీన్ అనే ఒక వ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయాలు తగిలి ఆసుపత్రిలో చేరాడట. ఈ వార్త రూపాంతరం పొంది ఆయన చావు బ్రతుకుల మీద వున్నాడనీ, చచ్చిపోయాడనీ మారి — అతని భార్య 45 ఏళ్ళ ఫాతిమ్మకు చేరేసరికి ఆమె ఒక్క గుండె పోటు వచ్చి చనిపోయిందట. గాయాలకు కట్లు కట్టించుకుని ఆ మొయిదీన్ పెంటనే ఆమెకు అంత్యక్రియలు చేయాల్సి వచ్చిందట.

అన్నీ దొంగనోట్లే !


మధురై నుంచి తిరుచ్చి వచ్చిన ఓ బస్సులో ఎవరో పుణ్యాత్ముడొక పొట్లం వదిలివేశాడట. ఏమిటా పొట్లమని విప్పి చూస్తే 38 వేల రూపాయల మూల్యం గల నోట్లున్నాయట. కొయ్యబారి, తేరుకుని చూసే సరికి ఆ నోట్లన్నీ దొంగ నోట్లని తేలాయట.

పిల్లలు పుట్టినతర్వాత అందిన శుభలేఖ !

11—6—1976 లో పోస్టు చేయబడిన ఓ శుభలేఖ తన చిరునామాదారుని కోసం అనల్రైకమామూలు మనుగేర్చించేలా చేసి, చివరికి మద్రాసు వదలి, భారతదేశ మంతా తిరిగి తిరిగి 7—12—1980 న చిరునామాదారుని చేరిందట. పిన్ కోడుతో సహా అడ్రసు సంపూర్ణంగా వున్నదట పాపం! ఇంతకూ వివాహితులైన వధూవరులకు ఆ శుభలేఖ చేరేసరికి ఇద్దరు పిల్లలు కలిగారట. శుభం !

అంతరించిపోతున్న మానవ "జాతి !"

అండమాన్ దీవులకు చెందిన అంగి అనే ఓ జాతి నశించి పోతోందట. ఈ జాతికి చెందిన మనుష్యులు 1901కి కేవలం 672 మంది వున్నారట. ఆ సంఖ్య 1971 నాటికి 112 గా దిగజారి పోయిందట. అక్కణ్ణుంచి అది 97 గా దిగి పోయిందట. ఇటీవల యీ జాతిలోని ఒకామెకు ఇద్దరు పిల్లలు పుట్టేసరికి జాతి "హమ్మయ్యా! వీరిద్దరికీ మరో పది మంది పుట్టరా ఏమి" అని ఆనందించారట.



మెదడు కురుపులకు ఐసోటోపుల చికిత్స.

మెదడులోని కురుపులను ఆపరేషన్ ద్వారా తొలగించటం ఎల్లప్పుడు సాధ్యమయ్యే పనికాదు. దీనికి రేడియేషన్ చికిత్స కూడా ప్రమాదకరమే. ఈ కురుపులకు చికిత్స చెయ్యడానికి పశ్చిమ జర్మనీ శాస్త్రవేత్తలు ఒక క్రొత్త విధానాన్ని అభివృద్ధి పరుస్తున్నారు. ఈ విధానంలో కురుపుల చికిత్స కొరకు స్వల్పకాలిక రేడియో ఐసోటోపులను వుపయోగిస్తారు. మెదడు, పుర్రె, ఆ ప్రాంతంలోని రక్తనాళాల ఎక్స్‌రేలను తీసి వాటి సహాయంతో, ఐసోటోపులను సరిగ్గా కురుపు వున్న ప్రదేశంలో నేరుగా అమరుస్తారు. ఈ ఐసోటోపుల వలన కురుపులు క్రమేణా తగ్గిపోగలవు.

ఆచారం — అపచారం !


బాబూలాల్ శేఠ్ అనే ఓ విమ్యజాతి మహాశయుడు నాగపూరులోని సాయిబాబా ఆలయానికి 50 వేలు బహూకరించాడట. ఆ డబ్బు తీసుకున్న ఆలయ అధికారులు అతన్ని మాత్రం గర్భగుడిలోకి రానీయక, అయ్యా ఇది మా ఆచారం. అప్పితే దైవాపచారమవుతుందన్నారట.

ఉన్నమాటంటే .. ?

మద్రాసు తేనాంపేటలో ఓ ఇద్దరు దొంగ సారాయి అమ్ముతుండగా 28 ఏళ్ల కాసిమ్ అనే ఓ కుర్రాడు యిలా విధంగా దొంగసారాయి అమ్మి ఎంతమంది ప్రాణాలు తీస్తారు మీరు అని నిలదీసేసరికి అతన్ని ఇద్దరూ పట్టుకుని ఓ రిక్షాలో కొంతదూరం తీసుకుపోయి, నరుక్కున అతని ముక్కు కోసి 'పోరా' అన్నారట.

టెలిఫోన్ ప్రేమికుడికి దేహశుద్ధి !

ఫోనులో ఓ కోకిల కంఠం విన్న ఓ జులపాల యువకుడు కుతకుతలాడే హృదయంతో ఆమెతో అదే ఫోనులో ప్రేమ పాటాలు వప్పచెప్ప నారంభించాడట. ఢిల్లీలోని ఆఫీసర్ ఎంబసిలో ఆ యువతి సెక్రటరీగా వుద్యోగం చేస్తోందట. ఒక సంవత్సర కాలం ఫోనులోని ప్రేమ పాటాలు విన్న ఆమె అతన్నీతనింటికిరమ్మని ఓ సుముహూర్తాన్నాహ్వానించిందట. అంతపని చేసిన ఆ యువకుడు లోధారియో ఆమెను చూసి నీరుగారిపోయాడట. ఆమెకు 40 ఏళ్లట. పెళ్ళికి ఎదిగిన ఇద్దరు పిల్లలు కూడా వున్నారట. ఆ లోథారియో చేరుకునేలోగానే ఆమెభర్త అతనికి సకలోపచారాలూ చేసి పోలీసులకు వప్పగించాడట.



ఆ ఊరు -

ఇప్పుడిప్పుడే నాగరికతా లక్షణాల్ని ఎరువు తెచ్చుకుంటున్న అందమైన ఊరు....

ఆ ఊళ్లో మాధవరావు గారంటే అందరికీ అభిమానమూ వుంది, ఆయన మాటంటే మరెంతో గౌరవమూ వుంది చెప్పుకోతగినంత ఆస్తి లేకపోయినా - అందరి మెప్పూ పొందగలిగే మంచితనం ఆయనలో వుంది. ఎవరికైనా సహాయాలు చేయగల సాంప్రదాయం కూడా వుంది! అన్నింటిని మించి శ్రీరామచంద్రుడంటే ఎనలేని భక్తి వుంది. అందుకే ఆ ఊళ్లో-చెరువుగట్టు పక్కనే రామాలయాన్ని కట్టించారు ఆయన.

మాధవరావుగారమ్మాయి వసుంధరను కూడా ఎంతో అభిమానంతోటీ, గౌరవంతోట చూస్తారు అక్కడి వారంతా.

ఆ ఊళ్లో తెల వారి చాలా సేపయింది.

మబ్బుల దుప్పటీ కప్పుకున్న శీతాకాలం సూర్యుడు ఆకాశంలో ఆవలిస్తూ అడుగులు వేస్తున్నాడు. మబ్బును విడిచే వేడికిరణాలు 'తన లేత బుగ్గల్ని ఎక్కడ చురుక్కుమనిపిస్తాయో' అన్నంత భయంతో — వడివడిగా అడుగులు వేస్తోంది వసుంధర.

అదే రామాలయం!... ఆ ఊరి ప్రజలందరికీ దేవాలయం. అందులో అందమైన విగ్రహాలు. పాలరాతిని చెక్కి మూర్తిమంతం చేసిన అపురూప విగ్రహాలవి!...సీతారాములూ — ఆ పక్కనే, అన్నదమ్ముల అన్యోన్యతకు అర్థం చెప్పే లక్ష్మణస్వామీ — వారి పాదాల చెంత, సేవా తత్పరతకు భాష్యం చెప్పే పరమభక్త శిఖామణి ఆంజనేయస్వామి!

ప్రతిరోజూ ఉదయం — తమ దొడ్లో బొగడపువ్వులన్నీకోసి మాలకట్టి-సీతారాముల్ని అలంకరించటం వసుంధరకు అలవాటు. ఆ తర్వాత చెరువులో నీళ్ళు ముంచుకుని ఇంటికి వస్తుంది...

ఆ రోజు కూడా మామూలుగా పూలదండల్ని బిందెలో వేసుకుని చల్లగా వున్న లేత ఎండలో- వడివడిగా నడుస్తూ-రామాలయం చేరుకుంది వసుంధర.

సాధారణంగా సాయంత్రపు సమయంలో తప్ప- ఉదయం పూట ఎవరూ గుడికిరారు. ఆ చల్లని వాతావరణంలో అక్కడ యెంతో ప్రశాంతత కనిపిస్తుంది ఆమెకు.

బిందెలో వున్న పూలమాలల్నితీసి- సీతా రాముల విగ్రహాలకు అలంకరించింది. రెండు చేతులు జోడించి- భక్తి పారవశ్యంతో శ్రీరామచంద్రునికి నమస్కరించింది. ఆ క్షణాన- ఎందుకో ఆమె కళ్ళు చెమర్చి- మనసు ఉద్వేగంతో ఊగిపోయింది.

"నమస్కారం వసుంధరాదేవిగారూ!"

పిలుపు విని- భయం లాంటి తత్తరపాటుతో వెనక్కి తిరిగి చూసింది. అక్కడ, చిరునవ్వుతో చంద్రన్న నిలబడి వున్నాడు. ఆరడుగుల ఆజానుబాహువు. అమాయకంగా కనిపించే కళ్ళు. విరిసీ విరియని పువ్వులా... అతని పెదవులపైన నవ్వు...!

"శ్రీరామచంద్రుడే తనను కరుణించటానికి ఇలా రాలేదు కదా?" అని క్షణంపాటు పులకరింతో, విభ్రాంతో తెలియని స్థితిలో అలాగే చూస్తుండిపోయింది వసుంధర.

"నేనే వసూ! చంద్రాన్ని!" తనను తాను మళ్ళీ పరిచయం చేసుకున్నాడు.

అప్పటికి వాస్తవానికొచ్చింది వసుంధర.

"నువ్వా చంద్రం! ఎంత ఎదిగిపోయావ్? ఎవరో అనుకుని ఎంత భయపడ్డానో తెలుసా?" అతని వైపు చూస్తూ అన్నది.

"ఇంత పెద దానివైనా, ఇంకా భయం పోలేదన్నమాట'" వ్యవేశాడు చంద్రం.

"అది సరేగానీ, ఎప్పుడొచ్చావ్? అసలు ఇప్పుడెక్కడ వుంటున్నావ్? చదువైపోయిందా?" గబగబా అడిగింది అతన్నిగురించి అన్నీ తెలుసుకోవాలనే ఆతృత దాగివుంది ఆ ప్రశ్నల్లో.

"రాత్రే వచ్చాను! చదువైపోయింది, ఇక వుద్యోగం చెయ్యటమే తరువాయి. అదికూడా

తారలఫొటోలు

శ్రీదేవి., జయసుధ., జయప్రద, జయమాలిని. సుజాత., మాధవి., ప్రభ., కవిత, ఏయన్నార్, ఎన్టీఆర్., శోభన్‌బాబు, కృష్ణ, కృష్ణంరాజు, మోహన్‌బాబు, కమలహాసన్, చిరంజీవి! వీరిలో ఎవరి ఫొటో కావాలన్నా ఫొటోకి '3' రూ॥లు. ఎం ఓ చేయాలి...! ఫొటోలతోపాటు సినీతారల అడ్రసులున్న పుస్తకం కూడా పంపబడును!

ఎవరి ఫొటో కావాలో వ్రాయడం మరువకండి!

వై.కె.మూర్తి.

దాసరివారి వీధి * విజయవాడ-2.

మన్నికకు ప్రసిద్ధిచెందినవి.

అశోకాపెన్స్ & బాల్‌పెన్సు

REGD. No. 143646

అశోకా పాళీలు
లాంగ్ లైఫ్ పాయింట్లతో
తయారుచేయబడుచున్నవి

అశోకాపెన్‌వర్క్సు, తెనాలి. (ఆంధ్ర)



నూతన యవ్వనం పొందండి. సంతాన వంతులు కండి!
చర్మవ్యాధుల నుండి విముక్తులు కండి!!

హస్త ప్రయోగము వలన కలుగు నరముల బలహీనత శీఘ్ర స్ఖలనము అంగము చిన్నదగుట, అవసర కాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట. సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స. పోస్టుద్వారా చికిత్సకలదు
ప్రతి ఆదివారము భీమవరం షణ్ముఖ లాడ్జినందు
ఉ. 9.నుండి సా. 6—30 వరకు క్యాంపు కలదు.


డా॥ డి. మార్కండేయులు ఆయుర్వేద భిషక్, సెక్స్ అండ్ స్కిన్ స్పెషలిస్టు,
పార్కురోడ్, గుడివాడ - 521 301 ఫోన్ : 522 & 540.

త్వ ర లో వి డు ద ల

ప్రసిద్ధ నవలా రచయిత్రి ఆర్. సంధ్యాదేవి
మ రో మ ర పు రా ని న వ ల

"సంసార స్వప్నం"

క్వాలిటీ పబ్లిషర్స్, రామమందిరంవీధి, విజయవాడ-2.



ఒ లిం పి క్ టే ప్ రి కా ర్డ ర్
రు. 40/- లకే

చూడముచ్చటైన కేబినెట్‌లో బిగించబడినది. ఆటోస్టాప్, విం.ఐ.సి. కండెన్సర్, ఏ/సి-కరెంట్-బ్యాటరీ, ఆటో లీవర్ కంట్రోల్ గలవు. అదనపు స్పీకరు ఇయర్ ఫోన్ పాకెట్. వహాసేల్సు ప్రహోషను పథకంలో రు. 40/- లకే పొందవచ్చును. అడ్వాన్సు అవసరంలేదు.
నేడే మీ ఆర్డరు పంపండి. ఏజంట్లుకూడా కావలెను.

OLYMPIC INDIA (WAP)
Sachdeva Market, Hamilton Road, DELHI-110006.

రేపోమాపో వచ్చేయటానికి సిద్ధంగా వుంది!"

"ఏం ఉద్యోగం?" అడిగింది వసుంధర.

"వీలాంటి అల్లరి పిల్లలకు పాఠాలుచెప్పే ఉద్యోగం!"

"అంటే!?"

"లెక్చరర్!"

ఆశ్చర్యపోయింది వసుంధర.

'చంద్రం వింత పెద్దవాడయ్యాడూ?... చంద్రం వాళ్ళ నాన్న ఆ ఊళ్లోనే కుండలు చేస్తూంటాడు. ఆ కుండల్ని పట్నంపంతలో అమ్ముతూ— ఆ సంపాదనతోనే ఒక్కగానొక్క కొడుకు చంద్రాన్ని ఇంత పెద్దగా చదివించాడు. అలాంటి వాళ్ళు ఒకప్పుడు అసలు చదువుకుందుకు అర్హతలేని వాళ్ళుగా పరిగణించబడేవారు. కానీ ఇవాళ పదిమందికి చదువుచెప్పే అర్హతను గెలుచుకుంటున్నారు. మనిషికి కావలసిన వ్యక్తిత్వాన్నీ, సంస్కారాన్నీ ఇచ్చేది చదువు! అంతేకానీ కులమూ, మతమూ కానేకావు!'

అలా ఆలోచిస్తూ వుండిపోయింది వసుంధర.

"దేవుడి దర్శనం కోసం వస్తే దేవిగారి దర్శనం కూడా దొరికింది. అదృష్టవంతుణ్ణి. వస్తాను మరి! సాయంత్రం మళ్ళీ దేవాలయానికి వస్తాను. నువ్వు కూడా వస్తే— చిన్ననాటి కబుర్లు చెప్పుకుందాం!" అంటూ వెళ్ళిపోయాడు చంద్రం.

చిన్నతనంలో వసుంధరా — చంద్రం; ఆ వూళ్ళోనే కలిసి చదువుకున్నారు. దేవాలయంలోనూ, చెరువు పక్కన; జామతోటలోనూ కలిపి ఆడుకున్నారు—పాడుకున్నారు.

అప్పట్లో చంద్రం వింతో బాగా పాడేవాడు. స్కూల్లో ప్రతి మేష్టరూ పారం చెప్పడం మానేసి, చంద్రంచేత పాటలు పాడించుకుని వినేవారు. ఆ లేత వయసులో అతని గొంతు నాదస్వరం పలుకుతూంటే వింటూ పరవశించిపోయేది తను!

వాళ్ల చిన్నతనం—దేవుడు నిజంగా వాళ్లకు ప్రసాదించిన ఓ తియ్యనివరం! అప్పుడు తమ మధ్య హద్దులూ, సరిహద్దులూ వుండేవి కాదు. కులమతాల ప్రసక్తి వచ్చేదికాదు అలకలూ, అరమరికలూ తెలిసేవి కాదు.

మరి ఇప్పుడూ?...

తమకు వయసొచ్చాక — తన స్నేహానికి

అర్థం తెలిసొచ్చాక ఒకరి నొకరు ప్రేమించుకుంటున్నారని అర్థమయింది. దేవుడు మనసెందుకిచ్చాడో తెలిసొచ్చింది. మనసును మనసులోనే దాచుకోవటం కంటే—ఆ మనసును మరోమనసుకు అంకితమివ్వటంలోనే అర్థం, పరమార్థం వున్నాయని ఇద్దరికీ అవగాహనయింది.

చంద్రంతో మాట్లాడాలనీ — అతడి మాటలు వింటూ ఆ కళ్ళల్లో తాను కోరుకున్న వాటినెన్నిటినో చూసుకోవాలని ఆరాటపడింది వసుంధర.

ఆ సాయంత్రం జామతోటలో చంద్రాన్ని కలుసుకుంది. ఎంతసేపో, అతన్ని చూడాలనుకున్న ఆమె కళ్ళు సిగ్గుతో బరువుగా వాలిపోయాయి. ఎన్నో చెప్పాలనుకున్న అతని గొంతూ మూగవోయింది.

"చంద్రం..."— కొన్నిక్షణాల నిశ్శబ్దం తర్వాత ఆమె పిలుపు...

ఆరాధనగా చూశాడు చంద్రం ఆమెవైపు.

"ఇప్పుడు కూడా పాడుతున్నావా ?"— అడిగింది.

"ఎప్పటికీ పాడుతూనే వుంటాను...కానీ, నీ దగ్గరే, నా పాటకు పదిరెట్లు విలువ వస్తుందేమో అనిపిస్తుంది వసూ !"

"మరి ఒక్కపాట పాడవూ !"

"తప్పకుండా పాడతాను. చుట్టూ వున్న కొండల్లో ప్రతిధ్వనించేలా కాదు. నీ గుండెల్లో నిండిపోయేలా పాడతాను !" —

పాట ప్రారంభించాడు చంద్రం...

"జాబిలికెక్కడిదీ అందం,
వెన్నెలకెక్కడిదీ మనసు—
మచ్చలేని మణిదీపం
మనసిచ్చిన నెచ్చెలి — నీ రూపం..."

"ఎలావుంది పాట... ?"— పాట పూర్తయిన తర్వాత అడిగేడు.

"ఏమో... నాకేంతెలుసు ?"

"అదేం ?"

"నేనువింటేగా ? నీ పాట నన్ను ఏవో లోకాలకు తీసుకుపోయింది."

"అంతగా పొగిడితే నేను భరించలేను !" అంటూ ఆమె కళ్ళల్లోకి చూసేడు చంద్రం.

ఆమె కళ్ళల్లో తడి.

ఆశ్చర్యపోయాడు చంద్రం.

"ఏమిటి వసూ! ఎందుకా కన్నీరు?" అడిగేడు.



సమాధానం చెప్పలేక ఆమె పెదవులు కంపించాయి.

"చెప్పవా?" ఆమె భుజాలు పట్టుకుని కుదుపుతూ అడిగేడు.

"దేవుడు మనకీ శిక్ష ఎందుకు వేశాడు చంద్రం? మనిద్దరం కలిసి కష్టసుఖాలు పంచుకునే అదృష్టం లేదా?"

ఆమె కన్నీరు మరి ఆగలేదు. కట్టలు త్రెంచుకున్నాయి.

"ఏంచేస్తాం వసూ! సంఘాన్నిఎదిరించే శక్తి లేనివాళ్ళం. నేను ధైర్యం చేసినా మీ వాళ్ళు ఒప్పుకోవద్దూ?"

అతని ప్రశ్నలో ఆవేదన వుంది. కట్టుబాట్లనూ, సాంప్రదాయాల్నీ సృష్టించిన సమాజంపైన ద్వేషమూ వుంది.

ఆ ప్రశ్నకు బదులు చెప్పలేని వసుంధర—

"పొద్దుపోయింది. మరి వెడదాం!" అంటూ లేచింది.

రెండు నెలలు గడిచేయి—

ఉద్యోగరీత్యా చంద్రం మరో వూరు వెళ్ళిపోయాడు.


"మన ప్రేమ ఓటమిని అంగీకరించినా మన స్నేహం మాత్రం పవిత్రమైనది వసూ! ఎప్పుడైనా ఈ స్నేహితుడికి ఉత్తరాలు రాస్తూండు!" వెళ్ళే ముందు తన అడ్రస్ ఆమెకు అందిస్తూ అన్నాడు.

అతను వెళ్ళిపోయిన పది రోజులకే వసుంధర పెళ్ళికూతురయింది. పెళ్ళికొడుకు చంద్రంకాదు. రాజారావ్! పెళ్ళిచూపులనాడు రాజారావును చూపినపుడు మరోసారి చంద్రం జ్ఞాపకానికి వచ్చాడు. ఆ రాత్రి కలలో కూడా వచ్చి కన్పించాడు. కానీ తన కల చెదిరి

బాపూజీ బ్రతుకుతాడా!?

బ్రతుకుతాడు బ్రతుకుతాడు
అమరుడు మన బాపూజీ!
సందేహము వలదు మీకు
బాపూజీ బ్రతుకుతాడు!
చంపుకున్న మనమే మరి
బ్రతికింపగ సమర్థులము!
సంకల్పము కావాలి,
సంఘ బలము కావాలి,
సత్యబలము కావాలి,
నిత్యము శ్రమ చేయాలి!
సత్యదీక్షతో మనము
నిత్య దీక్షతో మనము
సత్యంతో సంఘంతో
సాధించెద మేదైనా!
సందేహము వలదు మీకు
గాంధీజీ బ్రతుకుతాడు!
చంపుకున్న మనమే మరి
బ్రతికింపగ సమర్థులం !

"హృదయం"



ఇండియాలో మొట్టమొదటి నిమ్మ డిటర్జెంట్ సబ్బు.

AB&M/M/DIL/CC 881 Tel

ఈ దిగువ కోర్సులలో చేరుటకు అభ్యరులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. మైన్ సర్వేయింగ్ : (మైన్ సర్వేయర్స్ కాంపిటెన్సీ ఎగ్జామినేషన)

విద్యార్హతలు : 10వ తరగతి పాస్ (ఇంటరు, పట్టభద్రులకు ప్రాధాన్యత)
వయస్సు : 17 సం. పూర్తి.
ఎగ్జామినేషన్ అథారిటీ : యూనివర్సిటీ ఆఫ్ మైన్స్ : ధన్‌బాద్ (బీహారు.)
పరీక్ష కేంద్రం : హైదరాబాదు.

పై ఉద్యోగములు భారతదేశములో 3000 పైగా ఖాళీలు కలవు విదేశాలలో మరెన్నో! జీతము రూ. 1000/- పైబడు ఉద్యోగము గ్యారంటీగా పొందగలరు. ఈ విషయము మైనింగు అధికారులతో సంప్రదించి ధృవీకరించుకొనవచ్చును. సీటు బహూ కొద్ది మాత్రమే!

2. B.Ed., (అన్నామలై యూనివర్శిటీ కరస్పాండెన్సు కోర్సు) :

విద్యార్హత : గుర్తింపు పొందిన ఏ విశ్వవిద్యాలయము నుంచైనా డిగ్రీ.

పై కోర్సులకు రూ. 5-00 M.O. చేసి అప్లికేషన్ ప్రాస్పక్టస్ పొందవచ్చును.
మేము ప్రవేశపెట్టు ఇతర కోర్సుల వివరములు త్వరలో వెలువడగలవు.

అప్లికేషన్లకు ఆఖరు తేదీ : 30-9-81.

వి. వి. రెడ్డి, డైరెక్టర్.

GRAMS : "TECHMINE" PHONE : 576

Visveswaraiah Memorial institute of Training, Technology, & Mine Surveying, High School Road, GUDUR-524101, Nellore Dt. A.P.

పోయింది. చందం పానంలోకి యివ్వడు రాజారావ్ రాబోతున్నాడు.

తనను ఓ యింటివాన్ని చేసి 'గుండెలమీద కుంపటి'ని దింపుకోవాలని అమ్మా నాన్నల తాపత్రయం మనసిచ్చిన మనిషి దూరం పోయినా ఎదురొచ్చిన జీవితంతో రాజీపడక తప్పటంలేదు

ఆ రోజే పెళ్ళి!

తాను పెళ్ళికూతురు హోదాలో రాజారావ్‌కి ఎదురుగా కూర్చుంది. ఇద్దరి మధ్యా అడ్డంగా వున్న తెల్లటి వస్త్రంలా వసుంధర మనసు శూన్యంగా వుంది. పెళ్ళి పందిరంతా ఒకటే సందడి అంతలోనే ఓ పక్కన కలకలం బైల్దేరింది రాజారావు తండ్రి కోరాలూ మీసాలూ మారుతూ – పెళ్ళిపీటలదగ్గరకు వచ్చాడు రాజారావ్ రెక్కపుచ్చుకున్నాడు.

"మంగళసూత్రం అవతల పారేసి – బయల్దేరు" అంటూ గర్జించాడు

తెలబోయిన రాజారావ్ – తండ్రి వైపు అయోమయంగా చూస్తూంటే–మాధవరావ్ గారు పరుగు పరుగున వచ్చి–ఆయన చేతులు పట్టుకున్నారు.

"ఇస్తానన్న లాంఛనాలు ఇవ్వందే – ఈ పెళ్ళి జరగదు!"- మాధవరావ్‌గారి చేతులు విదిలించుకుని – నిర్దయగా, తన కొడుకును లాక్కెళ్ళి పోయాడాయన.

'ఇలా జరుగుతుందా?' అని అంతవరకూ ఎప్పుడూ అనుకోని వసుంధర 'ఇలా ఎందుకు జరిగిందీ'– అని మాత్రం అనుకుంది పెళ్ళి పందిట్లో జనమంతా వెళ్ళిపోయినా – పీటల మీదనించి లేవలేక – నిస్సత్తువగా, నిస్సహాయంగ కూడ్చుండిపోయింది.

'తన తండ్రి పెళ్ళికొడుకు తండ్రికి ఇస్తానన్న కట్నం సమయానికి ఇవ్వలేక పోయాడు అందుకే పెళ్ళి ఆగిపోయింది!" అనీ – ఆ పెళ్ళి పందిట్లో అంతకు ముందు అందరూ తన తండ్రి అసమర్థతను గురించి చెప్పుకున్న మాటలు ...

కానీ –

జీవితాంతం తనతో కష్టసుఖాలు పంచుకుందుకు సహధర్మచారిణిగా వస్తున్న భార్య కంటే – తన వంశాన్ని నిలపటానికి తొమ్మిది నెలల పాటు మరో జీవిని తనలో భరించి పునర్జన్మనిచ్చే ప్రసవవేదనను అనుభవించి తనను కని పెంచే ఒక తల్లి కంటే– కట్నం

సుప్రభాతం

డబ్బుకే విలువనిచ్చే మనిషి–ఓ మనిషేనా?...

ఆ రాత్రి పొద్దుపోయినా నిద్రపట్టలేదు వసుంధరకి.

"ఛీ...ఛీ...ఇంత అవమానం జరుగుతుందనుకోలేదు. ఒక్కవారం రోజులు గడువిస్తే –కట్నండబ్బు పువ్వుల్లో పెట్టి మరీ ఇచ్చేవాణ్ణి! అంతా మన దురదృష్టం!"– ప్రక్కగదిలోంచి తండ్రి మాటలు వినిపించాయి.

నిజమే! ... అంతా దురదృష్టం! ... ఎవరిది? తనదా? తనను కన్నవారిదా? తనను కాదని వెళ్ళిపోయిన రాజారావుదా?...

ఎవరిదైనాకావచ్చు! తాను మాత్రం దురదృష్టవంతురాలు కాకూడదు! ఆ దృఢ నిశ్చయంతోనే లేచింది వసుంధర. అంతకు ముందు చంద్రం ఇచ్చిన అడ్రస్ తీసుకుంది.

పిరికిదానిలా ఎలాంటి సాహసమూ చేయబోవటంలేదనీ, తన భవిష్యత్తును నిర్ణయించుకొనేందుకై తాను ఆ ఇంటి గడప దాటుతున్నట్టూ ఓ ఉత్తరం రాసి – తన పక్కమీద పెట్టి – భవిష్యత్తులో కనిపించే వెలుగుకోసం ఆ చీకటి రాత్రిలో – బయటకు నడిచింది వసుంధర.

మర్నాడు, తెల తెల వారుతూండగా –

చంద్రం ఇంట అడుగు పెట్టింది. ఆశ్చర్యపోయాడు చంద్రం.


జరిగిందంతా చెప్పింది వసుంధర ...

"ఆడదానివైనా, ధైర్యంచేసి వచ్చాను చంద్రం! ఎందుకో తెలుసా! మన భవిష్యత్తు కోసం! జీవితాంతం నీ పాట వినటం కోసం ...ఇన్నాళ్ళూ తన పూజలు చేయించుకున్న శ్రీరామచంద్రుడే – నన్ను ఈ చంద్రం దగ్గరకు పంపించాడు. నీ పాదాల దగ్గర నాకింత చోటిస్తావా?" అడిగింది.


"తప్పు వసూ! పాదాల దగ్గర చోటు, పాతకాలంనాటి మాట! నీ కెప్పుడూ నా గుండెల్లో చోటుంటుంది వసూ! అవసరమైతే ఆడవాళ్ళు కూడా ధైర్యం చేయాలని, నువ్ వేసిన ముందడుగు చాటి చెబుతుంది!" ఆమెను తన హృదయానికి హత్తుకున్నాడు చంద్రం.

అతని కౌగిట్లో, తనివితీరని మనశ్శాంతి తనకా క్షణాన లభించినట్టు అనిపించింది వసుంధరకి

"ఈ క్షణం నించి మనిద్దరం ఒక్కటే వసూ! ఈ సంఘాలూ, సాంప్రదాయాలూ మన మధ్యకు ఇప్పుడింకరావు! మన జీవితంలో ఇకనుంచీ వచ్చేరాత్రులన్నీ శరద్రాత్రులు! ఉదయించే ఉదయాలన్నీ సుప్రభాతాలు!" అంటూ ఆమె కుడిచేతిని మెమ్మదిగా నొక్కాడు చంద్రం!



డా॥ పి. వి. కె. రావ్, B. A.,
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్.



వివాహము వాయిదా వేయ
నవసరము లేదు. హస్త
ప్రయోగం, నరముల బల
హీనత, శీఘ్రస్ఖలనములకు
ఆయుర్వేద చికిత్స.
పోస్టు ద్వారా చికిత్స కలదు.
రావూస్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి,
ఫోన్ : 700, 1010.

లైసెన్సు అవసరం లేదు
ఆధునిక పద్ధతులతో పటిష్ఠమైన ఇనుముతో తయారుచేయబడిన ఎక్స్‌పోర్టు క్వాలిటీ 6 షాట్ ఆటోమేటిక్ పిస్టల్. పిడుగులాంటి శబ్దముతో భయంకరమైన మంటనిచ్చును. క్రూరమృగములు, దొంగలు మరియు ప్రమాదముల నుండి రక్షించును. మీరు 6 షాట్లు ఒకదాని వెనుక ఒకటి వరుసగా కాల్చవచ్చును.



ధర రూ. 66-50 మాత్రమే. లెదర్ కేసు మరియు 100 బుల్లెట్లు ఉచితం. అదనపు బుల్లెట్లు 100కి రూ. 5/-. పోస్టేజి రూ. 8-50
VIJAY AGENCY (A-II)
CHHAPATI, ALIGARH

ఫోన్ 76369.
మికో-మిక్స్
మీవద్ద వుంటే
మరో హస్తద్వయాన్ని
మీరు పొందివున్నట్టే



ఆడియోవిజన్

★ వారఫలం ★

9-10-1981 శుక్రవారం మొదలు 15-10-1981 గురువారం వరకు

మేషం : 'గురుగ్రహం' అన్ని రంగాలలో సర్వానుకూలతను చేకూర్చగలవారం. వారం అంతా శుభదాయకంగా పరిణమించనున్నదని గ్రహించాలి. శుభకార్య ప్రస్తావన ఏదైనా సంభవమని చెప్ప వీలున్నది. స్త్రీలకు : రాజకీయంగా, క్రీడారంగంలో కళా సాహిత్య రంగాలలో అనుకూలత సంభవమనవచ్చు.

వృషభం : భూములు కొనుగోలు చేయుటమో, కళా సాహిత్య రంగాలలో అనుకూలత ఏర్పడడమో, చిత్రరంగంలో సదవకాశాలు లభించటమో, చెప్పదగినవారం. చాలమందికి చిన్నవో పెద్దవో అవకాశాలు లభించనున్నవి. స్త్రీలకు : ఉన్నత పదవు లందుకొనుటకు, 'ప్రమోషన్' సంపాదించుటకు, చేసే వృత్తి లాభదాయకం కావటం గమనించగలరు.

మిథునం శ్రద్ధాసక్తులతో, అన్ని వ్యవహారాలు సర్దుబాటు చేసికొనగలరు. ఒకానొక విషయంలో మీకు అనుకూలత ఏర్పడనున్నది. గ్రహించి మెలగండి. బంధువు లెవరో ఇంటికి రానున్నారని తెలిసికోండి. క్రీడారంగంలో, రాజకీయంగా చాలమందికి అనుకూలత చెప్పదగిన వారం. స్త్రీలకు : చాకచక్యంగా పనులు సర్దుబాటు చేసికోవటం, గృహ వ్యవహారాలు లాభదాయకంగా పరిణమించుట, లబ్ధి కనిపించుట గమనించగలరు.

కర్కాటకం . సాహిత్య రంగంలో ధనలబ్ధితోపాటు పేరు ప్రతిష్ఠలు కూడ అతిశయించగలవు. నల్గురిలో పేరు తెచ్చికొనే అవకాశం కూడా లభించకపోలేదు. బంధువులతో శుభకార్యం నిమిత్తం యిష్టగోష్ఠి గావించగలరు. స్త్రీలకు : నూతనోద్యోగ ప్రాప్తి, ఆదాయంలో వృద్ధి చెప్పదగిన అంశాలు.

సింహం : మీకు వైద్య వృత్తిలో పరిచయ ముంటే లాభించేవారం. సంఘసేవయందు మీరు అభిమానులయితే, శ్రమించి పేరు తెచ్చికొంటారు. వ్యాపారంలోనే మీకు అభిరుచి ఉంటే లాభించగలవారమే. చుట్టు ప్రక్కల వారితో విరోధం ఏర్పడుతుందేమో ! జాగ్రత్త ! స్త్రీలకు : సర్వరంగాలలో అభివృద్ధి గలదు.

కన్య : ఆదాయంలో వృద్ధి ఉన్నదనిగాని, అనుకున్నపనులు సానుకూల మవుతవనిగాని, ఆలోచనలు ఫలింపగలవనిగాని, ఉద్యోగ వృత్తులు సాఫీగా నెరవేరుతవి అనిగాని, సుఖశాంతులకు లోపములేదనిగాని చెప్పవీలు లేదు. స్త్రీలకు ఉద్యోగ వృత్తులందు అవకాశము, నూతన విషయాలుతెలిసికొనుటకు, నూతన పరిచయం ఏర్పడుటకు అనువైన వారం.

తుల : శ్రమతో కూడినవారం. ఒక్క విషయం అనుకూలంగా లేదే అని అనుకోవటం కద్దు. ఆదాయం స్వల్పంగా ఉండకపోదుగాని, వ్యయం మాత్రం అధికమే. వ్యాపారంలో నష్టం సంభవించే మార్గమున్నది. స్త్రీలకు : అధిక వ్యయం, వస్తువులు పోగొట్టుకోవటం, లాభించే విషయాలలో నష్టం రాగలదు.

వృశ్చికం : పరిస్థితులు నిరుత్సాహ జనకంగా ఉండటం, వ్యాపారంలో ఒడిదుడుకులు సంభవించటం, శుభకార్యాలోచనలు జరపటం, బంధువుల మూలాన ఏదోఒక మేలును పొందటం, నూతన విషయాలు తెలిసికోవటం జరుగుతుంది. స్త్రీలకు : సుఖ శాంతులకు లోపంలేదు. నూతన వస్తువులేవైనా కొనగలుగుతారు.

ధనుస్సు : గ్రహించండి. ఉత్తమ ఫలదాయక వారం. మిత్రుల ప్రోత్సాహం, నూతన విషయాలు తెలిసికోవటం, నూతన వస్తు సేకరణ, ఏదో ఒక విధంగా ఆదాయం పెరుగుట గమనించగలరు. ఆరోగ్యలోపం లేదు. శత్రుప్రియుల బెడద నుండి తప్పించుకోవలె. స్త్రీలకు : ఆదాయం గలవారం. ఉద్యోగంలో 'ప్రమోషన్' చాలమందికి లభ్యం.

మకరం : దూరబంధువులు ఇంటికి రాగలరు. దూరదేశాన్నుండి ఉత్తరాలమూలాన కొన్ని వార్తలు అందుకొంటారు. పెద్దల అనుభూతి, ముఖ్యుల అనురాగం, భూములనుండి ఆదాయమో, కొనుగోలు చేయుటమో జరుగుతుంది. స్త్రీలకు నూతనోత్సాహం, నిరంతర కృషి రాణించటం గమనించగలరు.

కుంభం : మీతో సహకరించేవారు, కలిసి ఆర్జనలో సహాయపడేవారు, వ్యాపారంలో సహకరించేవారు, ఉద్యోగ వృత్తులందు ప్రోత్సాహమిచ్చేవారుంటారు. గ్రహించండి స్త్రీలకు : సుఖ శాంతులకు లోపంలేదు. ఆదాయంగలవారం. నూతనోత్సాహంతో సర్వ రంగాలలో యత్నించదగినవారం.


మీనం : సమయానికి డబ్బు అందుతుంది. పెద్దలతో, అధికారులతో పరిచయం ఏర్పడనున్నది. వస్తువులో, వాహనమో కొనే ప్రయత్నం చేస్తారు. లాభస్థానస్థితుడైన 'కేతు' గ్రహం ఆదాయానికి సహకరించనున్నాడు. స్త్రీలకు : నగలో వస్త్రాలో కొనుగోలు చేయగలరు. వృత్తిలో మేలు జరుగనున్నది. రాజకీయంగా కొందరికు అనుకూలవారమే.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి



చూడగానే తెలుసుకుంటారు దాని గొప్పదనం
రుచిచూడగానే గ్రహిస్తారు దాని కమ్మదనం

చిక్కదనపు పరీక్ష...చేసి చూడండి...టాప్‌స్టార్ అన్నిటికన్నా మెరుగు...మరే ఇతర టీకన్నా చిక్కనిది — చిక్కదనంలో టాప్, కమ్మదనంలో టాప్.
ఎందుకంటే, ప్రత్యేకమైన భారతీయ తేయాకుల తాలూకు ఘాటైన (స్ట్రాంగ్) సమ్మేళనం నుంచి తయారైంది లిప్టన్ టాప్‌స్టార్... సంతృప్తి నిచ్చే చిక్కని, కమ్మని టీ కోరుకునే వారి కోసం!



లిప్టన్ టాప్ స్టార్ టీ

చిక్కదనంలో టాప్, కమ్మదనంలో టాప్

LIPTON

S, 6-2315 TL.



నిరీక్షణ

కె. కనకవల్లి

"డాక్టర్ బాబూ" చదువుతున్న మెడికల్ జర్నల్ టేబుల్ మీద పడేసి తలెత్తి చూసాను. ఎదురుగా రామన్న నిలబడి ఉన్నాడు.

రామన్న పాల వ్యాపారం చేస్తాడు. అతనికి నాలుగు ఆవులు, నాలుగు గేదెలు వున్నాయి. వాటికి అంటు వ్యాధులు, ప్రమాదకరమైన వ్యాధులు రాకుండా టీకాలు వేయించడానికి, వాటికి జబ్బు చేసినా మందులిప్పించడానికి రామన్న నా దగ్గరకు వస్తుంటాడు. రామన్నను చూస్తే నాకెంతో గౌరవం. రామన్న ఎక్కువ చదువుకోలేదు. అయితేనేం చదువుకొన్న వారికి కూడా తెలియని యెన్నో విషయాలు తెలుసతనికి. పాడి పశువులపట్ల అతడు చూపే శ్రద్ధ, వాటి ఆరోగ్య పరిరక్షణకై అతడు తీసుకొనే చర్యలు, నాకతనిపట్ల అభిమానాన్ని కలుగజేసాయి.

"ఏమిటి రామన్నా?"

"మా నల్లావు బాబూ, రెండు రోజుల నుండి అసలు గడ్డే ముట్టడంలేదు. ముంపుగా పడుంది. కాస్త చూస్తారేమోనని తోలుకొచ్చాను"

ఆవును పరీక్షించి, మందిచ్చి, రామన్నకు భయపడాల్సినదేమీ లేదని చెప్పి పంపేసాను.

టైం చూసాను. పన్నెండు గంటలయింది. వాసు కాలేజీ నుంచి ఇంటికివచ్చి వుంటాడు. జ్యోతి యింకా కాలేజీ నుండి వచ్చిందో, రాలేదో? ఇవ్వాళ యేదో టెస్ట్ వుందని రాత్రంతా మేల్కొని చదివింది. ఎలా రాసిందో?

ఆలోచిస్తున్న నేను "డాక్టరు గారూ" అన్న పిలుపు విని తలెత్తి చూసాను.


ఎదురుగా 18 సం॥ల అమ్మాయి నిలబడి ఉంది. ఆ అమ్మాయి చేతిలో ఒక ప్లాస్టిక్ బుట్ట ఉంది. అందులో ఏవో గుడ్డలున్నాయి. నేనామ్మాయి వైపు ప్రశ్నార్థకంగా చూసాను.

ఆ అమ్మాయి, ఆ ప్లాస్టిక్ బుట్టలో నుండి, గుడ్డల మధ్య నుండి ఒక నల్లని పిల్లిని తీసి టేబుల్ మీద పడుకోబెట్టింది.

"ఈ పిల్లి ఎందుకో నడవలేకపోతోంది డాక్టర్! అసలు ఏమీ తినటంలేదు. అరవటం లేదు" చిన్న పిల్లలా అన్నది.

నాకెందుకో ఆమె మాటలు వింటుంటే నవ్వొచ్చింది. సభ్యత కాదని ఆపుకొని, పిల్లి వైపు చూసాను.

నల్లపిల్లి. దానిమీద బూడిద రంగు


కార్యసాధన...
W.D. & H.O. WILLS
SCISSORS
Diamond Jubilee
STATUTORY WARNING
CIGARETTE SMOKING IS INJURIOUS TO HEALTH
సంతృప్తి
అద్భుతమైన రుచి
దానికదే సాటి
సిజర్స్
ఎప్పుడూ
సంతృప్తినిస్తుంది
సిగరెట్ తాగడం ఆరోగ్యానికి హానికరం
CIGARETTE SMOKING IS INJURIOUS TO HEALTH

మచ్చలు చూడటానికి చాలా భయంకరంగా వుంది చీకటో దాన్ని చూస్తే పిల్లలేకాదు పెద్దలు కూడా దడుసుకొంటారు. 'ఇంత భయంకరమైన పిల్లిని కాకపోతే, కాస్త అందమైన పిల్లిని పెంచుకోకూడదు ఈ అమ్మాయి' అనిపించింది నాకు.

"మీ పెంపుడు పిల్లాయిది ?"

"కాదండి ఏక్కడినుండో వచ్చి మా యింట్లో పిల్లలు పెట్టింది. రెండు రోజుల నుండి ఇలా పడివుంది. ఎందుకో మరి?"

పిల్లిని పరీక్ష చేశాను. జంతువులకువచ్చే ఒక రకమైన పక్షవాతమది ఆ రోగమొచ్చిన జంతువులు సాధారణంగా బ్రతకవు. అపస్మారక స్థితిలో మూడు నాలుగు రోజులుండి చని పోతాయి. మందులిచ్చినా ఏమీ ప్రయోజన ముండదు. అమాటే అన్నానా అమ్మాయితో

"అంటే ఈ పిల్లి బతకదంటారా? పాపం, దీని పిల్లలు! చాలా చిన్న పిల్లలండీ అవి" అందా అమ్మాయి, ఆమె కన్నుల్లో పల్చని నీటి తెర మెదిలింది

ఆమెను పరీక్షగా చూసాను గుండ్రని మొహం, పెద్ద కండ్లు, నల్లని నొక్కుల జుట్టు, చామనఛాయ, సన్నగా ఉంది నల్లని పూలున్న తెల్లని చీర, తెల్లని జాకెట్ ఆమెలో నన్ను విపరీతంగా ఆకర్షించినవి ఆమె కళ్ళు. ఆ కన్నుల్లో దయ,జాలి అవి 'ఆమె చాలా సున్నితమైన మనసుగల వ్యక్తి' అని వెల్లడి చేస్తున్నాయి.

పిల్లిచేత బలవంతంగా మందుతాగించాను "రేపు తీసుకొని రండి, చూస్తాను."

ఆమె తల ఊపి, పిల్లిని తీసుకొని వెళి పోయింది. నేను ఆమె వెళ్ళిన వైపే చూస్తుండిపోయాను.

ఎందుకో ఆ అమ్మాయి నా మనసును బలంగా ఆకర్షించింది ఎందుకో ఆమెనింకో సారి చూడాలనిపించింది ఆమె ఎవరు? నే నెవరు? ఏమిటి ఆమెకు, నాకు వున్న సంబంధం?నా మనసును నేనే ప్రశ్నించుకున్నాను

కళ్ళ ముందు నా జీవితం నిలిచింది.

* * *

నేను వెటర్నరీ డాక్టర్ కోర్స్ పూర్తిచేసి, ఉద్యోగంలో చేరిన ఆర్నెల్లకు నాన్న మరణిం చారు. అనాటి నుండి కుటుంబ భారమంతా నామీదే పడింది. పక్షవాతం వచ్చి అమ్మకు కాలు చెయ్యి పడిపోయాయి ఎన్ని వైద్యాలు చేయించినా ప్రయోజనం లేకపోయింది.

నిరీక్షణ

చెల్లెలు జ్యోతి కాలేజీలో బి ఏ చదువు తున్నది తమ్ముడు వాసు మూగవాడు 'డంబ్ అండ్ డెఫ్ స్కూల్'లో ఇంటర్ చదువుతున్నాడు.

అమ్మ, చెల్లి రోజూ, నన్ను పెళ్ళి చేసు కోమని పోరు పెడుతూ వుంటారు. జ్యోతి అమ్మ పనులన్నీ చేస్తుంది. ఇంట్లో పనులన్నీ చేసుకొని కాలేజికి వెళ్తుంది. చాలా శ్రమ పడుతుంది. పాపం!

"నీవు త్వరగా పెండ్లి చేసుకోరా అన్నయ్యా, వదిన వస్తే నాకు కాస్త సాయంగా ఉంటుంది."

ఏది ప్రస్తుతం?

నిజం నిప్పులాంటిది
అందుకే నమ్మినోళ్ళంతా
పారిపోతున్నారు,
కాలిపోతున్నారు.
అబద్ధాన్ని ..
పూజించినోళ్ళంతా
వెలిగిపోతున్నారు,
పెరిగిపోతున్నారు
ఎప్పుడో ఏదో జరుగుతుంది!
అప్పటికి నమ్మినోళ్ళుంటారా ???

— మాధవరపు కృష్ణ

నిజమే. ఇంట్లో ఇంకో స్త్రీ ఉంటే దాని శ్రమ చాలవరకు తగ్గుతుంది కాని ఆ వచ్చేవ్యక్తి ఈ శ్రమను పంచుకొంటుం దనే నమ్మక మున్నదా ?

మొదటి నుండి నాకు, నా కుటుంబం మీద అభిమాన మెక్కువ నాకే కాదు ప్రతివ్యక్తికీ ఉంటుందీ భావన. కాని అన్నా చెల్లెలు, తమ్ముడు వారి ప్రేమలు, అనురా గాలు మొదలైన భావాలన్నీ అమ్మ నాన్న చిన్నప్పటి నుండి ఎంతో జాగ్రత్తగా నూరి పోసారు అలాంటి నేను, రేపు నా భార్య నా వాళ్ళను నిర్లక్ష్యం చేస్తే సహించలేను.

ప్రతి వ్యక్తి కుటుంబంలో ఒక భాగం. అలాంటప్పుడు ఆ కుటుంబం పట్ల అతనికి కొన్ని బాధ్యతలున్నాయి. వాటిని నిర్వర్తించ టం అతని కర్తవ్యం కాని ఈ నిజాన్ని ఈనాటి ఆడపిల్లలెవరూ అర్థం చేసు కొన్నట్టు నాకనిపించలేదు మా యింటి చుట్టుపక్కల వాతావరణాన్ని, నా స్నేహితుల సమస్యలనే పరిశీలించి నేను ఈ నిర్ణయానికి వచ్చాను. ఈనాటి ఆడపిల్లలకు కేవలం భర్త, అతని సంపాదన కావాలి. అతని తల్లి దండ్రులు, అక్కచెల్లెళ్ళు, అన్నదమ్ములు వద్దు! అతనిబరువు బాధ్యతలు వద్దు!దాదాపు ప్రతి ఆడపిల్లా ఇలాగే ప్రవర్తిస్తున్నది

అందుకే నేను పెండ్లి చేసుకోలేదు నన్ను చేసుకోబోయే వ్యక్తి నన్ను సంపూర్ణంగా అర్థం చేసుకోవాలి నా వాళ్ళను ఆదరణతో చూడాలి ఆ వ్యక్తికి కావాల్సింది అంద చందాలు కాదు, కులగోత్రాలు కాదు చల్లని మనసు. ఆపదలలో, బాధలలో ఉండేవారిని చూచి జాలిపడే కరుణార్ద్ర హృదయం ఇవి చాలు నాకు ఈ గుణాలున్న వ్యక్తికోసం అన్వేషిస్తున్నాను నేను

హఠాత్తుగా, ఆ అమ్మాయి కండ్ల ముందు నిలిచింది నీళతో నిండిన నల్లని ఆ కండ్లు నేను అన్వేషిస్తున్నది ఈమె కోసమేనేమో అనిపించింది నాకు బాధ పడు తున్న ఒక ప్రాణి పట్ల అనేక దయ, ఆమె చల్లని మనసును తెలియజేస్తున్నది ఈమె నా భార్య అయితే? నా మనసు పులకరిం చింది

ఇవే ఆలోచనలతో ఇంటికి చేరాను. ఆ రాత్రంతా ఇలాంటివే కలలు ఆమె నా తల్లికి సేవలు చేస్తున్నట్టు, నా చెల్లిని, తమ్ముడిని ప్రేమగా చూస్తున్నట్టు, నేను ఆమె చెల్లాయి పెండ్లి చేస్తున్నట్టు, రకరకాల కలలు.

పొద్దున నిద్ర లేవగానే నిశ్చయించు కొన్నాను, ఇవ్వాళ ఆమె రాగానే ఆమెను గురించిన వివరాలన్నీ అడగాలని

పనులన్నీ ముగించుకొని రోజుకంటే ముందుగా చేరాను హాస్పెటల్‌కి ఆ రోజంతా ఆమె వచ్చిన మార్గం వైపే చూస్తూ కూర్చొన్నాను ఆమెకోసం ఎదురుచూస్తూ. ఆమె రాలేదు.

మర్నాడు, ఆ తర్వాత...రోజులు నెలలుగా మారిపోయాయి ఆమెకోసం నిరీక్షించటం నా దినచర్యలో ఒక భాగమైపోయింది. కాని ఆమె రాలేదు.

ఈ జలుబు లక్షణాలు మిమ్మల్ని చికాకు పెడుతూంటే...



ఈ కూపన్‌ని ఏ మందుల దుకాణాదారుడి దగ్గరకైనా నేడే తీసుకు వెళ్ళి డబుల్ పవర్ విక్స్ ఏక్షన్-500, రెండు మాత్రలను తెచ్చుకోండి ఉచితంగా!

ఉచితం నమూనా

మీరు విక్స్ ఏక్షన్-500 రెండు గోలీలు నమూనాగా ఉచితంగా తెచ్చుకోవడం కోసం, యీ కూపన్‌ని నింపి ఏ మందుల దుకాణాదారుడికైనా 7 రోజులలోగా యివ్వండి అంతే

పేరు ______________________

ఎడ్రసు ______________________

____


డీలర్‌గారూ

పూర్తిగా నింపిన యీ కూపన్ పుచ్చుకుని, దానికి బదులుగా విక్స్ ఎక్షన్-500, రెండు గోలీలను ఉచితంగా యివ్వండి మా సేల్స్‌మెన్ మీకు యీ రెండు గోలీలను మీకు తిరిగి యిచ్చేస్తాడు, దాంతోబాటె 10% హేండ్లింగ్ ఛార్జీల రూపంలో మీకు యిస్తాడు

వివాదం ఏదైనా వస్తే, కంపెనీ వారిదే తుది నిర్ణయం

మేనేజింగ్ డైరక్టర్
రిచర్డ్‌సన్ హిందూస్థాన్ లిమిటెడ్

APW 2



డబుల్ పవర్

విక్స్ ఏక్షన్-500

జలుబునుంచి ఉపశమనం యిస్తూనే మిమ్మల్ని చురుకుగా ఉంచుతుంది.

డబుల్ పవర్ విక్స్ ఏక్షన్-500లో గల అద్వితీయమైన 4 రకాల చర్య, రొంపా, జలుబూ, దాని లక్షణాలన్నిటినుంచీ సత్వరంగా ప్రభావపూరితమైన ఉపశమనాన్ని యిస్తుంది

ఉచితంగా యిచ్చే మీ విక్స్ ఏక్షన్-500 గోలీలను వెంటనే తీసుకోండి

OBM/7313 A TL

సీరియల్

నర్సింగ్‌హోం

శ్రీరంగం

రామచందురుడు ప్రొద్దున్న అయిదింటికే తలారా స్నానం చేసి అరగంట భగవద్గీత పారాయణం చేసి, తర్వాత తన సైకిలు తీసుకొని దానికి బాగ్ తగిలించి బయలుదేరుతాడు. చుట్టుప్రక్క ఉన్న ఊళ్లన్నీ తిరిగి అక్కడ కేసులుంటే పరీక్ష చేసి మందిచ్చి పన్నెండు గంటలకు యింటికి చేరుకుంటాడు. భోజనం చేసి తన యింట్లో ముందు వరండాలో చాపమీద కూర్చుంటాడు పేషంట్లు ఎవరేనా వొస్తే మందిస్తాడు. లేకపోతే యింటికి వచ్చి చూడాలని కబురుపెడ్తే – యింటికి వెళ్లి చూస్తూంటాడు. ఇప్పుడు మునుపటిలా సైకిలు తొక్కలేకపోతున్నాడు. సైకిలు తొక్కితే ఆయాసం వొస్తూంది. చెమటలు పడ్తూంటాయి పట్టిన చెమటల్ని తుడిచేసుకుని, వొక అయిదు నిముషాలు ఏ చెట్టుకిందయినా కూర్చొని తిరిగి బయలుదేరుతూంటాడు. అతన్ని ఎరిగినవాళ్లంతా అతన్నో కష్టజీవి అంటూంటారు. కొందరు కర్మయోగి అనికూడా అంటారు. అతను ఆయుర్వేదం యింగ్లీషు మందులూ రెండు కలిపి వాడుతూంటాడు. ఆయుర్వేద మందులు అతను కొన్నడు స్వంతగా తయారు చేసుకుంటాడు. అతనికి వోపిక ఉన్న రోజుల్లో అతనే కల్వాలలో భస్మం నూరుకొనేవాడు. అతనిలో వోపిక తరుగుతూన్నకొద్దీ కొడుకులకు ఆ నూరే పని అప్పజెప్పి, తనుమాత్రం తిరిగే పని, మందిచ్చే పని మాత్రమే పెట్టుకున్నాడు. ఒక పెద్ద గాడిపొయ్యి తవ్వించి అందులో భస్మాలు పుటాలు పెట్టేవాడు. చెట్ల మూలికలు దంపించి, వాటి కషాయాలు తీసి, వాటిని ఉడికించి సీసాల్లో పోసుకొనేవాడు.

అతని యింటినిండా కుండలే. వాటిలోనే అతను మూలికల్నీ, భస్మాలనూ, కావలసిన ముడి సరుకుల్నీ దాచుకొనేవాడు. అతను శాస్త్రోక్తంగా తయారుచేయడంనించి అతని మందులు బాగా పనిచేస్తాయి ఆ చుట్టుప్రక్కల అతని మందంటే మహా గురి. అతనూ అతని కుటుంబం మొత్తం కష్టపడ్డా నెలకు నాలుగు వొందల కంటె ఎక్కువ వచ్చేదికాదు. అందులో యింటి ఖర్చులు పొదుపుగా వాడితే మూడు వందల యాభై పోను వొక యాభై మిగిలేది కొడుకు రాజా చదువుకున్నన్ని రోజులూ, రామచందురుడు చాలా కష్టపడ్డాడు. ఒక పూట తిని మరో పూట సర్దుకుని రెండు వందలదాకా మిగిల్చి కొడుక్కి మనియార్డరు చేసేవాడు. రాజా ప్రాక్టీసు పెట్టేంతరవాత రెండు పూటలా తింటున్నాడు.

(గత సంచిక తరువాయి)

రాజా ప్రాక్టీసు పెట్టి అప్పుడే తొమ్మిది నెలలు కావస్తూంది. ఇన్నాళ్లూ రామచందురుడు, కొడుకు సంపాయించి కూతుళ్ల పెళ్లి చేసేస్తాడు అనుకున్నాడు. అలా జరుగదు అని తెలిసిపోయింది. ఇప్పుడు ఆ ఆశా మిగులలేదు.

రాజా వచ్చి వెళ్లినప్పటినించి అతనిలో నిస్పృహ నిరాశా అలుముకోసాగింది. అతనికి కళ్లు మూసుకున్నా, తెరచినా ఆడపిల్లలే కళ్లముందు మెదులుతున్నారు. 'ఎలారా భగవంతుడా?' అని క్షణక్షణం కుంచించుకుపోతున్నాడు. ఇంట్లో పిల్లలందరూ యీమధ్య 'నీ నిర్ణయంనించే మాకు యీ గతి పట్టింది. ఏ శోభా లేకుండా, యిలా మోడులా అయిపోయేము. దీనికి నువ్వే బాధ్యుడివి' అన్న చూపుల్తో చూస్తున్నారు.

ఇప్పుడు అందరికీ తనమీద కోపమే. వాళ్ల కోపాలు చూపినంత మాత్రంచేత పరిస్థితులు మారవుకదా. తండ్రిగా తనకు ఎన్నో బాధ్యతలు ఉన్నాయి. వాటిలో మొదటిది కూతుళ్లకు పెళ్లి చేయడం. రాజా చేయలేదు. వాడిదగ్గర డబ్బుంటే తప్పకుండా చేసేవాడే. దాచుకొనే మనిషి కాదు ఇప్పుడు కాకపోయి నా మరోరోజైనా వాడిని గురించి వీళ్లంతా తెలుసుకుంటారు. అలా అని చెప్పి తన బాధ్యత అంతా వాడి నెత్తిన రుద్ది తను కూర్చోలేడు ఏంచేయాలి ? ఏంచేసినా కూతుళ్ల పెళ్లి కావాలి అది ముఖ్యం. పేషంటు యిచ్చే రూపాయి అర్ధలో తను చేయలేడు.

రామచందురుడు మంచంలో పడుకుని ఆలోచిస్తున్నాడు. ఇంట్లో అందరూ పగలంతా తనమీద కోపంతో అలసిపోయి, సుఖంగా నిద్ర పోతున్నారు. తనకు నిద్రరావటంలేదు. రాత్రంతా ఆలోచిస్తూనే ఉన్నాడు. తెల్లవారుఝామున అతనికి ఏంచేయాలో తెలిసింది. ఇన్నాళ్లూ తను ఆ పని చేయలేదు తనకు చిన్నతనంలో ఆ మూలిక చెప్పిన యోగి తనచేత వొట్టు వేయించుకున్నాడు, తనెప్పుడూ డబ్బుకు ఇవ్వకూడదంటూ. కాని యిప్పుడు తప్పదు 'నన్ను క్షమించు' అని మనసులో తనకు ఆ రహస్యం చెప్పిన అతనికి దండం పెట్టుకుని, తృప్తిగా పడుకున్నాడు

మర్నాడు అతను లేచేటప్పటికి ఏడు అయింది స్నానం చేసి గీతపారాయణం చేసి, ప్రక్క ఊళ్లకు వెళ్లేబదులు, అక్కడకు మూడు మైళ్ల దూరంలో ఉన్న అడవిలోకి వెళ్లేడు తనకు కావలసిన మూలికల్నీ గోనెసంచీనిండా నింపి పది గంటలకే వొచ్చేసేడు యింటికి. పన్నెండుకుగాని రాని తండ్రి

జరిగిన కథ – 12 : డాక్టర్ రాజా ఎం. డి. లో గోల్డ్ మెడల్ సంపాయించుకొంటాడు. ఇప్పుడు అతను తన కుటుంబాన్ని మోయవలసి వుంది. రాజా, మంజుల ఇరువురూ ఒకరి నొకరు పరస్పరం ప్రేమించుకొంటారు. అతను ప్రాక్టీసుపెట్టి, కొంత ఆర్థికస్తోమత దక్కిన తరువాత పెళ్లిచేసుకోవాలని నిర్ణయించుకొంటారు. డా. విశ్వం సహాయంతో ప్రాక్టీసు పెడతాడు రాజా. ఎం.బి.బి.యస్. పూర్తి కాకుండానే కొంత డబ్బు ఖర్చుపెట్టి ఆర్. ఎం. పి. డిగ్రీ తీసుకొని డిస్పెన్సరీ తెరుస్తాడు డా. రాధాకృష్ణ. అతను తన భార్య సుగుణకు కూడా ఓ. ఆర్. ఎం. పి. డిగ్రీ సంపాయించి ఆమెను తన డిస్పెన్సరీలోనే లేడీడాక్టర్‌గా వేసుకొంటాడు. డాక్టర్ విశ్వం దగ్గరకు ఓ అమ్మాయి వచ్చి, మీరు లోగడ నా భర్తకు చేసిన 'వేసక్టమీ' ఆపరేషన్ ఫెయిల్ అయిందని అతనితో చెప్పమని, ఫీజు క్రింద తన గాజులు తీసి యిస్తుండగా, విశ్వానికి అహం అడ్డురాగా బయటకు పొమ్మంటాడు. ఆమె పోతుండగా భర్త పేరు అడిగి తెలుసుకొని ఆమెకు సహాయం చేస్తాడు. డా రాధాకృష్ణ ఎక్స్‌కౌన్సిలర్ సహాయంతో ఓ మందులషాపు పెట్టి, అందులో చదువూ సంధ్యా లేకుండా తిరుగుతున్న తన తమ్ములకు దొంగ సర్టిఫికేట్‌లు సంపాయించి వాళ్లను అందులో వుంచుతాడు. డా. విశ్వం నర్సింగ్‌హోం మేనేజర్ జబ్బుచేసి వెళ్లిపోతే, అతను వచ్చేవరకు ఆ సీటు డాక్టర్ రాజాకు అప్పగించుతాడు విశ్వం. అస్తవ్యస్తంగా వున్న ఆ నర్సింగ్‌హోంను చూసి, దానిని ఓ దారికి తేవాలని ప్రయత్నిస్తుంటాడు రాజా. ఆసుపత్రిలో తన పని అయిపోయింతర్వాత డా. విశ్వం నర్సింగ్‌హోంలో అతనికి అసిస్టెంట్‌గా పని చేస్తుంటాడు డా. శేఖర్. వళ్లు కాలిపోయిన విశ్వం స్టూడెంట్ డా. ఉమను అతని నర్సింగ్‌హోంలో చేరుస్తారు ఆమె అప్తులు. ఉమ కోర్కెపై ఆమెకు ఏ విధమైన ట్రీట్‌మెంట్ చేయకుండా ఆమె భర్త వచ్చేవరకూ ఉంచుతారు విశ్వం, శేఖర్. అతను వచ్చిన తర్వాత ఆ భార్యాభర్తలిరువురు కన్నుమూస్తారు. రాధాకృష్ణ తనకు అలక్ష్యం చేస్తున్నాడని రమేష్‌ని ఆశ్రయించాలని చూసిన ఎక్స్‌కౌన్సిలర్‌ని అతను బయటికి గెంటుతాడు. ఉమ చావు రాజా, శేఖర్, విశ్వం మనస్సులలో చెరగని ముద్ర వేస్తుంది. ఇంజనీరు చదువుతున్న డా. విశ్వం ఒక్కగానొక్క కొడుకు నీటి ప్రమాదంలో చనిపోతాడు. విశ్వం దంపతులకు మనశ్శాంతి కోసం వారిని ఆయన తమ్ముల దగ్గరికి పంపుతారు రాజా, శేఖర్. డా. విశ్వం నర్సింగ్‌హోంలో ఎటెండర్ సీను రాత్రిళ్లు జరుపుతున్న అక్రమ వ్యాపారాన్ని రహస్యంగా కనుగొని వాన్ని రూపుమాపుతాడు డా. రాజా. తను పెట్టుబడిపెట్టి ఎక్స్‌కౌన్సిలర్‌తో వడ్డీ వ్యాపారం చేయిస్తుంటాడు రాధాకృష్ణ డా. రమేష్ వూరు విడిచి పారిపోయేటట్లు చేస్తారు రాధాకృష్ణ, ఎక్స్‌కౌన్సిలర్లు. ఆడపిల్లల పెళ్లి విషయం తండ్రి ప్రస్తావించగా తన అశక్తత తెలియజేస్తాడు రాజా.

ఆ రోజు పదికే వచ్చేడంటే యింటిల్లిపాదీ మొదట ఆశ్చర్యపోయేరు. రామచందురుడు తను తెచ్చిన మూలికల్ని కొడుకులచేత దంపించి — కుండెడు కషాయం తీసి కుండలో దాచివుంచేడు. మూడు గంటలకు పని పూర్తికాగానే, ట్రంకు తెరచి వొక వెయ్యి రూపాయలు తీసుకుని భార్యతో తను రాత్రి గాని రానని బస్సులో సికిందరాబాదు ప్రయాణం అయేడు. అతను దిగేటప్పటికి నాలుగు అయింది. రిక్షా కట్టించుకుని సరాసరి తనకు తెలిసిన పత్రిక అతని దగ్గరకు వచ్చి 'నా ఎడ్వటయిజ్‌మెంటు మీరు పత్రికలో రోజూ పది రోజులు వేయాలి. ఇదండి యీ వెయ్యి రూపాయలూ ఉంచండి' అన్నాడు.

పత్రికాధిపతి 'రాసి యివ్వండి మేటరు' అన్నాడు.

రామచంద్రుడు జేబులోంచి కాయితం తీసి యిచ్చేడు. పత్రికాధిపతి దాన్ని చూసేడు. అందులో 'రామచందురుడు గ్యారంటీ క్యూర్ ఫర్ ఆస్థమా. ఇది వాడిన నాలుగు రోజుల్లో ఉబ్బసం నయం కాకుండా ఉంటే, మీరు కట్టిన డబ్బుకు రెండింతలు తీసుకోండి' అని క్రింద అతని పల్లెటూరు అడ్రసు ఉంది.

'పత్రికాధిపతి నిజంగా యిస్తారా ?' అన్నాడు.

'యివ్వను' అన్నాడు రామచందురుడు.

'మరి యిస్తారు అని ప్రింటు చేయమన్నారే' అన్నాడు.

'అవును తగ్గకపోతేనే' అన్నాడు రామచందురుడు.

అతని ధైర్యం చూసి పత్రికాధిపతి 'నాకే ఆస్తమా ఉంది. రాత్రి యిది రోజూ ప్రాణం తింటూంది' అన్నాడు.

'అయితే మీరూ వాడండి' అన్నాడు.

అతను యిలాంటి క్యూర్‌లు వాడి వాడి విసిగిపోయేడు. ఎడ్వటయిజ్‌మెంటు యిచ్చేవాళ్లంతా దొంగలు, అనుకున్నాడు. కాని యిలా మీరు కట్టిన డబ్బుకు రెండింతలు తీసుకోండి అన్న ఎడ్వటయిజ్‌మెంటు అతను యిప్పటిదాకా వినలేదు. 'ఇందులో నిజం ఏమైనా ఉండొచ్చేమో' అన్న ఆశతో మాటరు తన చేతికిందతనికి యిచ్చి అతను 'రండి మీ పల్లెటూరు నా కారులో వెళదాం' అన్నాడు.

యిద్దరూ కలిసి పల్లెటూరు వచ్చేరు. రామచందురుడు వొక అవున్సు మందు సీసాలో యిచ్చి 'రోజూ వొక చెంచా రాత్రి తీసుకోండి,' అన్నాడు.

ధర ఎంత అన్నాడు అతను.

'వంద' అన్నాడు రామచందురుడు.

అతను మాట్లాడకుండా వంద అతని చేతికిచ్చి వెళ్లిపోయేడు.

రెండు రోజులు పేపర్లో పడేటప్పటికి రోజుకి యిద్దరూ ముగ్గురూ రాసాగేరు. అయిదో రోజు పత్రికాధిపతి తన కారులో అతని స్నేహితుల్ని అయిదుగుర్ని తెచ్చేడు. మందుని తెగపొగిడి — ఆ అయిదుగురుచేతా తలా వంద యిప్పించేడు.

అలా రామచందురుడి ఆదాయం పెరగ జొచ్చింది — రోజు రోజుకీ ! నెలాఖరు అయేటప్పటికి రోజుకి యిరవైదాకా రాసాగేరు

మొదటి నెలలో అతనికి వసూలయింది నాలుగు వేలు.

'అమ్మాయిలూ మీ పెళ్లిళ్లు మూడు నెలల్లో చేసేస్తాను' అంటూ ఆరాటం లేకుండా హాయిగా నిదురపోయేడు నాలుగు వేలూ లెక్కపెట్టిం తరువాత.

* * *

మర్నాడు శేఖర్ వచ్చి రవిని చూసేడు. రవి వొక కాలు బాగుంది కాని మరో కాలు మాత్రం మడమలమీదకు బాగా వాచింది. ఆ పాదాన్ని ముట్టుకుంటే, రవికి అసలు స్పర్శ తెలియనేతెలియటం లేదు. కాలివేళ్లు కదిలించమంటే ఆడించలేక పోతున్నాడు. మరో కాలు ముట్టుకుంటే చాలు అమ్మో అంటూ గొడవ చేస్తున్నాడు. అతనికి నాలుగు రోజులనించి జ్వరం చాలా వస్తూంది ఆ జ్వరంలో పలవరింతలు. కండిషను చాలా ఆందోళనకరంగా ఉంది. డాక్టర్ శేఖర్ రాజాతో 'యిది గాంగ్రీన్ డాక్టర్! మనం రక్తనాళాన్ని కుట్టినా లాభంలేకపోయింది. కాలు పోయింది. ఈ కాలు తీసేదాకా యితని కండిషను మెరుగవదు.'

'ఇంకో కాలు ఎలా ఉంది' అన్నాడు రాజా.

'యిది యిప్పటివరకూ బాగానే ఉంది ఇంకొన్ని రోజులు అబ్జర్‌వేషన్‌లో ఉండేదాకా ఏం చెప్పలేం.'

'మరి మనిషి యింత బలహీనంగా టాక్సిక్‌గా ఉన్నాడే. అనెస్థీషియాకి తట్టుకోగలడా ?'

'తట్టుకోలేడు. అందుకే అయిసుముక్కలు పెట్టి కాలుని మొద్దుచేసి తీసేద్దాం. మొదలు కాలు ఎక్కడకు చెడిపోయిందో అక్కడికే తీసేద్దాం తర్వాత కొంత జనరల్ కండిషన్ మెరుగుపడిం తరువాత అనెస్తీషియాతో మోకాలు క్రిందదాకా ఆపరేషన్ చేసి కృత్రిమకాలు అమర్చేలా చేయాలి.

'సరే' అన్నాడు రాజా.

రవి తల్లిదండ్రులు గత్యంతరంలేక కొడుకు కాలు తీసేందుకు అనుమతి యిచ్చేరు.

ఏ మత్తుమందూలేక అయిసులో కాలు కొంచెంసేపు ఉంచి అతన్ని నలుగురు కదలకుండా పట్టుకుని కాలు కొట్టేస్తూంటే అతను అరచిన అరుపులు, రాజా గుండెని కదిలించివేసేయి.

'డాక్టర్ ! కుర్రాడికి బాధ చాలా ఎక్కువగా ఉన్నట్టుందే' అన్నాడు

'ఉంది. కాని మనం ఏం చేయలేం భరించాలి'



ఆనందో బ్రహ్మ

ఆనందో బ్రహ్మ !
అందుకే కదాకర్మ
ఆచరించాలి మనం !

పాపం ! బోసినోటి బాపూజీ,
"అంతఃకరణలేని ఆనందం
సామాజిక మహాపాపం!"
అని అన్నారు పాపం !

అక్టోబరు నెల
ఆనందానికి నిలయం !
బాపూజీ జన్మించిన నెలలోనే

అంతఃకరణను మత్తులో ముంచి,
నిషాజాలంలో జలకాలాడించాలని,
క్రొత్తగా వేలంపాటల్లో నెగ్గిన
పుణ్యాత్ములచే... ...
ఆనందబ్రహ్మల గొంతుకలలో
తీర్థాన్ని పోయిస్తూ — ఆనందింపజేస్తూ
అక్టోబరు నెల పవిత్రతను
కాపాడేస్తున్నారు !

"భారతదేశానికి ఒక గంటసేపయినా
నేను నియంతనైతే... ...

మొట్టమొదట సారా దుకాణాలన్నింటినీ
నష్టపరిహారం యివ్వకుండా మూయించేస్తాను!"

అనికదా అన్నారు బాపూజీ !
అందుకనే... ...
బాపూజీ ఆత్మశాంతి కోసం
క్రొత్తగా వేలంపాటల్లో నెగ్గిన
సారా పుణ్యాత్ములకు,
స్వంత దుకాణాలు తెరచేటందుకు
అక్టోబరు నెలనే
అంచక్కా ఎంపికచేసేరు మన ఏలికలు !

— ఆకుండి నారాయణమూర్తి

నర్సింగ్ హోం

అంటూ తన పనిచేయడం మొదలుపెట్టేడు. నలుగురు పట్టుకున్నా అందర్నీ తోసేస్తున్నాడు రవి. కుర్రాడు ఎంత కదులుతూన్నా డాక్టర్ శేఖర్ తన కళ్లను తిప్పకోకుండా చాలా నీట్‌గా ఆపరేషన్ చేసేడు. ఇంకొకళ్లు అయితే యింకో యిద్దరికి కబురంపి కాళ్లు పట్టుకోమనేవారు. కాని శేఖర్ అలా చేయలేదు

ఆపరేషన్ పూర్తి అయేటప్పటికి రవి వొళ్లంతా చెమటతో తడిసిపోయింది. కుర్రాణ్ణి వార్డుకి పంపించి శేఖర్ మరో గంట కూర్చొని వెళ్లిపోయేడు.

* * *

రాధాకృష్ణ యిప్పుడు ఎక్సురే, యీసీజీల గురించి ఆలోచిస్తూన్నాడు. బాంకు లోను తీసుకుని తను యీ రెండుకూడా పెడితే తనకు ఆర్ఎంపీల సపోర్టు ఎలాగూ ఉంది. ఈ యక్సురే, యీసీజీ వొక్క ఆర్ఎంపీలకేకాదు అందరు డాక్టర్లకూ కావాలి. తను ఎవరినైనా కలవొచ్చు. ప్రతీ పండుగకూ వొక గ్రీటింగు కార్డు, ప్రతీ మూడు నెలలకూ, అందరు డాక్టర్లకూ వొక పార్టీ యిస్తే చాలు, దానిమీద వచ్చిన డబ్బు అదే బాంకీ అప్పును తీర్చేసుకుంటుంది. యక్సురే రిపోర్టు గురించి తను ఎవరైనా రేడియోలజిస్టుని పట్టుకుని రాయించేస్తాడు. ఈసీజీ రిపోర్టులు ఎవరైనా ఫిజీషియన్ రాయాలి తను విన్నాడు రాజా చాలా మంచివాడని. మంచి సబ్జట్టు ఉందని. అతనికి రిపోర్టుకు యెంతని యిస్తే? మాట్లాడి చూడాలి. తను బాంకీవాళ్లతో ఎప్పుడో అన్నాడు వాళ్లు తప్పకుండా అప్పు యిస్తాం అన్నారు. రాధాకృష్ణ ప్రొద్దున్నే బాంకీ మేనేజరుకి ఫోన్ చేసేడు. అతడు 'పది గంటలకి మీరు వస్తే అన్ని ఫార్మాలిటీస్ పూర్తి చేసేద్దాం' అన్నాడు.

కౌన్సిలర్ వచ్చి కొంచెంసేపు కూర్చున్నాడు. అతని వడ్డీల బిజినెస్సు చాలా బాగుంది. అందుకే రాధాకృష్ణ మరో ఇరవైవేలు అందులో పెట్టేడు. ఇంకా అతనికి పెట్టాలని ఉంది. తనూ, కౌన్సిలర్, యింకో ఆరుగురు అభూతపేరులతో స్థాపించిన సొసైటీ రిజిష్టరు అయింది. ఊరికి కొంత దూరంలో అయిదు ఎకరాల స్థలం గజం ఎనిమిది అణాలు పడేటట్టుకొన్నారు. దానికి ప్లాను గీయించి, అప్రూవ్ చేయించి లాండ్ సమంచేయించి రూపాయకు అమ్మాలి. ఈ కాలంలో రూపాయకు అమ్ముతున్నామని నోటితో అంటారు. కాయితం మీద రాస్తారు. కాని ఎనిమిది రూపాయలకు పోతోంది. అంటే ప్రతీ గజానికి ఏడురూపాయల బ్లాక్ అంటే వొక మూడు లక్షల లాభం ఇద్దరికీ. ఈ కార్ల బిజినెస్ నెలకు మూడు వేలు లాభం తెస్తూంది.

ఇప్పుడు ఈ లాండ్ బిజినెస్‌కి తోడు ఫ్లాట్ బిజినెస్ కూడా మొదలు పెట్టాలి. ఎక్కడయినా బిజినెస్ సెంటరులో వొక అయిదువేల గజాల స్థలం తీసుకుని అక్కడ అయిదు అంతస్తుల కాంప్లెక్సు మొదల పెట్టాలి. స్థలానికే పదిలక్షలు అవుతుంది. మొదట పదిలక్షలు ఇవ్వకుండా నెలకు రెండున్నర లక్షలు యిచ్చేటట్టు, పూర్తి పది లక్షలూ నాలుగునెలల్లో యిచ్చేటట్టూ అగ్రిమెంటు రాయించుకోవాలి. అగ్రిమెంటు పూర్తికాగానే సిటీ కాంప్లెక్సు అంటూ అడ్వర్టయిజ్‌మెంటు మొదలు పెట్టి — శంకుస్థాపన చేయించేయాలి. భూమిమీద నించి వొక అడుగు గోడలేవగానే బుకింగు మొదలు పెట్టాలి. తన మనస్సులో కింగ్సువే ప్రక్కనే వొక స్థలం ఉంది. దాని యజమానితో మాట్లాడి పెట్టేడు కూడా. అతను నాలుగు ఇన్‌స్టాల్‌మెంటులో డబ్బు తీసుకునేందుకు వొప్పుకున్నాడు.

అక్కడ ఎంతలేదన్నా వొక్కొ ఫ్లాట్ ఎనభై వేలకు పోతుంది. రెండు బెడ్‌రూంల ఫ్లాట్ తన మనస్సులో ఉంది. మనుష్యులకు ఖాళీ స్థలం చూపించి డబ్బియండి అంటే భయపడ్తారు. అదే వొక అడుగు గోడలు చూపించి వీటికితోడు ఇసుకా, సిమెంటూ, వొక యాభై పనివాళ్లను చూస్తే — ఆ ఆట్టహాసం చూసే డబ్బిచ్చేస్తారు. ఈ ఫ్లాట్ బిజినెస్ తొమ్మిది నెలలలో పూర్తి అవుతుంది. దీనిమీద కనీసం చెరో పదిలక్షలూ చేసుకోవచ్చు అని రాధాకృష్ణ ఎక్స్ కౌన్సిలర్‌కి తన ఊహలు చెప్పి — ప్లాన్స్ గురించి త్వర పడమన్నాడు.

'ఈ పనులన్నీ వొక పదిరోజుల్లో పూర్తి చేయాలి. ఎలాచేస్తారో ? ఇది మీ పలుకుబడీ డబ్బూ వినియోగించే సమయం' అన్నాడు.

'అవన్నీ నేను చూసుకుంటానులే' అంటూ లేచేడు ఎక్స్‌కౌన్సిలర్. అతను వెళ్లిపోగానే రాధాకృష్ణ మోటార్ సైకిలు స్టార్ట్ చేసేరు రాజా దగ్గరికి వెళ్లాలని.

విశ్వం లేకపోయినా రాజా ప్రాక్టీసు కొద్ది కొద్దిగా పెరుగుతూంది. అతని దగ్గరకు జనం గొప్పగా కాకపోయినా ఫర్వాలేదు అని అనిపించే విధంగా రాసాగేరు.

ఇంకో నాలుగురోజుల్లో మీద వార్డు పూర్తయే స్థితిలో ఉంది. తర్వాత అక్కడ ఎలక్ట్రిసిటీ పెట్టించేసి మంచాలు వేయించేయాలి. అప్పుడే డజను మంచాలకు ఆర్డరు యిచ్చి పెట్టేడు. అవి రెడీగా ఉన్నాయి. గది పూర్తయేదాకా తనే పంపించ వద్దన్నాడు.

రాధాకృష్ణ పది నిముషాలు వెయిట్‌చేసి లోనికి వచ్చి తన్ను తాను పరిచయం చేసుకుని 'సార్ నేను ఎక్సురేప్లాంటూ, ఈసీజీ మిషను పెడుతున్నాను సార్. ఎక్సురే రిపోర్టుకు మరొకర్ని మాట్లాడుకున్నాను. కాని ఈసీజీ రిపోర్టులు రాసేందుకు మిమ్మల్ని వచ్చికలిసి మాట్లాడుదాం అనుకున్నాను. మీకు రిపోర్టులు రాసేందుకు వీలు అవుతుందా ఈసీజీ ట్రేసింగును మా పనికుర్రాడితో పంపిస్తే?' అన్నాడు.

'రిపోర్టులు రాస్తాను, కాని కేసులు ఏమీ పంపించలేను. ఎందుకంటే మేమే నర్సింగ్‌హోంలో ఈసీజీ, ఎక్సురే ప్లాంటు తొందరలో పెడుతున్నాం కాబట్టి.'

'అయితే రిపోర్టుకి మీరు ఏం తీసుకుంటారు సార్ ?' అన్నాడు.

'ఏం తీసుకోవాలో నాకు తెలియదు. ఎందుకంటే యిప్పటివరకూ నేను ఎవరికీ రిపోర్టులు రాయలేదు.'

'రిపోర్టుకి పదిరూపాయలు తీసుకోండి' అని 'సార్ నా మెడికల్ కేసులు కన్సల్టేషనుకి మీ దగ్గరికి పంపిస్తాను. మీ ఫీజెంతండీ' అన్నాడు.

'పదిహేను' అన్నాడు రాజా.



వివా
పగలూ రాత్రీ
చేవనిచ్చే పానీయం

గతి శీలమైన నేటి ప్రపంచంలోని వత్తిడికి తట్టుకోవాలంటే,
చేవనిచ్చే వివా మీ కెంతో అవసరం.

వివా రోజంతటికీ కావలసిన చేవను పెంపొందిస్తుంది!

వివాలోని ఆధునికమైన మాల్టీకరణ మూలంగా, దీనిలో ఎక్కువ శక్తినిచ్చే 'మాల్ట్', 'టిష్యూ'ను పెంపొందించే ప్రోటీన్లూ ఉన్నాయి. ఇవి పనికి, ఆటకి కావలసిన శరీర శక్తిని పెంపొందిస్తాయి.

వివా, ఖర్చయిన మీ శక్తిని భర్తీ చేస్తుంది రాత్రి పూట!

పడుకోబోయే ముందు, వేడి వివా ఒక కప్పు తీసుకుంటే, అది మీకు సరియైన పద్ధతిలో నిద్ర పట్టేలా చేస్తుంది. మీరు ప్రొద్దున్న చలాకీగా, తాజాగా పుంజుకుని, నిద్ర లేచే దాకా పోషక శక్తిని సమకూరుస్తూనే ఉంటుంది!

వివా లేకుండా జీవితంలో యింత ఆనందం ఎక్కడుంటుంది గనక!

వివా ఎక్కువ విలువ నిస్తుంది!

ఒక్క బాటిల్ వివాని ఆరోగ్యాన్నిచ్చే మరే యితర పానీయంతోనైనా పోల్చి చూస్తే, యిది మరి ఎక్కువ కప్పుల పానీయాన్ని యిస్తుంది.



గొప్ప రుచి!

JiL జగత్‌జీత్ ఇన్‌డస్ట్రీస్ లిమిటెడ్

ASP-JIL-3-79 TEL R

బాపూ! మరల ఒకసారి రా!

బోసినవ్వుల గాంధీతాతయ్యా
మరలా ఒకసారి రావయ్యా
నీ బుద్ధులు మాకియ్యి
మా బ్రతుకులు బాగుచెయ్యి ॥బోసిన॥

నిస్వార్థచక్రం విరిగింది
ప్రగతిబండి మూలపడింది
స్వార్థం చక్రవర్తిలా రాజ్యమేలుతోంది
మంచితనం కిరోసిన్‌లా కరువైపోయింది
మా బ్రతుకు బరువైపోయింది ॥బోసిన॥

మేరుపర్వతంలా పెరుగుతోంది అవినీతి
క్రొవ్వొత్తిలా కరుగుతోంది జాతినీతి
నాడు నీవు నేర్పిన నీతులు
నేడు అయ్యాయి అవి మాక్కుతులు
కాకారాయుళ్ళకే పూజలు ॥బోసిన॥

పదవులకోసం పోరాటాలు
ఆస్తులకోసం ఆరాటాలు
ఆడవారిపై అత్యాచారాలు
అమాయకులపై దౌర్జన్యాలు
లేవు న్యాయానికి నీరాజనాలు ॥బోసిన॥

నీవు సాధించిన స్వాతంత్ర్యం చూడు
ఎన్ని వెర్రితలలు వేస్తోందో ఈనాడు
ఇదా నీవు కలలుగన్న రామరాజ్యం ?
ఇదా నీవు కావాలన్న శాంతివనం ?
అందుకే . ॥బోసిన॥

— "శ్రీవాణి"

'తొందరలో కలుస్తాము' అని థాంక్స్ చెప్పి బయటికి వచ్చేడు రాధాకృష్ణ.

*   *   *

మాధవి పరీక్షలు అయిపోయేయి. విశ్వం తిరిగి వచ్చి అప్పటికే మూడు వారాలయింది. అతను తిరిగి వచ్చింతరువాత రాజా నర్సింగ్‌హోంలో తెచ్చిన మార్పుల్ని చూపించేడు. విశ్వం అన్నీ చూసి కూడా నోరు తెరవలేదు.

మాధవి పరీక్షలు అయిపోయేయి కాబట్టి శేఖర్ ఆమె ఇంటికి వెళ్లడం మానేసేడు. మాధవే అప్పుడప్పుడు వచ్చి శేఖర్‌తోనూ, రాజాతోనూ మాట్లాడి వెళ్లేది. రవి నర్సింగ్‌హోంనించి డిస్చార్జి అయి వెళ్లిపోయేడు. తను మీదవేసిన ఇరవై బెడ్లనూ, మిగిలిన స్పెషలిస్టులు వాడుకుంటున్నారు. ఇప్పుడు విశ్వం నర్సింగ్‌హోంలో పూర్తిగా విశ్వం కేసులే కాకుండా, కొందరు ఈయన్‌టీ సర్జన్లూ, కళ్ల సర్జన్లూ, మెడికల్ కేసులూ అడ్మిట్ అవుతున్నాయి. పెథాలజీలాబ్ బాగా నడుస్తోంది. దీనికి తోడు ఈసీజీ యాక్సురే కూడా, తను అనుకున్న దాని కంటే తొందరగా తెప్పించేరు.

తిరిగి నర్సింగ్‌హోం నిండిపోసాగింది. నర్సింగ్‌హోం స్టాఫ్‌ను తను బాగా పెంచేసేడు ఇప్పుడు చాలా మటుకు ట్రెయిన్డ్ నర్సుల్నే ఉద్యోగంలో

నర్సింగ్ హోం

పెట్టుకున్నాడు. క్రొత్త డిసిప్లీనుతో, కొత్త ఆదరణతో నర్సింగ్‌హోం చాలా యింప్రూవ్ అయింది. నర్సింగ్‌హోంకి వస్తూన్న మిగిలిన స్పెషలిస్టులు కూడా చాలా ఆనందపడుతున్నారు నర్సింగ్‌హోం సమర్థత చూసి.

విశ్వం తిరిగి బిజీ అయిపోయేడు. అతన్ని పరామర్శ చేద్దాం అన్న ఉద్దేశంతో వచ్చినవాళ్ల సయితం, అతన్ని చూసి సంతాపం చెప్పేందుకు వెనక్కు జంకేవారు. ఎందుకంటే విశ్వం ముఖంలో కొద్దిగా అయినా బాధా చిహ్నాలు కనపడ్డంలేదు కాబట్టి.

పేషంటల్లో క్రొత్త ఉత్సాహం కలగసాగింది, డాక్టర్ విశ్వం తిరిగి వచ్చేసేడనీ. అతన్ని నర్సింగ్‌హోంలో గదులన్నీ నిండిపోయేయి. మీద జనరల్ వార్డు కూడా అతనే నింపేసుకున్నాడు. డాక్టర్ శేఖర్ చేతినిండా పనే. అతనూ విశ్వం కత్తి క్రింద పెట్టకుండా అపరేషన్లు చేస్తున్నారు. జనరల్ వార్డులో ఇతర స్పెషలిస్టుల కేసులకి స్థలంలేకుండా తయారయింది. రాజా తిరిగి యింకో యిరవై బెడ్ల జనరల్‌వార్డు వేసేందుకు సన్నాహాలు చేస్తున్నాడు

ఆ రోజు విశ్వం, రాజా, శేఖర్ ముగ్గురూ కూర్చొని కాఫీ తాగుతున్నారు అయిదు గంటల సమయంలో! అప్పుడు మాధవి కూడా అటువెళ్తూ వచ్చింది. తండ్రి గదిలో ఉన్న యిద్దర్నీ చూసి విష్ చేసింది.

రాజా, శేఖర్ విష్ అందుకుని 'కూర్చోండి' అన్నారు

ఆమె కూర్చుంది. రాజా తన కుర్చీలోంచి లేస్తూ 'కాఫీ తీసుకోండి' అంటూ ఫ్లాస్కులోంచి పోసి యిచ్చేడు.

కాఫీ తీసుకొని 'డాక్టర్ రాజాగారు! తిరిగి ఏదో ప్లాన్స్ వేస్తున్నట్టున్నారు.'

నర్సింగ్‌హోం ముందర ఇసుకా, ఇటుకలూ కనపడుతూన్నాయ్.

'అవును. ఇంకో ఇరవై జనరల్ బెడ్లు వేస్తున్నాం' అని అన్నాడు.

'నాన్నగారికి యింకో వందవేసినా సరిపోవే' అంటూ జోక్ చేసింది.

అందరూ నవ్వేసేరు. రాజా అడిగేడు 'మీ రిజల్ట్సు ఏం అయేయి' అంటూ.

'పాస్ అయేను అన్ అఫీషియల్‌గా' అంది.


'పాస్ అవడం గురించి కాదు, నేను అడిగింది మీరు ఎలాగూ పాస్ అవుతారు. డిస్టింక్షన్ ...'

'తెలియదంకుల్, తెలుసుకోలేదు.'

శేఖర్ జోక్యం కలుగజేసుకుంటూ 'సార్ మాధవిని ఇక మీరు స్వేచ్ఛగా విడిచేందుకు వీల్లేదు. ఆమెని ఇకనించి నర్సింగ్‌హోంలో కట్టిపడేయాలి.'

విశ్వం ఇన్నాళ్లూ ఆమె డిగ్రీ గురించే—ఆమెను బలవంతం చేయలేదు, నర్సింగ్‌హోంకి వచ్చి కేసులు చూడమంటూ. అసల ఆడవాళ్లు ఎంబిబియస్ పూర్తియింతరువాత గైనకాలజీ తీసుకుంటారు ఎంత మంచి లేడీ జనరల్ సర్జనయినా, ఆడవాళ్ల జనరల్ సర్జికల్ కేసులు కూడా, మగ సర్జన్ల దగ్గరికే వస్తాయి ఇదంతా తనకు తెలిసినా తను తన కూతురు జనరల్ సర్జనే కావాలన్నాడు. ఆమెకు తను ఉన్నాడు. ఇప్పటినించి ఆమెను పేషంట్లకు అలవాటు చేస్తే - కొంత కాలం తరువాత వాళ్లే అలవాటు పడతారు. తన నర్సింగ్‌హోం—తనతోనే అంతం కాకుండా తన తర్వాత కూడా నడుస్తుంది.

అందుకే ఎందరు ఎన్ని చెప్పినా ఆమెను జనరల్



ఇదిగో!

క్రొత్త ప్రెస్టీజ్



Patent pending

100% భద్రత

అద్వితీయమైన గేస్కెట్ రిలీజ్ సిస్టమ్ కలిగిన క్రొత్త ప్రెస్టీజ్ మీరుకోన బోయే అతి భద్రమైన ప్రెషర్ కుక్కర్

ఆహార పదార్థములచే వెయిట్ వాల్వ్ మూయబడినచో మీ ప్రెషర్ కుక్కర్‌లో హెచ్చు ఒత్తిడి కలుగును అట్టి సమయమున మీ కుక్కర్ భద్రత సేఫ్టీ ప్లగ్ మీదనే ఆధారపడియుండును మీ ప్లగ్ నకిలీదై వుండవచ్చు మీకు తెలియదు ఎందువలనగా మీరు అసలు సేఫ్టీ ప్లగ్‌ను నకిలీ ప్లగ్‌ను గుర్తించలేరు


అందువలనే, పూర్తి భద్రత మనసులో ఉంచుకొని ఏమాత్రము ప్రమాదము జరగడానికి వీలులేకుండా, ఈ "క్రొత్త ప్రెస్టీజ్" రూపొందించాము దీని అద్వితీయ గేస్కెట్ రిలీజ్ సిస్టమ్ మీ కుక్కర్ భద్రతను ఎల్లకాలము కాపాడుతు సేఫ్టీ ప్లగ్ అవసరము లేకుండా చేస్తుంది



అద్వితీయ్యమైన గేస్కెట్ రిలీజ్ సిస్టమ్ ద్వారా క్రొత్త ప్రెస్టీజ్‌కు నూటికి నూరు పాళ్ళు భద్రత

ఎలా సమకూరుతుంది?

సేఫ్టీ ప్లగ్‌ను త్రోసి వేసేంతగా ఒత్తిడి పెరుగకముందే అధిక ఆవిరి గేస్కెట్ రిలీజ్ సిస్టమ్ ద్వారా ఖచ్చితముగా బయటకు పోవును నకిలీ లేక పాత "స్పేర్స్" వాడినను, మీ ప్రెషర్ కుక్కర్ పూర్తి భద్రతనిచ్చును ఎల్లవేళలందు



క్రొత్త ప్రెస్టీజ్ మీకు ఎక్కువ సౌకర్యము నిచ్చును

గేస్కెట్ ఆవిరిని వొదిలిపెట్టగానే మీరు చేయవలసింది దాని స్థానములోనికి దానిని త్రొయ్యడము మాత్రమే అప్పుడు మీ కుక్కర్ తిరిగి వాడకానికి కొన్ని క్షణములలో సిద్ధము సేఫ్టీ ప్లగ్గే అనవసరము అందుచే దానిని మార్చే అవసరములేదు దాని గురించి చింతించనవసరము లేదు



క్రొత్త ప్రెస్టీజ్ ఎంతో మన్నిక కలది

ఆవిరి ఒత్తిడి ఏ సమయమునైనను అపాయకరమైన స్థితికి చేరదు కనుక, కుక్కర్‌కు అరుగుదల చాల తక్కువ అందుచేతనే మిగతా మామూలు కుక్కర్లకన్న క్రొత్త ప్రెస్టీజ్ చాలకాలము మన్నును



క్రొత్త ప్రెస్టీజ్ వల్ల ఎన్నో అధిక లాభములు

* ఎక్కువ మన్నికైన దళసరి అడుగు
* మన్నికైన స్టెయిన్‌లెస్ స్టీలు స్క్రూలతో బిగించిన దృఢమైన పిడులు
* ఎప్పుడు వేడెక్కని, పట్టునిచ్చు క్రొత్త "ఆక్యులరీ" పిడి
* పరుత్వము, దృఢత్వము కలిగిన క్రొత్త "ట్రివెట్"
* అద్దములాంటి అందమైన తళతళ
* ఉత్సాహము కలిగించు క్రొత్త వంటల పుస్తకము
* అనుకూలమైన ఆరు సైజులు

మరియు ఏ లాభములవలన భారతదేశములో 30 సంవత్సరములకు పైగా ప్రెస్టీజ్ కుక్కర్ అందరికి కావలసిన కుక్కర్ అయినదో ఆ లాభములన్నీ ఇందులో వున్నాయి.


ttk తయారి.

Prestige



భారతదేశములో ప్రెషర్ కుక్కర్‌ను ప్రవేశపెట్టినవారు





ఎంయస్‌కే పంపించేడు. ఇక ఆమెను కట్టేపడేసే రోజులు వస్తున్నాయి. వచ్చేసేయి.

'ఏం అమ్మా ఏం అంటావు? శేఖర్‌గారు ఏదో అడుగుతున్నారు.'

'నేను మొన్నటిదాకా పరీక్షలు రాసి, అలసిపోయేను. ఓ రెండు నెలలు ఈ జబ్బులూ అవీ కాకుండా రెస్టు అంటూ యీయరా?'

'రెస్టు ఏంటండి? నాన్న నాన్నగారి ప్రక్కన నిలబడడానికి కష్టం ఏంటి?' అన్నాడు శేఖర్.

ఇంతలో సిస్టర్ వచ్చి 'సార్ ఎవరో పడిపోయి స్పృహకోల్పోయారు. మీరు రావాలి' అంది. ఇంతలో శ్యాంమోహన్ సికింద్రాబాదులో నాలుగు హోటళ్ల యజమాని పరిగెత్తుకుంటూ వచ్చి 'సార్ మా తమ్ముడు స్టూలుమీద ఎక్కి బల్బు మారుస్తూ పడిపోయేడు సార్! అప్పటినించీ స్పృహలేదు.'

విశ్వం లేస్తూ 'మీరూ రండి కేసు చూద్దురుగాని' అన్నాడు రాజాతో నలుగురూ వచ్చేరు కేసు దగ్గరికి. యాభై ఏళ్ల అతను స్ట్రెచ్చర్‌మీద పడుకున్నాడు. అతనికి స్పృహలేదు. విశ్వం పల్సు చూసేడు. చాలా బలహీనంగా ఉంది. బి. పీ. చూసేడు. చాలా తక్కువగా వుంది. ఒంటిమీద బట్టలు తీసేడు. ఎక్కడా దెబ్బల గుర్తులే లేవు నాభిక్రింద కడుపు మాత్రం వాచి ఉంది.

విశ్వం చూసి డాక్టర్ శేఖర్ని చూడమన్నాడు. శేఖర్ రెండు నిముషాలు చూసి 'ఇంటర్నల్ హెమరేజ్ సార్' అన్నాడు.

'అయితే ఏంచేద్దాం?' అన్నాడు విశ్వం.

వెంటనే రక్తం గురించి ప్రయత్నం చేయండి. యింతలో అబ్‌డామిన్ ఓపెన్ చేస్తే ఎక్కడ నించి రక్తం కారిపోతుందో దాన్ని మూసేయాలి.

'అలానే చేద్దాం డాక్టర్' అని శేఖర్‌తో 'నాకు కొంచెం అలసటగా ఉంది. మీరు చేయండి ఆపరేషన్' అన్నాడు.

'సార్ మన మాధవి ఎలాగూ పూర్తిచేసింది యం.యస్. ఆమె ఈ కేసుతో అఫీషియల్ సర్జనుగా ప్రారంభోత్సవం చేస్తే.'

నర్సింగ్ హోం

విశ్వం కూతుర్ని చూసేడు 'ఏం అంటావ్' అంటూ.

'ఒద్దు నాన్నా, నాకు మొదటిసారిగా హెమరేజ్ కేసు ఆపరేషన్ చేయాలంటే భయం.'

డాక్టర్ రాజా జోక్యం కలుగజేసుకుంటూ 'భయం యేంటండీ ప్రక్కన నాన్నగారూ, శేఖర్‌గారూ ఉంటే.'

'నేను అసిస్టు చేస్తాను డాక్టర్ శేఖర్‌గారిని చేయమనండి, ఈ ఒక్కసారి'

ఎమర్జన్సీ కేసుకాబట్టి యింక - అంతటితో ఆగిపోయేయి మాటలు.

శేఖర్ అరగంటలో రక్తం తెప్పించేడు. చేయవలసిన పరీక్షలన్నీ గంటలో పూర్తిచేసి యక్సరే కూడా తీయించి, గంట తర్వాత ఆపరేషన్ మొదలు పెట్టేరు. శేఖర్ కత్తి పట్టుకున్నాడు ఎదురుగుండా విశ్వం. విశ్వంప్రక్క కూతురు మాధవి, పేషంటు తలవైపు డాక్టర్ రాజా ఉన్నారు.

డాక్టర్ శేఖర్ ఎబ్‌డామిన్ తెరవగానే లోపలి నించి ఫౌన్‌టెన్‌లాగు రక్తం బయటికి వచ్చింది. ఒక్క క్షణంలో శేఖర్ ముఖంమీద, విశ్వం ముఖం మీద చిమ్మింది. ఒకచేత్తో డాక్టర్ విశ్వం ముఖం తుడుచుకుంటూ 'డాక్టర్ శేఖర్! రక్తం పోర్సుతో వస్తూంది. ఇది ఇట్లానే రెండు నిముషాలు సాగితే పేషంటు కొలాప్సు అవుతారు. మరో ఆలోచన లేకుండా అబ్‌డామిన్ మూసేయండి' అన్నాడు కొంచెం భయపడుతూ.

'మనం యిలానే కుట్టేస్తే పేషంటు రక్తం కార్చి కార్చి చచ్చిపోతాడు సార్. మీరు ఒక్క నిముషం టైమియ్యండి రక్తం కారేస్థలం కనుక్కుని లైగేట్ చేసేద్దాం.'

'ఒద్దు డాక్టర్ శేఖర్! మొదట మీరు అబ్‌డామిన్ క్లోజ్ చేయండి, ఇంకేం మాట్లాడకుండా. పేషంటు ఆపరేటింగ్ టేబిలుమీద చావకూడదు.'

అలా చస్తే సర్జన్‌కు చాలా చెడ్డపేరు వస్తుంది.

ముఖంమీదకు రక్తం చిమ్ముతూన్నా శేఖర్‌లో దీనికి కారణం కనుక్కుని ఈ రక్తస్రావాన్ని ఆపాలని ఉంది. కాని తను స్వతంత్రీకరించి ఎలా చేయగలడు? తనలోని ఆసక్తిని పక్కకునెట్టి, చకచకా, ముగ్గురూ ఆశ్చర్యపోయేంత వేగంలో అబ్‌డామిన్ మూసేసేడు

విశ్వం, శేఖర్ భుజం తడుతూ 'భలే తొందరగా మూసేసేవయ్యా! నేనయితే నీకంటె రెండింతల టైము తీసుకొనేవాడిని' అని ప్రశంసించినా, శేఖర్ మటుకు చాలా అసంతృప్తితో బయటికి వచ్చేడు సిస్టర్‌తో రెండు రక్తంసీసాల రక్తం ఎక్కించమని

డాక్టర్ విశ్వం పేషంటు బ్రతికే అవకాశం యివ్వలేదు. తను ఎన్నో కేసుల్ని చూసేడు కాని యిలా నల్లాలా రక్తం కారిపోతూన్నా సర్జన్ భయంతో టేబిల్ డెత్ కాకూడదనీ - తిరిగి కుట్టేయమనడం తను ఎక్కడా వినలేదు. చూడలేదు.

డాక్టర్ విశ్వం - మీరు పేషంటుకు బ్రతికే అవకాశం యివ్వలేదు అంటూ తనే గొణుక్కుంటూ తన పని అయింతరువాత వెళ్లిపోయేడు.

మర్నాడు మధ్యాహ్నం శేఖర్ వచ్చి డాక్టర్ రాజాతో 'పేషంటు ..' అంటూ అడగలేక, అడగలేక ఎలా అడగాలో తెలియక అక్కడే ఆగిపోయేడు.

'బాగున్నాడు, బీపీ నార్మల్ అయింది. వాపు కూడా కాస్త తగ్గింది. మాట్లాడుతున్నాడు కూడా.'

'విశ్వంగారు చూసి ఏం అన్నారు?'

'పేషంటు బ్రతికాడు యిక వర్రీ లేదన్నారు'

శేఖర్ చెలనంలేకుండా అలానే కూర్చుండిపోయేడు. 'డాక్టర్ విశ్వం హేట్సాఫ్ టు యువర్ లక్. ఏదో ప్రేరణ నీచేత పని చేయిస్తూంది. లేకపోతే బ్లీడింగు అయి చావవలసిన కేసు బ్రతికి బాగవుతూన్నదంటే - భయంచేత చేయవలసిన నీ ధర్మం చేయకపోయినా - నీకు పేరు వస్తూందంటే - యీ సర్జరీ ఒక జూదం అన్న మాట' అని అనుకుంటూ హోమ్‌లోకి వెళ్లేడు.

(ఇంకా వుంది)

సున్నితమైన రతి చర్మసౌందర్యాన్ని మరింత సున్నితంగా తీర్చిదిద్దేది లక్స్



ఉవ్విళ్ళూరింపజేసే రతి అందానికి కారణం ఆమె మెచ్చే, ఆమెకు నచ్చే లక్స్.
లక్స్ ఆమె చర్మ సౌందర్యాన్ని అందంగా, అపురూపంగా తీర్చిదిద్దుతుంది,

"నా చర్మ సౌందర్యాన్ని మృదువుగా, మనోహరంగా రూపొందించుకునేందుకు నేను వాడేది లక్స్"

అంటుంది రతి.

Rati Agnihotri



శుద్ధమైన, సౌమ్యమైన లక్స్—
సినిమా తారలకు సౌందర్యాన్నిచ్చే సబ్బు

HTB-HLL-5760

హిందుస్తాన్ లీవర్ లిమిటెడ్ వారి విశిష్ట ఉత్పాదన

ఇది మరో సినిమా పత్రిక కాదు
మీ అభిమాన సంస్థ ఆంధ్రభూమి
నుండి వెలువడే మొదటి సినిమా పత్రిక

ముచ్చటయిన ఆఫ్‌సెట్ ప్రింటింగ్‌తో
మీకు ఇష్టమయిన సైజు 1/4 డెమ్మీ
త్వరలోనే మీ ముందుకు వస్తోంది!

ఆంధ్రభూమి
సినిమా పత్రిక

మార్కెట్‌లో ఉన్న సినిమా పత్రికలన్నిటికంటే
ఎక్కువ పేజీలు వెల. 1.25

రచయిత(త్రు)లకు శుభవార్త!
రు. 12,000 సినిమా నవలల పోటీ
వివరాలకు
ఆంధ్రభూమి సచిత్ర వార పత్రిక చూడండి.


నోటిగాలి క్లోస్ అప్‌లో వలె తాజాగా
పళ్ళపై తెలుపు క్లోస్ అప్‌లో అంత తెల్లగా



పారదర్శకమైన ఎరుపు

క్లోస్-అప్

టూత్ పేస్ట్ మరియు మౌత్ వాష్ ఒకే దానిలో



ఇటువంటి సన్నిహితమైన సన్నివేశాలలోనూ, మీకు చేరువగా ఉండేవాళ్ళు దగ్గరగా వున్నప్పుడూ మీక్కావాలి, క్లోస్-అప్—యిది టూత్ పేస్ట్‌లలోనే ఒక కొత్త పద్ధతి, ఆలోచన. దీనిలో గల అసలైన మౌత్ వాష్, మీ నోటి గాలిని క్లోస్-అప్‌లో వలె తాజాగా ఉంచుతుంది—దీనిలో గల రెండు ప్రత్యేకమైన పదార్థాలు, మీ పళ్ళను క్లోస్-అప్‌లో అంత తెల్లగా చేస్తాయి.

క్లోస్-అప్
సన్నిహితులకోసం

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి.

లింటాస్-CX-35-2316 TL

సినిమా

—జి.వి.జి

మాయదారి అల్లుడులో పాండురంగం న్యాయాలు

రాధ (జయప్రద) దుఃఖిస్తోంది. పాండురంగం (సత్యనారాయణ), జానకి (ఎస్. వరలక్ష్మి) ఓదార్పే నెపంతో వచ్చారు. పాండురంగం ఒకసారి గొంతు సవరించుకుని, "అమ్మా, రాధా! తండ్రిపోయాడని నువ్వు దుఃఖిస్తున్నావ్. న్యాయమే. ముహూర్తం దాటి పోతుందని పురోహితుడు అరుస్తున్నాడు. అదీ న్యాయమే. ఒక్కోసారి రెండు న్యాయాల మధ్య ఇరుక్కుని మానవుడు ఇలా ఇబ్బంది పడుతుంటాడు. అదీ న్యాయమే. కాని, మనం ఇప్పుడు ఆలోచించాల్సిన న్యాయం ఒక్కటే. ఏడుపును మానుకుంటే, మళ్ళీ రేపు వస్తుంది. ముహూర్తం మానుకుంటే, మళ్ళీ రాదు. అందుకని న్యాయంగా వెళ్ళి పీటలమీద కూర్చుని, అనుకున్న పెళ్ళి జరిపించటం న్యాయం... చెల్లెమ్మా, నువ్వేమంటావ్?" అన్నాడు.

"నేనేమంటానన్నయ్యా? నీ మాట నేనెప్పుడు కాదన్నాను?" అంటూ వంతపాట పాడింది జానకి.

"నువ్వామాట అనడమూ న్యాయమే. ఏనుగులాంటి బావగారు పోయారు. పీనుగులాంటి నేను మిగిలాను. అదీ న్యాయమే. కొండంత ఈ కుటుంబాన్ని ఎలుకంత నేను ఎలాగో మోయాలని ప్రయత్నిస్తున్నాను. అందుకు మీరు సహకరించడం న్యాయం," అన్నాడు పాండురంగం.

"అంతకన్నా పరమ న్యాయం ఏమిటంటే — బావగారి కోరిక ప్రకారం రాధను నీ కోడలిగా చేసుకుంటున్నావు," అంది జానకి.

"అది ... అది — న్యాయం. అన్యాయానికి అన్యాయం జరక్కుండా ఉండాలంటే, మనం వెంటనే ఈ పెళ్ళి జరిపించాలి," అంటూ పాండురంగం, జానకి వంకమాడగా ఆమె "పదమ్మా రాధా, పద!" అంటూ రాధ చెయ్యి పట్టుకుంది.

షాట్ ఓ.కే. అయ్యాక రాధ తండ్రి పాత్ర ధరించినది ఎవరని అడిగితే, జగ్గయ్య అని చెప్పారు డైరెక్టర్ కె. ఎస్. ఆర్. దాస్. కృష్ణ, శ్రీధర్, గిరిబాబు, అల్లు రామలింగయ్య, గీత ఇతర ముఖ్య భూమికలు నిర్వహించారు. ఆత్రేయ మాటలు, పాటలు రాశారు. జె. వి. రాఘవులు సంగీత దర్శకుడు. "మాయదారి అల్లుడు" చిత్రం దీపావళికి విడుదలవుతుందని నిర్మాత నవభారత్ బాబూరావు తెలియజేశారు.



'చట్టానికి కళ్ళు లేవు'లో చిరంజీవి, మాధవి

'అందగాడు'లో కమల్‌హాసన్, శ్రీదేవి



రవీంద్ర ఆర్ట్ క్రియేషన్స్

"తోటకూర ఆశాలత, నేను కలిసి కథను కూర్చాం," అన్నారు తమ్మారెడ్డి కృష్ణమూర్తి. ఈయన సమర్పణలో కట్టా సుబ్బారావు స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే చిత్రం తొలి షెడ్యూల్ సెప్టెంబర్ 11 నుంచి 20 వరకు మద్రాసులో జరిగింది. శోభన్‌బాబు, రాధ, కవిత, తులసి, రూప్ని, పుష్పలత, సత్యనారాయణ, రాజా, నూతన్ ప్రసాద్, నాగభూషణం, అల్లు రామలింగయ్య పాత్రధారులు. సత్యానంద్, చక్రవర్తి, వినాయకం, శాయి, ఆదుర్తి హరనాథ్, కె. మల్లికార్జునరావు, కె. రంగారావు, కె. సాంబశివరావు సాంకేతికవర్గంతో కె. వి. నారాయణరెడ్డి నిర్మాత.

కోరుకున్న మొగుడు

"శోభన్‌బాబు సరసన లక్ష్మి, జయసుధ, రూపాచక్రవర్తి నాయికలు," అన్నారు కట్టా సుబ్బారావు. ఈయన దర్శకత్వం వహించే విష్ణుప్రియా ప్రొడక్షన్స్‌వారి పై చిత్రం తొలి షెడ్యూల్ సెప్టెంబర్ 2 నుంచి 10 వరకు జరిగింది. తరువాతి షెడ్యూల్స్ అక్టోబర్, నవంబర్, డిసెంబర్‌లో ప్రతినెలా 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరుగుతాయని నిర్మాత జాగర్లమూడి రాధాకృష్ణమూర్తి తెలిపారు. సత్యనారాయణ, ఈశ్వరరావు, నూతన్‌ప్రసాద్, నాగభూషణం, సూర్య, రమాప్రభ, ఎస్. వరలక్ష్మి ఇతర పాత్రధారులు. కథ, మాటలు గొల్లపూడి రాశారు. సత్యం స్వరకల్పనలో వేటూరి గీతాలు రాశారు. చెంగయ్య ఛాయాగ్రాహకుడు. వీరప్ప, వాలి, కె. శంకరరావు, ఉత్తమ్‌క్రిష్ణ, తార, బి. ఎల్లమంద, అశోక్‌కుమార్ తెరవెనుక కృషి చేస్తున్నారు.

దర్శకోత్తమ

"సంసార పక్షమైన చిత్రాలు రూపొందిస్తూ అనతికాలంలోనే అత్యధిక ఖ్యాతి గడించిన యువకుడు శ్రీ కట్టా సుబ్బారావు," అంటూ అభినందించారు ఐయస్ ఎస్. వి. వెంకట్రామన్. నడిగర సంఘం థియేటర్‌లో సెప్టెంబర్ 3న సాడి లయన్స్ క్లబ్ వారు కట్టా సుబ్బారావును ఘనంగా సన్మానించి, 'దర్శకోత్తమ' బిరుదు ప్రదానం చేశారు.

'మహాపురుషుడు'లో మురళీమోహన్, సుజాత





కాల్‌కెమికో వారి ఒక ఉత్పాదన నాణ్యతకై చూచి వాడేవారికి

HTC-CCC-4000

సినిమా

భలే కాపురంలో చుట్ట లేవిడే పొగకాదు

శ్రీపతి (సత్యనారాయణ) శ్రీమంతుడు. చుట్టలు కాల్చకపోతే ఉండలేడు. కాని, చుట్టలు కాలిస్తే ఆయన ఉండడని డాక్టర్ సలహా. ఒకరోజు అదను చూసి, ఎవ్వరికీ తెలీకుండా గదిలో చుట్ట వెలిగించాడు. పానకంలో పుడకలా దాపరించాడు సెక్రెటరీ యతి (రాజ్‌బాబు). "ఏమిటి, సార్, చుట్ట కాలుస్తున్నారు?" అంటూ మతిపోయిన వాడిలా చూశాడు.

పొగను గాలిలోకి రింగురింగులుగా వదులుతూ, "ఇంతకాలానికి అబ్బాయి, కోడలు ఆనందంగా షికారుకెళ్లారు. ఈ సంతోష సమయంలో నేను హాయిగా చుట్టకాలుస్తున్నాను," అన్నాడు శ్రీపతి.

ఇంతలో డాక్టర్ భానుమతి (రమాప్రభ) రావడం చూసి శ్రీపతి గాభరాతో తన చేతిలోని చుట్టను యతి చేతికి ఇచ్చేశాడు.

"మీ సెక్రెటరీ మీ ఎదురుగా చుట్ట కాల్చటమా?" అంది భానుమతి దగ్గరగా వస్తూ.

"డాక్టర్! చుట్ట విషయంలో యజమాని, పనివాడు అనే తారతమ్యం లేదు నా దృష్టిలో," అని శ్రీపతి అంటున్నప్పుడు ఆయన నోట్లోంచి పొగ వచ్చింది.

"అదేమిటి! చుట్ట అతను కాలుస్తూంటే, పొగ మీ నోట్లోంచొస్తోంది!" భానుమతి అయోమయంగా చూసింది.

"అతనొదిలేసిన పొగ గాలిలో కలిసి నా నోట్లోంచొస్తోంది. మా ఇద్దరి మధ్య అంత ఇంటిమసీ ..."

"ఇంటి మసీలేదు; ఒంటి మసీలేదు. అసలీ చుట్టతీసి పారేస్తేపోతుంది," అంటూ యతి చేతిలోని చుట్టను లాక్కుంది భానుమతి.

"అయ్యయ్యో! ... డాక్టరమ్మగారు... చుట్ట కాలుస్తున్నారు!" తేలుకుట్టిన వాడిలా ఎగిరాడు యతి.

"ఏ! నోర్ముయ్!" అంటూ చుట్టను నేలకేసికొట్టి కాలితో రాసింది భానుమతి.

ఎస్. గోపాలకృష్ణ స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో జయంతిలాల్ షా సమర్పించే జాన్‌పిక్ ఇంటర్నేషనల్‌వారి "భలే కాపురం" చిత్రానికి జి. అప్పారావు, ఎస్. తాజుద్దీన్ నిర్మాతలు. ఈ చిత్రంలో చంద్రమోహన్, జయసుధ నాయకా నాయికలు.





'పక్కింటి అమ్మాయి'లో ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం ★ 'గువ్వల జంట'లో కృష్ణంరాజు

బాలనాగమ్మ


పలు తమిళ, హిందీ చిత్రాల పంపిణీదారుడు, ఫైనాన్షియర్ అయిన ఖాదర్ కె. బి. క్రియేషన్స్ "బాలనాగమ్మ" చిత్రాన్ని డిసెంబర్‌లో విడుదల చేయడానికి నిశ్చయించారు. ఇది తమిళంలోనూ కె. శంకర్ దర్శకత్వంలో తయారవుతోంది. శ్రీదేవి (బాలనాగమ్మ), కె. ఆర్. విజయ (నాగదేవత), మంజుభార్గవి (గాండ్ల సంగు), శరత్ బాబు (కార్యవర్ధి రాజు), ఆర్. సుదర్శన్ (మాయలఫకీరు).

'భలేకాపురం'లో గిరిబాబు, గీత



'విజయభేరి'లో రాజ్‌కుమార్, జయప్రద




ఇది ధరిత్రి ఎరుగని ప్రణయం! ఏ చరిత్ర వ్రాయని కావ్యం!!
దాసరి నారాయణరావు
SP
సురేష్ ప్రొడక్షన్స్
ప్రేమమందిరం
ఈస్ట్‌మన్‌కలర్
నిర్మాత డి.రామానాయుడు
సంగీతం: కె. వి. మహదేవన్
ఆంధ్ర: నవయుగ నైజాం: విజయా సురేష్ పిక్చర్స్ సీడెడ్: స్వర్ణయుగ మూవీస్
nvkr

ప్రేయసి మెచ్చిన చీరే మరి చీర

ప్రకృతి ప్రసాదించిన మహత్తర
కానుక ప్రత్తి అందులోనుంచి
దారాన్ని తీసింది మానవుడు
సాధించిన ఘనత అపూర్వం.
ఆ రెండింటి అందమైన
కలయికకు ఫలం
బాలక్రిష్ణావారి 'మేనక' చీర.
వెల్వెట్‌లా మెత్తగా
చెప్పనలవికాని డిజైన్లలో

మేనక
—ప్రకృతితోనూ, వస్త్ర
సాంకేతిక శాస్త్రంతోనూ
ఒకటై, ఏకమై.





★ నాజియా ★ రేష్మా ★ నూర్జహాన్ ★ సిల్క్-షిఫాన్
★ పూనమ్ ★ సిల్‌మోర్ ★ హినా

Balkrishna®
బాలక్రిష్ణా టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ నరోల్ (అహ్మదాబాద్)

సినిమా



'డబ్బు! డబ్బు! డబ్బు!'లో మురళీమోహన్, రాధిక

డబ్బు ! డబ్బు !! డబ్బు !!!
ఓ సినిమా టైటిల్ కథ

సాధారణంగా సినిమా 'టైటిల్స్' మాటికి అరవై పాళ్ళు ముందే నిర్ణయింపబడతాయి. మిగతా నలభై శాతం షూటింగ్‌కు ముందో, షూటింగ్ జరుగుతూ ఉండగానో నిర్ణయమవుతాయి. కాస్త ఆలస్యంగా ఏ ఒకటి రెండు సినిమాలకో నిర్ణయింప బడడం కద్దు.

షూటింగ్ పూర్తయిన నెల తర్వాతగాని పేరు నిర్ణయం కాని సినిమా ఒకటి ఈమధ్య తటస్థ పడింది. అది శ్యాంప్రసాద్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్‌వారి కొత్త చిత్రం. (ప్రొడక్షన్ నెంబర్ 9).

టైటిల్స్‌లో చాలా రకాలున్నాయి. మచ్చుకి కొన్ని...

''బొమ్మరిల్లు, గోరింటాకు, బొట్టు కాటుక, పసుపు పారాణి, కార్తీక దీపం''... ఇవన్నీ మహిళలను ఆకర్షించే 'ఆడవాళ్ళ టైటిల్స్' కింద లెక్క.

''వెలుగు నీడలు, సుఖదుఃఖాలు, కలిమిలేములు, స్వర్గం – నరకం'', లాంటివన్నీ 'కష్టసుఖాలు' గురించి చెప్పే టైటిల్స్.

''ఉమ్మడి కుటుంబం, పండంటి సంసారం, పచ్చని సంసారం'' లాంటివన్నీ ఫామిలీ టైటిల్స్ కావాలన్న తాపత్రయంలో పుట్టినవి.

''యవ్వనం కాటేసింది, మన్మథలీల, సీత గీత దాటితే, ఆడది గడప దాటితే,'' లాంటివన్నీ మసాలా టైటిల్స్. స్త్రీలు బెదుకు బెదుకుగా వచ్చే సినిమా టైటిల్స్.

''మనుషులంతా ఒక్కటే, ఓ మనిషీ తిరిగి చూడు, పదండి ముందుకు, డబ్బుకాదు మనిషంటే'' ఇలాంటివన్నీ స్లోగన్ టైప్ టైటిల్స్.

ఇక అసలు విషయానికి వస్తాను... దాదాపు అన్ని చిత్రాలకూ ముందే పేరు స్థిరపరచి, షూటింగ్ మొదలెట్టిన రోజు నుంచి పబ్లిసిటీ ప్రారంభించడం విజయబాపినీడుకు మామూలు. కాని, శ్యాంప్రసాద్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్‌వారి 9వ చిత్రానికి మాత్రం నామకరణం చేయడంలో జాప్యం జరిగినందుకు కారణమేమిటని ఆయన్ని అడిగాను.

పేరు ఖాయపరచడంలో ఇన్ని ఆలోచనలూ, ఇన్ని తికమకలూ ఉన్నాయా అనిపించింది – ఆయన చెప్పిన సమాధానంతో.

''మనిషికి డబ్బు ముఖ్యమని ఒకరంటే, డబ్బు ఎవరైనా సంపాదించవచ్చు – మనిషికి మనిషి ముఖ్యమని మరొకరంటారు. మనిషికి డబ్బు ముఖ్యమా, మనిషికి మనిషి ముఖ్యమా – అనే సమస్యను తేల్చిచెప్పే ఇతివృత్తం ఈ చిత్ర కథ,'' అంటూ ఆయన వివరించనారంభించారు.

కథ, కథలో వచ్చే సంఘటనల ప్రకారం ఈ దిగువ టైటిల్స్ అన్నీ ఆయన ఆలోచనలోకి వచ్చాయట.

1. ఉన్నవాడు – లేనివాడు. 2. పేదిల్లు – పెద్దిల్లు. 3. దీపం. 4. డబ్బు. 5. డబ్బు కాదు మనిషంటే. 6. కావడికుండలు. 7. కలిమిలేములు. 8. డబ్బు... డబ్బు... డబ్బు...

1. ''ఉన్నవాడు – లేనివాడు'' ఏదో సందేశం చెప్పే టైటిల్ అవుతుందేమోనని అనుమానం కలిగిందట. పైగా 'లేనివాడు' అనగానే ఏ పేదరికం పైనో కథ ఉంటుందని ప్రేక్షకులకు సందేహం రావచ్చు. ఈ టైటిల్ ఒక రకంగా బాగుందని అనిపించినా – స్నేహితుల్లో ఎక్కువమంది బాగుందని అననందున – దీన్ని వదిలేయడం జరిగిందట.

2. ''పేదిల్లు – పెద్దిల్లు'' పెడదామని ఒకరిద్దరు మిత్రులతో చెబితే, ''దాసరిగారి 'పెద్దిల్లు – చిన్నిల్లు' లాగానా ?'' అన్నారట. ఒక టైటిల్ అనగానే – వెంటనే దగ్గరగా ఉన్న మరో టైటిల్ గుర్తుకురావడం మంచిది కాదని – దాన్ని వదిలేయడం జరిగింది.

3. ''దీపం'' ... వొట్టి దీపం కాకుండా – మరేదన్నా దీపం అయితే బాగుంటుందని చాలామంది సూచించారట. పైగా, 'దీపం' అనగానే – చిత్రం చివర్లో ఏవో త్యాగాలు ఉంటాయని భావించే అవకాశం ఉంది. 'త్యాగాల సినిమా' అని ముందుగానే అనిపించుకోవటం ఏ చిత్రానికీ మంచిది కాదు.

4. ''డబ్బు'' ... ఈ టైటిల్‌లో స్పీడ్ లేదనిపించింది. స్పీడే కాదు; మరే ఇతర అనుభూతి కూడా కలగటం లేదని కొందరన్నారట.

5. ''డబ్బు కాదు మనిషంటే'' – ''ఇది శ్రీ మాదాల రంగారావు చిత్రం టైప్ టైటిల్. వెయ్యేత్తి చాటినట్టు – ఏదో స్లోగన్‌లా ఉంది,'' అని తోటి నిర్మాతలు ఒకరిద్దరు అన్నారట.

6. ''కావడి కుండలు'' ... ''టైటిల్‌లోనే ఇదేదో కష్టం సినిమా అనే ఇంప్రెషన్ కలిగేలా ఉంది.'' పలువురి అభిప్రాయం,


7. ''కలిమిలేములు'' ... వచ్చేసిన టైటిల్. అందునా – ఇదివరకు బాగా ఆడని సినిమా టైటిల్. పైగా ఇది కూడా 'కష్టాల సినిమా' అనే ఇంప్రెషన్ కలిగించే టైటిల్.


8. ''డబ్బు ... డబ్బు ... డబ్బు ... '' ''వొట్టి డబ్బు కన్నా – ఎఫెక్టివ్‌గా ఉంది. మా కథలో విషయాన్ని నొక్కి చెప్పేదిగా ఉంటుందని ఈ టైటిల్‌ని చివరికి నిర్ణయించాం,'' అన్నారు విజయ బాపినీడు.

అమనైన టైటిల్ నిర్ణయానికి ఎన్ని ఆలోచనలు ?

విజయ బాపినీడు స్క్రీన్‌ప్లే, నేతృత్వంలో మాగంటి రవీంద్రనాథ్ చౌదరి నిర్మించిన ''డబ్బు ... డబ్బు ... డబ్బు ... '' చిత్రానికి జి. రామమోహనరావు దర్శకుడు.

'రాధమ్మ మొగుడు'లో చంద్రమోహన్, జయమాలిని





కృష్ణ సమర్పించు
శ్రీ విజయకృష్ణా మూవీస్
అంతం కాదిది
ఆరంభం!
ఈస్ట్‌మన్ కలర్
SAIKRISHNAADS
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం
విజయనిర్మల
నిర్మాత: ఎస్.రమానంద్ నిర్వహణ: ఎస్.రవికుమార్ సహనిర్మాత: ఎస్.రఘునాథ్
శ్రీతారకరామ - శ్రీనాగార్జున ఫిలింస్

(గత సంచిక తరువాయి)



[ఇంకా ఉంది]


300 గ్రాములు రూ. 3·20 (స్థానిక పన్నులు అదనం)

మీకు మీరుగాగమనించండి !

ఇతర డిటర్జెంట్ ఉతికే బిళ్ళ లకన్నా బరువు రెండు రెట్లు ఎక్కువ. ధర కేవలం కొద్ది పైసలు ఎక్కువ!

టోటల్

నీలి డిటర్జెంట్ ఉతికే బార్



మొదటి "నిజమైన" డిటర్జెంట్ బార్!

టోటల్ - ఉతికే బార్ రీతిలో ఉన్నది. మరియు అధికమైన శుభ్రపరిచే నీలి డిటర్జెంట్ శక్తి ఉన్నది. మరి ఇంకేమి? పొదుపుగ ఉతికేందుకుగాను ఇది ఐదు చేతికనువైన భాగాలు కలిగివుంది.

కేవలం కొద్దిపైసల హెచ్చుకే రెండు రెట్లు బరువు!

ఒక నిర్దిష్టమయిన డిటర్జెంట్ కేక్ 125 గ్రాముల బరువు కలదానికి మీరు ఎంత ఖర్చుపెడుతున్నారు? 250 గ్రాముల "టోటల్" ధర కేవలం రూ. 2.67. (300 గ్రాములకి రూ. 3.20). అదీను మామూలు డిటర్జెంట్ కేక్‌లకన్న రెండు రెట్లు బరువు ఎక్కువ. కేవలం కొద్ది పైసల హెచ్చుకే!

ఉతుకుటకు చేతికనువుగా ఐదు భాగాలు.

ఆంధ్రప్రదేశ్, బీహార్ మరియుతమిళనాడులలో దొరుకును.

కర్ణాటక సోప్స్ అండ్ డిటర్జెంట్స్ లిమిటెడ్,బెంగుళూరు వారి ఒక నాణ్యమయిన ఉత్పాదన.
మార్కెట్ చేయువారు: మైసూరు సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, బెంగుళూరు.

MCA-TDB-51-Tel

ఆప్కో చేనేతలు



భాషకు అందని భావాలు

ఈ పండగకు ఆప్కో వస్త్రాలు ధరించండి
ఇక ఆపైన చూస్కోండి ! ఆప్కో బహుమతులతో
మీ అనురాగాన్ని వెల్లడిచెయ్యండి !


20%
తగ్గింపు
సెప్టెంబరు 30
నుండి అక్టోబరు 27
1981 వరకు

APSHWCSL

ఆప్కో
చేనేతలు

KIRON/APCO/811

పిల్లల్లో ఆరోగ్యం ఉబికే ఉత్సాహం పొంగులు వారుతూంటే సరి



వాళ్ళు చేసే అల్లరికూడా ముచ్చటగానే ఉంటుంది మరి.

మాల్టోవా తాగే పిల్లల్లో అసలు ఎంత చురుకూ, ఉత్సాహం ఉంటుందంటే, దూరం నుంచే చూసీ చూడంగానే టక్కున గుర్తు పట్టెయ్యొచ్చు, వాళ్ళు 'మాల్టోవా పిల్ల'లని. వాళ్ళు జీవితంలోని ఏ రంగంలోనైనాసరే అందరికన్నా ఒక మెట్టు పైనే ఉంటారిక.

మరి మాల్టోవా ఎంతో రుచికరమైనది కూడాను. రుచిగా ఉండటమేగాకుండా అత్యంత పుష్టికరమైనది కూడాను. ప్రోటీన్, వైటమిన్లూ, ఖనిజ పదార్థాలతో సమృద్ధి అయినది యిది. దాంతో మీ పిల్లల శరీరం సరియైన తీరులో పెరుగుతుంది. వాళ్ళని ఆరోగ్యంగా ఉంచుతుంది. మాల్టోవాతో పిల్లల జీవితంలో ఎంత ఉత్సాహం పొంగులు వారుతుందంటే, వాళ్ళని అలా చూస్తూనే మీరిక సగర్వంగా సంతోషిస్తారు.



అత్యంత వైటమినులతో

మాల్టోవా

ఆరోగ్యం, బలం
మరియు శక్తి కోసం.

JiL జగత్‌జీత్ ఇన్‌డస్ట్రీస్ లిమిటెడ్

ASP/JIL/2315-81 Tel R

సీరియల్ 7

సాగర మధనం

మూరెళ్ళ ఉమాదేవి

(గత సంచిక తరువాయి)

జరిగిన కథ - 5 : ఓ కాలేజీలో లెక్చరర్‌గా పని చేస్తుంటాడు రవీంద్ర. తన స్టూడెంట్ కవిత ఇంట్లో ఓ పోర్షను అద్దెకు తీసుకొంటాడు. మిత్రుడు శంకరంతో కలిసి సినిమాకి వెళ్లిన అతనికి ఆ హాల్లో ఎకనమిక్స్ లెక్చరర్ గోపీనాథ్ ప్రక్కన కూర్చున్న యువతిని ఎక్కడో చూసినట్లు జ్ఞాపకం. లోగడ తను పెళ్లి చూపుల్లో చూసిన సుధే ఆ యువతి అని రవీంద్రకు గుర్తు వస్తుంది. రవీంద్ర పట్ల సుధ తన అయిష్టతను చూపుతుంటుంది. సుధను లోబరుచుకొని తనవెంట తిప్పుతున్న గోపీనాథ్ దుర్మార్గుడని సరళాదేవి ద్వారా తెలుసుకున్న రవి, ఆమెను కాపాడే విధానాలను గురించి ఆలోచిస్తుంటాడు. ఓ రోజు 'గోపీనాథ్ మంచివాడు కాదు' అని సుధతో చెప్పి ఆమెచే చీవాట్లు తింటాడు రవి. 'బర్త్‌డే'ని నమ్మి యింటికి వచ్చిన సుధను గోపీనాథ్ చెరచ ప్రయత్నిస్తుండగా రవి రక్షిస్తాడు. అతనికి తన మనసులో చోటిస్తుంది సుధ.

పరీక్షలైపోయాయి. సుధా, కవితా బాగా రాసేరు. తలమీదనుండి ఒక బరువు తొలగినట్లు ఫీలయ్యారిద్దరూ.

ఆదివారం శంకరానికి వీలౌతుందని ఒక ఆదివారం పిక్నిక్ ప్రోగ్రాం పెట్టుకున్నారు. శంకరాన్ని, సుగుణని ఆ ముందు రోజు రాత్రికే వచ్చేయమని బలవంతం చేసింది కవిత. ఇంటికి తాళం వేసి శనివారం సాయంత్రం వచ్చేసారు శంకరం, సుగుణా బాబుని తీసుకుని. అందర్నీ వాళ్ల యింటికి వచ్చేయమంది సుధ. రాత్రికి వాళ్ల యింటిలో వుండి ఉదయాన్నే అరకాపల్లి పోదామంది. అందుకు కవిత ఒప్పుకోలేదు — భోజనాలూ, పడకలూ తమ యింట్లోనేనంది.

బికుబిక్కుమంటూ వుండే యిల్లు కొంత కోలాహలంగా వుంది. బామ్మగారు ముచ్చట పడ్డారు. సుగుణ బామ్మగారికి వంటలో సాయం వెళ్లింది. బామ్మగారు వద్దని వారించినా వినకుండా కూరలు తరగడం, కొబ్బరి కోరడం మొదలైన పై పనులు చేస్తోంది. కవిత అల్మారాలోని రబ్బరు బొమ్మలు కొన్ని తీసి బాబు ముందుంచింది. బాబు ఆటలో పడ్డాడు.

వాడకం లేక మూలపడివున్న కేరమ్స్ తీసింది కవిత. మధ్య హాల్లో తివాసీ పరిచి బోర్డు ఎరేంజ్ చేసింది. కాఫీ టిఫిన్లు పూర్తిచేసుకుని బోర్డు దగ్గర కూర్చున్నారు నలుగురూ. రవీ, శంకరం ఒక పార్టీ — సుధా, కవితా ఒక పార్టీ అని ప్రపోజ్ చేసాడు శంకరం. "మాది వీక్ పార్టీ అయిపోతుంది. నేను సరిగా ఆడలేను" అంది సుధ.

"అయితే మీరు మా ఛాంపియన్‌కి పార్ట్‌నర్ అవ్వండి, నేనూ కవితగారూ ఒక పార్టీ" అన్నాడు శంకరం.

సంతోషంగా తల పంకించింది సుధ.

కవితా, శంకరం బాగా ఆడుతున్నారు. సుధ అసలు షగార్ కాయిన్సే మిస్సయ్యేది. రవి ఎంత బాగా ఆడినా ప్రయోజనం లేక పోయింది. మొదటి బోర్డు కవితావాళ్లూ గెలిచారు. తర్వాత మరి సుధమీద ఎక్కువగా ఆధారపడకుండా యించుమించు సింగిల్ హేండెడ్‌గా ఆడినట్టే ఆడి వరుసగా నాలుగు బోర్డులూ గెలిచాడు రవి. మెస్మరిజం చేసినట్టుగా కాయిన్స్ తను వూహించని విధంగా పాకెట్స్‌లో పడవేస్తూ వుంటే చిత్రంగా చూస్తూ వుండిపోయింది సుధ. గెలిచినందుకు కాకపోయినా రవితో కలిసి గెలిచినందుకు ఆమె మనసు పరవళ్లు త్రొక్కింది.

"వాడు మా కాలేజీ ఛాంపియన్. వీడికి 'బెజవాడ అప్పారావు' అనే టైటిల్ కూడా వుండేది." అన్నాడు శంకరం తాము ఓడినందుకు కన్సోల్ చేసుకుంటూ.

"మాష్టారూ, మీరింత బాగా ఆడతారని తెలిసివుంటే యీ బోర్డునిలా తుప్పపట్టనిచ్చే దాన్ని కాదు." అంది కవిత రవిని మెచ్చుకుంటూ.

తొమ్మిది గంటలు కావస్తూ వుండగా సుధని తీసుకుని వెళ్లడానికి వాళ్ల కారు వచ్చింది. "ఉదయం పది గంటలకి కారు తీసుకుని వస్తా"నని చెప్పి సుధ వెళ్లిపోయింది.

చాలా కాలానికి బామ్మగారికి మాట్లాడడానికి ఓ వ్యక్తి దొరికింది — యిప్పటి ధరలు ఎలా మండిపోతున్నాయో, తమ రోజుల్లో ఎలా వుండేవో చెబుతున్నారు.

"మళ్లా ఆ రోజులు వస్తాయంటావా, అమ్మాయీ ?" అని అడిగారు సుగుణని.

"ఆ రోజులు మరి రావు బామ్మగారూ. అయినా యిప్పుడు డబ్బు విలువ కూడా తగ్గింది కదా. అప్పుడు నలభై రూపాయలు సంపాదించగలిగేవాడు యిప్పుడు నాలుగొందలు తెచ్చుకుంటున్నాడు" అంది సుగుణ.

"ఎంతైనా చెప్పు కాని అవి మాత్రం చవక రోజులు! ఆయన ముప్ఫై రూపాయల సంపాదనతో హాయిగా గడిచిపోయేది మాకు. బంగారం ధర చూడు ఎలా మండిపోతోందో!? ఈ యిల్లు కట్టడానికి డబ్బు సరిపోకపోతే మా అబ్బాయి నా బంగారం పది తులాలు రెండొందలు చొప్పున అమ్మేసాడు. ఇప్పుడు తులం రెండు వేలు!" నిట్టూరుస్తూ అన్నారావిడ.

వాళ్ల మాటలు రవి రూంలో నిద్రకుపక్రమిస్తున్న మిత్రులిద్దరికీ సన్నగా వినబడుతున్నాయి. నవ్వుకుని పడుకున్నారిద్దరూ.

"అమ్మాయీ, నిన్నో మాట అడగాలనుకుంటున్నాను." అన్నారు బామ్మగారు చెవిలో చెప్తున్నట్టుగా.

"అడగండి." అంది సుగుణ నవ్వుతూ బాబుని జోకొడుతూ.

"అబ్బాయి బుద్ధిమంతుడు. మా కవితకి మాట్లాడితే బాగుండదూ ?"

ఆవిడ మాటలు రవి నుద్దేసించి అన్నవేనని తెలుసు సుగుణకి. కవిత చామనఛాయ అయినా కళకళలాడే ముఖం, అందమైన కనుబొమ్మలూ, చక్కని శరీర సౌష్టవం — ఆమె నాకర్షణీయంగా కనిపించేలా చేస్తాయి. కవిత అలా చనువుగా, కలివిడిగా మాట్లాడుతూంటే ఎంతో ముచ్చటేస్తోంది సుగుణకి 'రవికి తగ్గ జోడీ' అనుకుని "బాగుంటుంది, బామ్మగారూ." అంది.

"ఈ సెలవల్లో కాకినాడ వెళ్తే


క్లియరసిల్
ఇప్పుడు
అంతర్జాతీయమైన క్రొత్త ప్యాక్‌లో



క్లియరసిల్ మొటిమలను అదుపు చేసి, ముఖాన్ని తేట పరిచి, ఎంతో అందంగా కన్పించడానికి సహాయపడుతుంది.




అద్భుతమైన త్రివిధ చర్య
ఒక్క క్లియరసిల్ మాత్రమే త్రివిధ చర్యగలది.



1. మొటిమలను తెరుస్తుంది. ప్రత్యేక ఔషధి యొక్క చర్య మొటిమల పైభాగాన్ని తుడిచి వేస్తుంది.
2. మొటిమలను మటుమాయం చేస్తుంది. హానికరంగా ఒత్తకుండానే రసిని వెలికి వచ్చేట్లు చేస్తుంది.
3. మొటిమలను అరికడుతుంది. అదనపు నూనెను పీల్చి మొటిమలను మటుమాయం చేయడానికి తోడ్పడుతుంది.

ఉచితం క్లియరసిల్ ప్యాక్ కొన్న ప్రతిసారీ ఒక హెయిర్ బ్రష్ దాంతో ఉచితం
త్వరపడండి! సరుకు వున్నంత వరకే యీ కానుక.



క్లియరసిల్ ప్రపంచంలోని నం. 1 మొటిమల మందు

OBM/7411 TL

మావాడితో చెప్తాను.'' అనుకుంటూ నిద్రకుపక్రమించారు బామ్మగారు. రవీ, కవితా కలసి నడిచి వెళ్తూంటే 'ముచ్చటైన జంట'నుకుని సంబరపడుతూంటారావిడ.

కొత్తలో రవితో, కవిత అంత చనువుగా తిరగడం సమర్థించలేకపోయేది ఆవిడ మనస్సు. కాని నిండైన రవి ప్రవర్తన చూసిన తర్వాత వాళ్లని పట్టించుకోవడం మానేసారావిడ. రవిని నిజంగా తన మనవడిలాగే చూసుకుంటున్నారు. రవీ, కవితల పెళ్లిగూర్చి ఆలోచిస్తున్న ఆవిడ తెలియకుండానే నిద్రలోకి జారిపోయారు.

* * *

ఎండాకాలమైనా ఆకాశం మబ్బుపట్టివుండడంవలన అట్టే ఎండగా లేదు. పదకొండౌతూండగా సుధ వచ్చింది. సుధ వచ్చేసరికి అందరూ సిద్ధంగా వున్నారు భోజనాలు ముగించుకుని. కావలసినవన్నీ సుధ తీసుకునివస్తానని చెప్పడంవలన కవితావాళ్లు ఏమీ సర్దుకోనవసరం లేకపోయింది.

ఫ్రంట్ సీటులో రవీ, శంకరం కూర్చున్నారు డ్రైవరు ప్రక్కన. కవితా, సుగుణా, సుధా వెనుక సీట్లో కూర్చున్నారు. బాబు సుధ ఒడిలో కూర్చున్నాడు. వాళ్లలా కారులో వెళ్తూవుంటే కవితా రవిల పెళ్లి జరిగి, కవితని రవి తీసుకెళ్తున్నట్టనిపించింది బామ్మగారికి.

విశాఖ పొలిమేరలు దాటుతూండగా సుధ ఒడిలో కూర్చున్న బాబు ముందు సీట్లో కెళ్తానని గొడవ చెయ్యడం మొదలెట్టాడు. రవి వెనక్కి తిరిగి బాబుని తనకిచ్చేయమన్నాడు. సుధ కొద్దిగా ఒంగి బాబుని అందిస్తూండగా ఆమె పైట భుజంమీద నుండి జారి మోచేతిమీద పడింది. పచ్చని ఆమె శరీర సంపద రవి దృష్టినుండి తప్పించుకోలేకపోయింది. సుధ సిగ్గుతో తలదించుకుని కూర్చుండిపోయింది పైట సరిచేసుకుని. కవితా, సుగుణా వెనక్కి పరుగెడుతున్న మామిడి తోటల్నీ, చెఱకు పొలాల్నీ చూస్తూ కూర్చున్నారు. మార్చి నెల కనుక మామిడి తోటలన్నీ పిందెలూ, కాయలతో నిండివున్నాయి. అలా ప్రయాణం చెయ్యడం ఎంతో ఆహ్లాదకరంగా వుంది కవితకి.

మధ్యలో ఏదో ఊరు వస్తే కారాపించి అక్కడి 'బడ్డీ హోటల్లో' అందరికీ టీ ఇప్పించాడు రవి. శంకరం సిగరెట్ వెలిగించుకుని రవికూ ఆఫర్ చేసాడు.

"మీకున్న అలవాటు చాలదా? పాపం రవికి కూడా ఎందుకలవాటు చేస్తారు?'' అంది సుగుణ.

"మనం సిగరెట్ కాలుస్తున్నాం అని గుర్తించగలిగేవరకూ కాలుస్తే ఫరవాలేదోయ్ ఎటొచ్చీ అది మనని కాల్చేయకుండా చూసుకోవాలి.'' అన్నాడు వేదాంతిలా పోజ్ పెడుతూ శంకరం.

"కరక్ట్! అక్కయ్యగారూ, యింత చక్కటి కొటేషన్ చెప్పినందుకు వీడికెన్ని మార్కులివ్వమంటారు?'' అన్నాడు రవి నవ్వుతూ.

"ఎక్కడో విని కాపీ కొట్టేసారు మార్కులెందుకూ?'' సుగుణ కూడ నవ్వింది.

"కాపీ అంటే గుర్తొచ్చింది. గిరీశంగారేమన్నారో తెలుసా? — 'పొగ తాగనివాడు దున్నపోతై పుట్టున్!' అని. వచ్చే జన్మలో వీడెక్కడ దున్నపోతై పుడతాడో అని వీడిచేత



తాజా వార్తలకు, వ్యాఖ్యలకు, కొంగ్రొత్త ప్రత్యేక శీర్షికలకు ఆంధ్రపత్రిక దిన పత్రిక
పెట్టింది పేరు...మీరు మీ కాపీ మీ ఊరి ఏజెంటుద్వారాగాని లేదా మానేజరు,
గాంధీనగరం, విజయవాడ-3 లేదా మానేజరు, బషీర్‌బాగ్,
హైద్రాబాద్-29 కి గాని వ్రాసి పోస్టులో తెప్పించుకొనండి.



సాగర మథనం

అప్పుడప్పుడు యిలా బలవంతంగా సిగరెట్ తాగిస్తూంటాము." అన్నాడు శంకరం.

వారిద్దరూ అలా పోట్లాడుకుంటూంటే కవిత, సుధ విరగబడి నవ్వుకున్నారు.

"మీతో వాదించాలంటే ఆ బ్రహ్మదేవుడు దిగి రావాలి!" మూతి ముడుచుకుంది సుగుణ.

"బ్రహ్మదేవుడు వాదనల్లో స్పెషలిస్టని ఏ శాస్త్రంలోనూ లేదే!" అన్నాడు శంకరం సుగుణని మరింతగా ఉడికిస్తూ.

అతని మాటలికి సుగుణ కూడా నవ్వకుండా వుండలేకపోయింది.

అరకాపల్లి మరో పది నిముషాల్లో చేరుకుంటారనగా కారు వెనుక చక్రం ఒకటి పంక్చరైంది.

"మీ ఇద్దరి పోట్లాట చూసి కారు హటం వేసుక్కూర్చుంది" అన్నాడు రవి నవ్వుతూ.

ఉస్సురంటూ దిగారంతా. డిక్కీలోంచి స్పేర్ టైర్ తీసాడు డ్రైవర్. అతను జాకీ వేస్తూ వుంటూండగా "హెల్ప్ కావాలా?" అన్నాడు రవి.

"అక్కర్లేదండీ. పది నిముషాల్లో కారు రెడీ అయిపోతుంది" అన్నాడు డ్రైవర్.

ఆడవాళ్ళు ముగ్గురూ పక్కనే వున్న మామిడి తోటలోనికెళ్ళారు. గుత్తులు గుత్తులుగా వేళ్ళాడుతున్న కాయల్ని చూసి బాబు చేతులు జాచాడు కాయలు అందుకోడానికి. సిగరెట్ వెలిగించుకుని వాళ్ళననుసరించాడు శంకరం. రవి కారు దగ్గరే వుండిపోయాడు.

సుగుణ వారిస్తున్నా వినకుండా కవితా, సుధా చెరో కాయకోసారు. వీళ్ళని చూసి మాలి పరుగు పరుగున వచ్చాడు. కాయలు కోసినందుకు మండిపడ్డాడు. శంకరం అతన్ని సముదాయించి పంపేసాడు. కొద్దిగా గడ్డి మొలిచిన స్థలం చూసుకుని కూలబడ్డారందరూ. సుధ పళ్ళుకోయడానికి తెచ్చిన చాకుతో రెండు కాయల్నీ ముక్కలు చేసింది.

"సాల్ట్ వుంటే బాగుండేది" అంది కవిత.

"మాలీని పిలిచి అడుగుదామా?" అంది సుధ నవ్వుతూ.

"కాయలు కోసింది చాలక సాల్ట్ కూడా అడుగుతే ఆ దుడ్డుతో నాలుగు మొత్తులు మొత్తుతాడు." అంది సుగుణ.

ఒక్కొక్కరికీ రెండేసి ముక్కలిచ్చి నాలుగు ముక్కలు తీసుకుని రవి దగ్గరకెళ్ళింది సుధ.

"మీ పార్టీ మామిడికాయ ముక్కలతో ప్రారంభమా?" అన్నాడు రవి ఒక ముక్క తీసుకుని.

సుధ నవ్వి అంది - "మరో ముక్క తీసుకోండి."

"అమ్మో! వద్దండీ. చచ్చేంత పులుపుగా వుంది." అన్నాడు రవి కళ్ళు మూసుకుంటూ.

టైరు రిప్లేస్ చెయ్యడం అయిందికారు బయలుదేరింది.

అరకాపల్లి చేరేసరికి ఒంటిగంట దాటింది.

"ఈ రోజు ఎండ లేదు. మనం అదృష్టవంతులం." అన్నాడు శంకరం.

కారు బొజ్జన్న కొండ చేరింది. ఎదురుగా సత్యన్నారాయణ కొండ వుంది. 'ముందు అక్కడికెళ్ళివచ్చాక బొజ్జన్న కొండ ఎక్కుదాం' అంది సుగుణ.

సత్యన్నారాయణ కొండ ఎక్కి దిగేసరికి కాళ్ళు నొప్పులని కూలబడ్డారు కవితా, సుధా.

"అమ్మో! మళ్ళా ఈ కొండ ఎక్కలేం బాబూ" అంది సుధ కాళ్ళునొక్కుకుంటూ

"ఈ కొండ ఎక్కడం అంత కష్టమనిపించదు. పదండి" అన్నాడు రవి.

అయిష్టంగానే లేచారిద్దరూ.

టైరు బాగుచేయించి తీసుకుని రమ్మని డ్రైవరుకి డబ్బులిచ్చింది సుధ. డిక్కీలోని సామానులు దించేసి కారు తీసుకుని వెళ్ళిపోయాడు డ్రైవర్.

"అసలు నడవడానికే సత్తువలేదు. ఇక ఈ లగేజ్ ఎలా మోస్తాం?" అంది కవిత.

అక్కడే తిరుగుతున్న పనిపిల్లాడ్నొకణ్ణి పిలిచి బేస్కట్లు రెండూ అతనికిచ్చాడు శంకరం. ఫ్లాస్కులు రెండూ తను మెడలో వేసుకున్నాడు. రవి బాబుని ఎత్తుకున్నాడు.

మెట్ల పక్కనే వున్న నూరువరహాల పువ్వులు కోస్తూ ఎక్కసాగేరు కవితా, సుధా.

"ఇంత నాళ్ళయినా మీలో అల్లరితనం పోలేదు" అంది సుగుణ వాళ్ళలా పూలు కోస్తూండడం చూసి.


"ఫర్వాలేదు కోసుకోనీండి. ఇక్కడ ఎవ్వరూ ఏమీ అనరు" అన్నాడు వెనుకనే వున్న రవి.

విశాలమైన గుహ ఒకటి చూసుకుని బ్లాంకెట్ పరుచుకుని కూర్చున్నారు. పని పిల్లాడికి డబ్బులిచ్చి పంపేసాడు శంకరం.

"సుధీ, యిక యింధనం పడితేనేగాని బళ్ళు కదలవు." అంది కవిత సుధ పక్కనే చతికిలబడుతూ.

తినడాలు పూర్తయ్యాక గుహలు చూడడానికి బయలుదేరారు.

దూరంగా శారదా నది కన్పిస్తోంది. నీరు ఎక్కువగా లేకపోవడంవలన అక్కడక్కడ యిసుకదిబ్బలు కనిపిస్తున్నాయి. ఎండా కాలంలో ఏమీ ఎరుగనట్టు ప్రశాంతంగా



OBM-7393 TL

"కేర్‌ఫ్రీ రక్షణ —దానిలా మరొకటి లేదిక!"



మిమ్మల్ని దృష్టిలో పెట్టుకుని తయారుచేశారు కేర్‌ఫ్రీ. ఇబ్బందైన ఆ 5 రోజుల్లో ఆధునిక యువతికి కావలసిన శుభ్రత కూడిన ఆ సంరక్షణని యిస్తుంది.

మీకు అధిక రక్షణ యివ్వడానికి దీనిలో మరింతగా పీల్చుకునే గుణం

కేర్‌ఫ్రీ శాస్త్రీయంగా రూపొందించబడినది. దీని లోపల భాగంలో గల మెత్తని పొరలు, ప్రత్యేకమైన రీతిలో పీల్చుకోగలిగే పదార్థంతో చేయబడ్డాయి. కేర్‌ఫ్రీ మీకు యిప్పటి దాకా వాడిన వాటి అన్నిటి కన్నా చెమ్మను పీల్చుకోగలుగుతూ, మీకు మరింతగా రక్షణని యిస్తుంది. అయినా యిది ఎంతో సన్నగా, సున్నితంగా, ఉమదికగా ఉంటుంది.

అద్వితీయమైన దీనికిగల ప్లాస్టిక్ కవచం మరకలు పడటాన్ని నిరోధిస్తుంది.

కేవలం కేర్‌ఫ్రీలోనే క్రింది భాగం చుట్టూరా, నేప్‌కిన్‌కి



రెండు వైపులా గల 3-వైపుల గల నీలి ప్లాస్టిక్ కవచం మధ్యన అడుగా నిలవడం కోసం ఉంది. అందుకే యిది తడిసి పోతుందని గాని, మరకలు పడుతుందని గాని భయం లేదు.

ఎంతో సౌకర్యం, మరెంతో వీలు

కేర్‌ఫ్రీ మీకు పూర్తిగా సౌకర్యాన్నిస్తుంది దీన్ని వాడటం పారెయ్యడం ఎంతో తేలిక...దీన్ని ఫ్లష్ చేసెయ్యండి, అంతే. మార్చుకోవడం కూడా వీలు మీరెప్పుడు మార్చవలసివచ్చినా మీకెంతో సౌకర్యం

అవును కేర్‌ఫ్రీతో మీరెంతో భద్రంగా, ఎంతో సౌకర్యంగా ఉంటారిక అసలు నెలలో అది ఏ రోజూ అనే ధ్యాసే ఉండదు. మీరిక ఏం చెయ్యదలుచుకున్నా తేలికగా చేయగలరు మరి. ..ఎందుకంటే మరేదీ యివ్వలేని రక్షణను యిస్తుంది కేర్‌ఫ్రీ!

ఇది 10 మరియు 20 నేప్‌కిన్స్ ప్యాక్‌లలో దొరుకుతుంది



Johnson & Johnson

* Trademark © J&J '81

కేర్‌ఫ్రీ* —కాలం మారుతున్నయీ రోజుల్లో పూర్తి రక్షణ

సామాన్యులు

— సురాశర్మ.

భూగోళాన్ని భూతద్దంపెట్టి వెదుకుతున్నాను
ఇన్నిన్ని నాగరిక దేశాల్లో — ఎక్కడైనా సరే
ఒక్క బాపూ వున్నాడేమోనని — మ
రొక్క సోక్రటిస్ వున్నాడేమోనని
ఒక్క లింకన్ కన్పిస్తాడేమోనని — మ
రొక్క మదర్ థెరెసా కన్పిస్తుందేమోనని
లేరు లేరంటూ ఉరిమాయి కారుమబ్బులు
కాదు. ఉన్నారంటూ ఓదార్చింది హోరుగాలి
ఎక్కడెక్కడన్నాను — ఎక్కసంతో
ఎక్కడున్నారని ఎగతాళి చేశాయి మబ్బులు
వాళ్లు ప్రతిదేశంలోనూ — ఈ భూగోళపు ప్రతి
మారుమూలల్లోనూ వున్నారంది గాలి
ఎవరు వాళ్లు అన్నాను

"వాళ్లే అతి సామాన్యులు
తనదీ అంటూ ఏమీలేని నిష్కాములు.
ఉదయం తింటే రాత్రికి లేకున్నా — అన్నీ
ఉన్నట్టే ఊరట పొందేవారు
కళ్లలో నిండు సంతృప్తిని
పెదవిపై మందహాసాన్ని చెరగనియ్యని
అతి సామాన్యులు వారు
బాపూ, సోక్రటిస్, లింకన్, థెరెసాల జీనియస్
కాకపోయినా వారినుండి తెచ్చుకొన్న
క్షమ, దాక్షిణ్యం, నిస్వార్థం, త్యాగం
జీన్స్ మాత్రం రూపుగొన్న
అత్యంత సామాన్యులు" అంటూ ఓదార్చి
వెళ్లింది గాలి...

ప్రవహించే శారద వర్షాకాలంలో విజృంభించి పల్లపు ప్రాంతాలన్నిటినీ ముంచివేస్తుంది. ఇంచుమించు యిది ప్రతి సంవత్సరం జరుగుతూనే వుంది. అయినప్పటికీ ఆ నదిని 'సారో ఆఫ్ అరకాపల్లి' అనరు. ఆ ప్రాంతం ఎల్లప్పుడూ సస్యశ్యామలంగా వుండడానికి కారణం శారదా నది. రవి తను పనిచేసిన రోజుల్లో కూర్చునే ప్రదేశంలో కూర్చుని తను అక్కడ గడిపిన కాలాన్ని తలచుకుంటున్నాడు.

"మాష్టారు, ఏమిటిలా ఒంటరిగా కూర్చున్నారు?" అంటూ వచ్చింది సుధ. అతని కెదురుగా ఒక చిన్న రాయిమీద కూర్చుంది.

"యిక్కడ కూర్చుంటే గడచిన కాలం అంతా గుర్తుకొస్తోంది." అన్నాడు రవి.

"అయితే నేను కూడా గుర్తుకొస్తూంటాను." అంది సుధ కుతూహలంగా.

"వీళ్లంతా ఏరీ?" అన్నాడు మాట మారుస్తూ.

"కాళ్లు నొప్పుతంటూ అక్కడే కూలబడిపోయార" అంది సుధ. రవితో ఏకాంతంగా మాట్లాడే అవకాశం దొరికినందుకు మురిసిపోయింది. సెలవల్లో రవి వాళ్ల ఊరు వెళ్లిపోతాడని తెలుసు ఆమెకు. తన మనసులోని మాట ఎలాగైనా రవితో చెప్పేయాలి. ద్వేషంలోంచి పుట్టిన ప్రేమ సహజంగా జనించే ప్రేమకన్నా ఎన్నో రెట్లెక్కువ!

సాగర మథనం

రాను రాను ఆమె హృదయంలో రవికి స్థానం ఎక్కువౌతోంది. రవిని విడిచి వుండలేని స్థితికి వచ్చింది సుధ.

"రవీ, నేను చాలా దురదృష్టవంతురాల్ని" అంది సుధ.

"ఎందుకని అలా అనుకుంటున్నారు?" అన్నాడు రవి సూటిగా. ఆమె మాటలు వింతగా తోచాయ్.

"ఏమని చెప్పాలో, ఎలా చెప్పాలో తెలియడం లేదు. బహుశా స్త్రీగా పుట్టడం వలన కాబోలు" అంటూండగా ఆమె గొంతు జీరపోయింది.

"చూడండి సుధా, మీరేదో లోలోపల ఊహించుకుని బాధ పడుతున్నారు. ఆడవారై పుట్టినంత మాత్రాన అలా బేలతనం కూడదు. 'ఫ్రెయిల్టీ, దై నేమీజ్ వుమన్' అన్న షేక్స్పియర్ 'వుమన్, దై నేమీజ్ టెర్రర్' అంటాడు మరోచోట. ఎందుకలా బాధ పడుతున్నారో చెప్పండి" అన్నాడు రవి. అన్నాడే కాని అతని మనసెందుకో దిగులుగా మూలిగింది. 'గోపీనాథ్ ఆమెకేమైనా అన్యాయం చేసాడా?' అనుకున్నాడు.

యింతలో శంకరం వచ్చాడు, "ఏమిటోయ్, యిక్కడే వుండిపోయావ్?" అంటూ.

యిద్దరూ కొంత గిల్టీగా ఫీలయ్యారు అలా ఏకాంతంగా కూర్చున్నందుకు.

"అబ్బే, ఏమీలేదు. ఇక్కడ కొన్నాళ్లు వెలగబెట్టాను కదా! అప్పటి కాలాన్ని నెమరు వేసుకుంటున్నా." అన్నాడు రవి లేచి నిలబడి.

"నాలుగైంది. ఇక బయలుదేరుదామా?" అన్నాడు శంకరం.

"మార్కెట్ చూడమా, మరి?" అంది సుధ వాళ్ల వెనుకనే నడుస్తూ.

"మార్కెట్టంతా బెల్లంతో నిండి వుంటుంది. ఏం చూస్తాంలెద్దురూ." అన్నాడు రవి.

వాళ్లు కొండ దిగేసరికి డ్రైవర్ కారు తీసుకుని వచ్చాడు.

'చెప్పాలనుకున్నది చెప్పలేకపోయాను.' అని సుధా, 'ఏం చెప్పాలనుకుందో!'నని రవీ — యిద్దరూ మథనపడుతూ కూర్చున్నారు కారులో.

శంకరం, సుగుణా బాబుని తీసుకుని వాళ్ల యింటిదగ్గర దిగిపోయారు. "మీ యిద్దరూ కలసి తప్పకుండా ఓసారి మా యింటికి రావాలి." అంది సుగుణ కవితా, సుధల నుద్దేశించి.


"ఒకసారి కాదు. చాలాసార్లు వస్తాం." అంటూ నవ్వింది సుధ.

రవినీ, కవితనీ యింటిదగ్గర దించేసి వెళ్లిపోయింది సుధ.

(ఇంకా వుంది)




ఖాళీ ట్యూబ్ ఆఫరు 31డిసెంబరు 81వరకు పొడిగించబడినది. వివరములకు మీ డీలరును అడగండి.



పొదుపు చేసికొనుటకు యిదే సమయం
రు. 1860 లను ప్రగతి రొఖపు సర్టిఫికేట్
నందు పెట్టుబడి పెట్టండి
120 నెలల తరువాత
రు. 5,000
మొత్తంగా
పొందండి

maa SB 179




సిండికేట్ బ్యాంక్
ప్రజల క్షేమాన్ని కోరే బ్యాంక్

మా బ్రాంచి ఆఫీసున కొకమారు రండి.
మేము సంతోషంతో మీకు సహాయం
చేయగలము




everest/80/SH/76

పాల్ నురుగల సైన్యం రావాలి! మురికిపై దాడిని చేయాలి!!



మురికి, జిడ్డు, మరకలపై పాల్ నురుగుల దాడి ప్రారంభం కానివ్వండి! పాల్ నురుగుల సైన్యాన్ని రంగంలోకి దిగనివ్వండి!! మురికి జిడ్డు మరకలతో ఇవి కలియబడడం చూడండి. వాటిని సమూలంగా నాశనంచేసి, తళతళలాడే స్వచ్ఛమైన తెల్లని బట్టలు మిగులుతాయి.



ఉత్పత్తిదారులు :
అల్ట్రా మరైన్ అండ్ పిగ్‌మెంట్సు లిమిటెడ్
రాణిపేట, తమిళనాడు

Sista's UPL-25A 81-Tel

"సారీ! నా భార్యకు కేన్సర్. ఆపరేషనుకి రెండువేల రూపాయలు కావాలి 'పి. ఎఫ్ లోను ఆల్‌రెడీ ఒకటి రన్నవుతోంది. అప్లై చేస్తే తిప్పి పంపేశారు. మీరు దయతలిస్తే..." "ఎందుకయ్యా అయ్యగార్ని అలా విసిగిస్తావ్? చెప్తే వినవ్వేం." అకౌంటెంటు అంటున్నాడు రావ్ ఉలిక్కిపడ్డాడు ఇవే మాటలు తను ఇరవైయ్యేళ్ళ కిందట అన్నాడు అకౌంటెంటు గారు చెప్తున్నారు ఒకలోను తీరకుండా ఇంకోటి ఇవ్వడానికి వీలు లేదట అయినా మూర్తి మొత్తం సర్వీసు రెండు మూడేళ్ళే బేలన్సు పెద్దగా ఏమీ లేదట వున్న బేలన్సు కాస్త కొద్ది నెలల కిందటే తీసేసుకున్నాడట. మళ్ళీ లోను రావ్ 'నే చూస్తాను' అని ముక సరిగా చెప్పి యిద్దర్నీ పంపేశాడు. రావ్ మనసు మనసులో లేదు గతమంతా ఒక్కసారి గుర్తొచ్చింది.

అవి తను కొత్తగా జీవితంలో ప్రవేశించిన రోజులు కొత్తగా ఉద్యోగంలో చేరిన రోజులు కూడా మద్రాసులో ఓ చిన్న కంపెనీలో ఓ చిన్న వుద్యోగం. అప్పుడే రాధతో పెళ్ళి అయింది. రాధ, తను సుమారు ఓ ఏడాది పాటు స్వర్గం చూశారు ప్రేమ వివాహం కనుక అయినవాళ్ళందరికీ దూరమయ్యారు. మద్రాసు సబర్బులో ఓ చిన్న యిల్లు అద్దెకు తీసుకుని రాధని తెచ్చుకున్నాడు. ఇంటద్దె కొంచెం ఎక్కువే జీతం బొటాబొటీ సరిపోతూంది. అయినా సరిపెట్టుకునేవారు. ఇల్లు అప్‌స్టెయిర్ పోర్షను. వీకెండ్స్‌లో మద్రాసు పరిసరాలన్నీ చుట్టేసేవారు. ప్రతి వారం ఎక్కడికో అక్కడికి వెళ్ళి, రాధకి మద్రాసంతా చూపించాడు.

ఒకసారి బహారీస్‌లో ఐస్‌క్రీమ్ తిన్నారు. సరదాగా పేరిస్ దగ్గర చైనా బజార్ చూసి నేషనల్ లాడ్జిలో తెలుగు భోజనం తిన్నారు. హైకోర్టు బిల్డింగులో టవర్ చివరి వరకూ ఎక్కలేక రాధ అవస్థపడి పోయింది. 'అబ్బా నేనెక్కలేను బాబూ' అని మెట్ల మీద కూర్చుండి పోయింది నేరోవే అయినా రాధని కొన్ని క్షణాలు తనెత్తుకుని నడిచాడు. 'అబ్బా వదలండి వెనకాల ఎవరో వస్తున్నారు' అంది రాధ. మరోసారి మెరీనాలో బీచ్ షికార్లు. రాధ చీకుచ్చెళ్ళు మీదికి దోపుకుని ఆ కెరటాల్లో లేడిలా పరిగెత్తింది. వేరుశనగపప్పు కొనుక్కుని తిన్నారు. రాధ అక్కడ గవ్వలు, శంఖాలు అవీ

అవసరం

— పి.యస్.యస్.శాస్త్రి



ఏరింది. 'తమిళుల కెంత భక్తండీ. అదు గడుగునా గణేశ్, మురుగన్ విగ్రహాలు, గుళ్ళూనూ' అంది రాధ. 'మనం వీళ్ళను చూసి చాలా నేర్చుకోవాలి రాధా' అనేవాడు. ఎలక్షన్ టైమేమో మెరీనా బీచ్ ఒడ్డున పెద్ద పెద్ద పండాల్స్‌లో కాంగ్రెసు, డి. ఎమ్. కె. మొదలైనవాళ్ళ పొలిటికల్ మీటింగ్స్ జరిగేవి వాళ్ళు స్వచ్ఛమైన టమిల్‌లో రాష్ట్ర భక్తిని ప్రబోధించే వారేమో. ఒక్క ముక్క కూడా ఇతరులకి అంటే టమిల్ రానివాళ్ళకి అర్థమయ్యేది కాదు. సెఫైర్‌లో ఇంగ్లీషు సినిమా చూశారు. ఇంకోసారి శివాజీగణేశన్ తమిళ సినిమా చూశారు. అందులో శివాజీ గుక్క తిప్పుకో కుండా పావుగంటసేపు డైలాగులు చెప్పడం చూసి ఆశ్చర్యపడ్డారు.

* * *

పున్నమి రాత్రుళ్ళలో డాబా మీద పడు కొని కబుర్లు చెప్పుకునేవారు. పన్నెండు ఒంటిగంటవరకూ కబుర్లు అలా సాగిపోయేవి. పువ్వుల సౌరభాలతో రాధ కరిగిపోయేది. ఉదయం ఆఫీసుకి వెళ్ళేముందు కొత్త వీక్లీలు, మంత్లీలు కొని రాధ కిచ్చి మరీవెళ్ళే వాడు. రాధ కవే కాలక్షేపం. అందులోని మంచి మంచి సీరియల్సు కథలూ అవి రాధ కట్ చేసేది అవన్నీ బైండ్సు చేయించాడు. ఇప్పటికీ అవన్నీ అలాగే ఉన్నాయి చెక్కు చెదరకుండా.


ఒక వారం మహాబలిపురం వెళ్ళారు బస్సులో. అక్కడ పాండవుల రథాలు, ఏనుగులు, శిల్పాలు తనివితీరా చూశారు. లైట్‌హౌస్ ఎక్కారు ప్రతి శిల్పం దగ్గరా రాధ ఫొటోలు తీశాడు తాను. రాధకి మహా బలిపురం వింతగానో నచ్చింది. అక్కడే షోరు టెంపుల్ పాటి గోడలపైన తనూ రాధా కలిసి ఫొటో తీయించుకున్నారు. అవన్నీ ఇంకా పదిలంగా ఆల్బమ్‌లో అలానే ఉన్నాయి. తన మనసులో లాగే రాధ వాటిలో సజీవంగా కోమలంగా పువ్వులా ఉంది. అక్కడ శంఖాలు. పూసల బేగ్గు, హారం అవీ కొన్నారు. [illegible] అని మళ్ళీ బస్సెక్కారు. రాజులు పోయినా రాజ్యాలు నశించినా శిల్ప సంపద మిగిలిపోయింది. కవిగారి పాట 'మహా బలిపురం, మహాబలిపురం ... పల్లవరాజు'' గుర్తు కొస్తుంది అవి చూస్తుంటే. అక్కడే షాజహాన్ గొప్పవాడనీ తనూ, వట్టి పిచ్చివాడనీ రాధ వాదించుకున్నారు. 'తప్పు రాధా! ఆ చక్రవర్తి ప్రేమని అంత తక్కువగా అంచనా వేయకు. ప్రేమలో ఆయన భగవంతుణ్ని చూశారు అది నిర్మలమైన ప్రేమ. గాడ్ ఈజ్ లవ్ అంటారు. కొందరికి సంగీతం, కొందరికి భక్తి, మరికొందరికి ఆటలు ఇలా ఎవరి ప్రవృత్తిని బట్టి వారి వారికి ఇష్టంగా ఉంటుంది. ఆయన ముంతాజ్‌లో భగవంతుణ్ణి అదే అల్లాని చూశాడు' అన్నాడు తను ఆవేశంగా.

కొత్త సంసారం కనుక రాధ వచ్చీరాని వంటతో సర్దుకునేవారు. ఓసారి ఉప్పెక్కువ వేసేది. మరోసారి కారం, ఇంకోసారి చప్పిడి, అయినా అలాగే తినేసేవారు. ఒకసారి శుచిగా స్నానం అదీచేసి ఏమీ తినకుండా మైలాపూర్ లోని కపాలీశ్వర కోయిల్‌కి, ట్రిప్లికేనులోని పార్థసారథి కోయిల్‌కి తయారయ్యి వెళ్ళారు. రాధ ఎర్ర పట్టుచీరె జాకెట్టులో దేవతలా ఉంది ఆవాళ తరువాత అదే డ్రస్సులో ఇంటి డాబా మీద ఫొటో తీశాడు తను. 'దేముణ్ణి ఏంకోరు కున్నావు రాధా' అంటే 'మీ చేతుల మీదుగా వెళి పోతే చాలు' అంది. 'అదేమిటి అప్పుడే వెళి పోవడం అంటున్నావు, ఇంకా మన జీవితాలు మొదలులోనే ఉన్నాయి' అన్నాడు తను రాధని హత్తుకుంటూ. ఆఫీసులో ఓ ఫ్రెండు కాంప్లిమెంటరీలు ఇస్తే క్రికెట్ టెస్టు మేచికి వెళ్ళారు. రాధకి ఆ స్కోరు, వివరాలు అవేమీ అర్థం కాలేదు. ఊరికే జనం మాట్లకు గోల, గగ్గోలు అరవడంతో తెగ బాధపడి పోయేది రాధ తరచూ ఇంటాయన వచ్చి అడిగేవాడు 'ఏమ్మా రాధమ్మాళ్! నిండా సౌఖ్యంగా ఉండాదా?' అని వచ్చీరాని తెలుగులో.

* * *


సమ్మరులో నీళ్ళు పైకి వచ్చేవి కావు. రాధ కింద నూతిలోంచి తోడి అవస్థపడి మీదకు తెచ్చేది అప్పుడే సూర్య గ్రహణం వచ్చింది. రాధ ఎర్లీ మంత్సులో ఉండడంవల్ల కదలకుండా పడుకుంది ఆ గ్రహణం విడిచేవరకూ. నీళ్ళు తెస్తూ తెస్తూ అప్పుడే

నెరుస్తున్న వెంట్రుకల సమస్యకు
శాశ్వత పరిష్కారం.
సూపర్
వాస్మాల్ 33



కేవలం 3 రోజులలో తెల్ల వెంట్రుకలను పూర్తిగా,
సహజంగా నల్లగా మార్చివేస్తుంది.
కలపడంలాంటి బెడదలు లేవు.
మీ వెంట్రుకల రంగును మార్చుకోడానికి ఒక
అద్భుతమైన మార్గం—సూపర్ వాస్మాల్ 33!
శ్రీప్రు-చర్యతో కూడిన సూపర్ వాస్మాల్ 33తో
మీ వెంట్రుకలకు మళ్లీ నిగనిగలాడే నలుపునివ్వండి
హైజీనిక్ రిసెర్చ్
ఇన్‌స్టిట్యూట్
పో. ఒ. బాక్స్ 1192
బొంబాయి 400 001
national-156-A Tel.

పళ్ల డాక్టరు చెబుతున్నారు
పళ్లు, చిగుళ్ల సక్రమ సంరక్షణకోసం
పళ్లను బ్రష్ చేసుకోవడం ఎంత ముఖ్యమో,
చిగుళ్లను మాలిష్ చేసుకోవడం కూడా అంతే ముఖ్యం
ఫోర్‌హాన్స్ డబుల్ యాక్షన్
టూత్‌బ్రష్ వాడండి
మీ పళ్లను శుభ్రపరచడంతోపాటు చిగుళ్లను మాలిష్
కూడా చేయడానికి ప్రత్యేకంగా రూపొందించబడింది



ఫోర్‌హాన్స్
టూత్ బ్రష్
ఇంటిల్లి పాది కోసం
అడల్ట్ (మీడియం మరియు సాఫ్ట్), జూనియర్, బేబీ.

అ వ స ర ం

మెట్ల మీద జారి పడిపోయింది అలా అబార్షన్ జరిగింది పాపం! ఇంటాయన వాళ్ల కుటుంబం రాధని కంటికి రెప్పలా కాపాడారు.

వైకుంఠ ఏకాదశికి బస్సులో తిరుపతి వెళ్లారు. మీదని చలి వణికించేసింది. చౌల్ట్రీలో ఓ రూము తీసుకుని గడిపారు. వెంకటేశ్వరుడు, అలివేలు మంగ, గోవిందరాజ స్వామి అందరి దర్శనాలు చకచకా పూర్తి చేశారు. అక్కడే వచ్చేస్తూంటే రాధ వాళ్ళ కుటుంబం అనుకోకుండా కనపడ్డారు. రాధ 'నాన్నా' అని పలకరించింది. కాని ఆయన చీదరించుకున్నారు. 'మామగారూ' అని తను పలకరించాడు. 'ఎవడ్రా నీకు మామ, నా కూతుర్ని నాకు కాకుండా చేసి' అన్నారాయన. అయినా తను బాధ పడలేదు. కాళ్లా వేళ్లా పడ్డ రాధని తీసేసి నిర్దాక్షిణ్యంగా వెళ్లి పోయినప్పుడు బాధపడ్డాడు తను. రాధ అమ్మగారూ, తమ్ముళ్లు విస్మయంగా చూస్తూ వుండిపోయారు. 'రాధా! బాధపడకు' అని తన అక్కున జేర్చుకున్నాడు. రాధ కళ్లల్లో కన్నీళ్లు తను చూడలేక పోయాడు. తను చలించిపోయాడు. వారం రోజుల వరకూ రాధ కోలుకోలేదు. 'పోనీలే రాధా! నాకు నువ్వు నీకూ నేనూ' అన్నాడు తను.

మూర్ మార్కెట్టంతా తిరిగి చిన్న చిన్న సామానులు ఎన్నో కొన్నారు. అడయార్‌లో మర్రిచెట్టు దగ్గర రాధకి పంజాబీ డ్రస్‌లో ఫోటో తీశాడు. దసరాలలో గాన సభలకి వెళ్లారు. బాలమురళి, ఎమ్. ఎస్. చిట్టిబాబు వీళ్ళందరి కర్నాటక సంగీత గానామృతం వినే భాగ్యం కలిగింది రాధ. రోజూ సాయంత్రం తను వెళ్లేసరికి జడ అల్లుకుంటూ 'కలగంటి కలగంటి కలువరేకుల వంటి' అంటూ పాడేది. తను వెనకగా వెళ్లి కళ్లు మూసి, ఆ కలువ కళ్లను ముద్దాడేవాడు. ఎగ్జిబిషన్‌లో జయింట్ వీల్ ఎక్కారు. రాధ కళ్లు తిరిగి తనను గట్టిగా వాటేసుకుంది. ఒకసారి మింట్ దగ్గర తెలుగు సినిమాకి వెళ్లారు. అప్పుడు తెలిసిన సినీ యాక్టర్లు ఇద్దరు ముగ్గురు అదే సినిమాకు వచ్చారు. అలా ప్రతి రోజూ ప్రతి వారం ఆనందంగా పండగలా గడిచిపోయేవి.

* * *

అలా మూడు పువ్వులు ఆరు కాయలుగా



లిమ్కాతో అనుక్షణం
సేదతీరును మరుక్షణం
లిమ్కా, అమెరికన్ నిమ్మ మరియు సిసిలియన్ నిమ్మపళ్ల పల్లని, జిల్లను రుచి, సువాసనల సంగమం, బాక్టీరియా రహిత పానీయం. మీ దాహం తీర్చడానికి దీనిలో 'ఐసోటానిక్' లవణాలున్నాయి. విటమిన్ సి కూడా. కాలరీలు కావాలనుకునేవారు ఇతర పానీయాలకు బదులు లిమ్కానే ఎంచుకుంటారు.
లిమ్కా, మీ ఇంటిల్లిపాదినీ రంజింపజేసి అన్ని వేళలా మీ సేదతీర్చే పానీయం—ఇంటా, బయటా కూడా.
ఈతకొట్టి పైకొచ్చాకా, ఇష్టంతో తాగేది లిమ్కా.
ఈత కొట్టాక సేదతీర్చే గుటక.
బాక్సింగ్ పిడుగు మెచ్చేది, లిమ్కా. వానికి నచ్చేది.
పోటీ తర్వాత సేదతీర్చే పానీయం.
సైకిలు తొక్కే సమయం, లిమ్కా పానం రసమయం.
తొక్కడం తర్వాత సేదతీర్చే పానీయం.
పిక్నిక్ సరదా కిలకిలలు, లిమ్కా నవ్వుల గలగలలు.
బయటకు వెళ్లినప్పుడు సేదతీర్చే పానీయం.
కేంటీన్ కబుర్ల సమయంలో, మెదులును లిమ్కా మదిలో!
కలాపాలా కబుర్లు చెప్పుకుంటూ తాగే పానీయం.
Limca
లిమ్కా
నిమ్మకాయ నీరులా మజా నివ్వగల పానీయం
RADEUS/PE/L-2-81

దీర్ఘవ్యాధులకు ఉత్తమ వైద్యం

దురభ్యాసములకు లోనై,
దాంపత్యసౌఖ్యంపొందలేనివారికి
హెర్నియా, చర్మవ్యాధులకు
పోష్టుద్వారా వరిబీజం(బుడ్డ)
ఇస్నోఫిలియా ఉబ్బసం (దమ్ము)
జీర్ణాశయ(గ్యాస్ట్రిక్)మూత్ర,స్త్రీల
వ్యాధులకు ఆపరేషన్ లేకుండా
చికిత్స చేయబడును. -రండి

డా॥ దేవర


3/1 బ్రాడీపేట, గుంటూరు. (A.P.)






"కర్కశంగా, గరుకుగా ఉండే
పళ్ళపొడులు మీ పళ్ళకు,
చిగుళ్ళకు
హానికలిగించవచ్చు..."

కోల్గేట్ టూత్ పౌడర్‌తో మీ చిగుళ్ళను, చెడుశ్వాసను కూడా అరికట్టండి. పళ్ళను కాపాడుకోండి.





కోల్గేట్ టూత్ పౌడర్ ఎంతో మెత్తగా ఉండే తెల్లని పౌడర్.
అది అతి మృదువుగా మీ చిగుళ్ళను తోముతుంది.
అంతేగాకుండా దానిలో ఉండే సున్నితమైన మెరుగునిచ్చే
పదార్థం మీ పళ్ళ మీది పాచిపొరలను తొలగిస్తుంది. మీ
పళ్ళను శుభ్రపరచి తెల్లగా చేస్తుంది. కోల్గేట్‌లోని పుష్కలమైన నురుగునిచ్చే చర్య పళ్ళ సందులలోనికి
చొచ్చుకుపోయి చెడు వాసనను దంతక్షయకారకములైన
సూక్ష్మ క్రిములను తొలగిస్తుంది.
మీ కుటుంబానికి కోల్గేట్ టూత్ పౌడర్‌తో అధునాతనమైన
తీరులో దంతరక్షణ సమకూర్చండి. దానియొక్క చల్లని,
పిప్పరమెంట్ రుచిని వారంతా మెచ్చుకుంటారు.

TP.G.30TL.

గమ్మత్తు?

సాకీ సినిమాల కెగబడి పోయిందని
మరో చషకం మధువు సేవించాడు
నిన్న కలలో ఒమర్ ఖయాం —
తెలిసికి కైపుకీ మధ్య
తిన్నని అవస్థయే నటు సుఖం!
గోరిలో డియర్ ఖయాం -
సారీ — నీ భాష్యం తగలడుతోంది
(పాపం, దాక్షారసంలో కల్తీ ఎరగవు
కాబోలు —)
కల్తీ దొంగ సారా ప్రియులు నీ-
అసంఖ్యాక శిష్యులు
కష్టపడి [గిలగిల్లాడి] చచ్చారు
మొన్న మొన్న ...


— కే ఎ స్వీ

అవసరం

సాగుతున్న తమ దాంపత్యాన్ని విధి చిన్నచూపు చూసింది రాధ చాలాసార్లు కడుపు నొప్పి అనేది. క్రమక్రమంగా నీరసించి పోయింది. దేహం పాలిపోయింది రెండు మూడుసార్లు డాక్టరు దగ్గరకు వెళ్ళారు డాక్టరు మందులు ఇచ్చారు. అవి వాడినా ఫలితం కనిపించలేదు. రాధ నొప్పి మరింత ఎక్కువయ్యింది. విడలేని తీవ్రత లేచేది కడుపు నొప్పితో గిలగిల్లాడి పోయేది ఒకటి రెండుసార్లు రక్తం బొట్లు బొట్లుగా నోటిలోంచి పడేది డాక్టరు ఏవేవో పరీక్షలు చేసి, ఎక్స్‌రేలు తీయించాడు ఆపరేషన్ చెయ్యాలన్నాడు ఆపరేషన్‌కి వెయ్యి రూపాయలు అవుతాయన్నాడు వెయ్యి రూపాయలు తనకెక్కడివి? చిన్న ఉద్యోగం. ఉన్న కాస్త కూస్తా ఫీకేండ్స్‌లో ఖర్చు చేసేవారు రాధ వంటిమీద కూడా ఏమీ బంగారం లేదు. తను పరిగ్గా ఈశ్వర మూర్తి ఉడిగి ఎక్కే ఆఫీసులో అడిగాడు. అప్పు పుట్టలేదు. ఉన్న కొద్దిపాటి స్నేహితులు కూడా ఏమీ చెయ్యలేకపోయారు. వెయ్యిరూపాయల కోసం తను అడగని స్నేహితుడు లేడు. తిరగని చోటు లేదు దేశం కాని దేశం అయినా సంపాదించలేక పోయాడు. అయిన వాళ్ళని అడగడానికి అభిమానం అడ్డు వచ్చింది. రాధకి క్రమక్రమంగా ఉధృతం అయ్యింది. దగ్గు, నొప్పి ఆయాసం, రక్తం కక్కుకోవటం. మధురంగా గడిచిన రాత్రులు పీడకలల్లా

రెక్సోనా మీ చర్మాన్ని సంరక్షిస్తుంది...





మృదువుగా మెరిసేలా ఉంచుతుంది

రెక్సోనాలో ఉంది సహజసిద్ధమైన
నాలుగు నూనెల సమ్మేళనం—


హపుషా (దేవదారు జాతి),
లవంగ పట్ట, లవంగ, సరళం.
రెక్సోనాతో స్నానం చెయ్యండి—
అది మీ చర్మాన్ని మృదువుగా
మెరిసేలా ఉంచుతుంది. మీరెంతో
ఇష్టపడే పరిమళాన్ని చర్మంపై
నిలిపి గుబాళింపజేసే రెక్సోనా
మీ చర్మ సంరక్షణకోసం
సహజమైన సాధనం.



రెక్సోనా మీ చర్మ సౌందర్యం కోసం

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్–RX. 78-2315 TL



పరిణమించాయి. రాత్రుళ్లంతా జాగారం. పగలు ఆఫీసు చివరి రోజుల్లో పగలు కూడా రాధకోసం ఆఫీసుకి శెలవు పెట్టాడు. ఎక్కువ లీవ్ లేకపోవడంవల్ల లాస్ ఆఫ్ పేగా పెట్టవలసి వచ్చింది డబ్బు సమకూరేవరకూ ఆ మాత్రలే తినిపించాడు. ఎంత త్వరగా ఆపరేషన్ చేస్తే అంత మంచిదని డాక్టర్ చెప్పాడు.

ఆ రోజు రాత్రి మళ్ళీ రాధకి ఉప్పెనలా నొప్పి వచ్చింది. మళ్ళీ రక్తం కక్కుకుంది. తను రక్తం తుడిచి రాధని తన చేతుల్లోకి తీసుకున్నాడు "ఏమండీ! మీరు నన్నెంతో ఆదరించారు. కాని మిమ్మల్ని నేను సుఖ పెట్ట లేకపోయాను. నే పోయాక మీరు మళ్ళీ పెళ్ళి చేసుకోండి. నే వింక వెళ్ళిపోతున్నానండీ. ఇవి నా చివరి ఘడియలు" అంది రాధ.

"లేదు రాధా లేదు. రేపెలాగయినా డబ్బు సంపాదిస్తాను – ఆఫీసులో ఒక స్నేహితుడు గట్టిగా ప్రయత్నిస్తున్నాడు. రేపే ఆపరేషనుకి వెడదాం" అన్నాడు తను కాని ఆ అవసరం లేకపోయింది. రాధకి వెంటనే నొప్పి ఆ వెనుక రక్తం వచ్చాయి. తన చేతుల్లోనే పోయింది రాధ. తనువు చాలించింది. 'రాధా, రాధా' అని గుండెలు పగిలేలా ఏడ్చాడు తను. ఇంటివారు కూడా వింతో విచారించారు. 'నేను అశక్తుణ్ణి రాధా అవసరానికి డబ్బు తేలేక నిన్ను బ్రతి కించుకోలేక పోయాను' అని గుండెలవిసేలా ఏడ్చాడు తను. కాని తన రాధ తిరిగి రాలేదు.

రాధ లేని మద్రాసులో తను ఉండలేక

అ వ స ర ం

పోయాడు. ఇద్దరూ సంతోషంగా మద్రాసులో అడుగు పెట్టారు కాని రాధని బూడిద చేసి ఒక్కడూ శూన్యంగా రైలెక్కాడు. రైలు వేగంగా పరిగెడుతుంటే మద్రాసు లోని హైకోర్టు బిల్డింగు, మూర్ మార్కెట్టు, సైనాబజారు, మెరీనా, పార్థసారధి, కపిలేశ్వర కోవెలలు, మహాబలిపురం, తిరుపతి అన్నీ సినిమా రీళ్ళలా కళ్ళకు కట్టాయి...

రావ్ వర్తమానంలోకి వచ్చాడు. అతని కళ్ళు అశ్రువులు వర్షిస్తున్నాయి. కర్చీఫ్‌తో మొహం తుడుచుకున్నాడు. రాధ స్మృత్యంజ లిగా తను మళ్ళీ పెళ్ళి చేసుకోలేదు. గొప్ప చెప్పుకోవడం కాదు. రాధ లేని జీవితం శూన్యం. రాధ పోవడం తోటే తన వాళ్ళు మళ్ళీ తన దగ్గర చేరారు తను కూడా వాళ్ళ తప్పుల్ని క్షమించాడు. కష్టపడి పైకొచ్చాడు. ఆఫీసరయ్యాడు ఈనాడు బేంకులో తన దగ్గర కొన్ని వేలున్నాయి. కాని లేనిది రాధ మాత్రమే. ఈ ఇన్ని వేలూ తన రాధని మళ్ళీ తీసుకురాలేవు తల్లిదండ్రులు పోరారు తనని మళ్ళీ పెళ్ళి చేసుకోమని. కాని తను వాళ్ళ మాటలు లెక్కచెయ్యలేదు. అందరూ తనని పిచ్చివాడన్నారు. అపర శ్రీరామ చంద్రుడన్నారు. ఇంట్లో ఒక రూము రాధకి కేటాయించాడు. అందులో రాధ కట్టుకున్న బట్టలు, పట్టుచీర అవీ వున్నాయి. గోడకి రాధ పటం. మద్రాసు ఫొటోల ఆల్బమ్. రాధ పటానికి గంధపు పువ్వుల దండ. రాధ నవ్వుతూ తనని రోజూ ఆ పటంలోంచి పలక రిస్తుంది. ప్రేమంటే రాధదే తను షాజహాను కాదు. రాధకోసం పెద్ద మందిరాలు కట్టించ లేదు. ఏదో ఉడతా భక్తిగా లోకల్ హాస్పటల్లో ఓ బెడ్‌కి డొనేట్ చేశాడు. రాధలాంటి తన లాంటి అభాగ్యులకి పనికొస్తుందని ... ...

రావ్ మళ్ళీ వర్తమానంలోకి వచ్చాడు. వళ్ళంతా చెమట పట్టింది. నో మూర్తికి తనలా కాకూడదు రావ్ బెల్లు నొక్కాడు. మెసెంజరు వచ్చాడు మూర్తిని పిలవమన్నాడు మూర్తి వచ్చాడు. "మిస్టర్ మూర్తీ, మీ రిందాకా చెప్పినవి విన్నాను మీబాధ నర్థం చేసుకున్నాను ఆఫీసులో లోన్ లాభంలేదని ఎకౌంటెంటుగారు చెప్పారు. ఫర్వాలేదు. నే నిస్తాను. ఈ చెక్ తీసుకోండి రెండు వేలకి. ఇంకా కావాలంటే అడగండి. నెమ్మదిగా ఇద్దరుగానిలెండి డబ్బు గురించి వర్రీ కాకండి. మరేమీ భయపడకండి. షి విల్ బి ఆల్ రైట్." "సార్. సార్. మీరు నిజంగా దేముడు సార్." "నోనో. మనిషినిదేముడితో పోల్చకండి. ఏదో నాకు కలిగింది. మీకు కావలసినంత లీవ్ తీసుకోండి. వెళ్లండి. వెంటనే మీ భార్యకి కావలసినవి చూడండి." మూర్తి వెళ్ళాక రావ్ తృప్తిగా నిట్టూర్చాడు.

* * *

ఆ రోజు మూర్తి వాళ్లింట్లో డిన్నర్ ఏర్పాటు చేశాడు రావ్ సహాయానికి కృతజ్ఞ తగా. "శారదా! ఈయనే రావ్ గారు. మా బాస్. నీకు ఆపరేషన్‌కి సహాయం చేసిన దేవుడు." "ఏమ్మా! కులాసానా" అన్నాడు రావ్. శారద కృతజ్ఞతా పూర్వకంగా నమస్క రించింది. ముగ్గురూ సంతోషంగా గడిపారు. ఆ దంపతులు రావ్ సహాయాన్ని మరీ మరీ గుర్తు చేశారు రావ్ చాలా ఇబ్బంది ఫీలయ్యాడు. రాధ మీదనించి రావ్‌ని ఆశీర్వ దిస్తున్నట్టనిపించింది.

ప్ర జా హ క్కు

ప్రజాహక్కు
చట్టాల గుబురులో దాగుంటే
పాలకుడి కిక్కు
రాకెట్‌లా దూసుకుపోతోంది.

— బి. ఎస్. ఎస్. కుమారి


తల్లి పిల్లకి అందించేది...
SUNLIGHT
Soap
सनलाइट साबुन
అపరిమితమైన మెరుపు
ఉతుకులోని రహస్యం
ప్రత్యేకమైన శక్తిగల
సన్‌లైట్ ఉతుకు
రోజూ ఉతికే బట్టలకోసం, ఎంతకీ వదలని మురికిని సహితం వదిలించే దిట్టమైన సబ్బొకటి కావాలి. కాని అది బట్టల్ని పాడుచేయకూడదు, చింపకూడదు. అదే మరి సన్‌లైట్. తరతరాలనుంచీ స్త్రీలకు తెలుసు—సన్‌లైట్‌లోని ప్రత్యేకమైన ఉతికే శక్తిపైన నిక్షేపంగా ఆధారపడవచ్చని. దాంతో శుభ్రానికి శుభ్రం, సూర్యకాంతిలాంటి మెరుపు. మరోమాట—సన్‌లైట్, బట్టల్ని, వాటిని ఉతికే చేతుల్ని మృదువుగా ఉంచేలాగ చూసుకుంటుంది. మీ కుటుంబానికి అన్నిటి కన్న మెరుగైన దానినే యివ్వాలి మరి. అదే సన్‌లైట్.
సన్‌లైట్ ఏళ్ళతరబడి లక్షలాది స్త్రీలు నమ్ముతూ వస్తున్నది
హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి.
లింటాస్—SUN.1-203 TL

హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

దోమల పీడ:

ఒక సంస్కృత కవి మశకాన్ని [దోమను] మాధవునితో పోల్చాడు. మశకం చక్రభ్రమణం చేస్తుంది. చెవుల్ని కొరుకుతుంది. మాధవుడు చక్రాన్ని త్రిప్పుతాడు. కుదృష్టులు— చెడు దృష్టిగలవారు మాధవుని చెంత చేరరు, దూరంగా ఉంచుతారు అతణ్ణి. మశకాన్నికూడా క్రీగంటితో దూరంగా ఉంచుతారు, దగ్గరకు రానీయరు. మాధవుడు— సబ్రహ్మ శ్రోత్రియంలో శ్రుతులకు చివరిదైన వేదాంతంలో విహరిస్తుంటాడు. మశకం శ్రోత్రాంతంలో చెవి చివర ఆడుతూ గానం వినిపిస్తుంది. అందువల్ల మశకమూ నిస్సందేహంగా మాధవుడే అయిఉన్నాడు పాపం! దాని బాధ పడలేక, ఈ విధంగానైనా మాధవునికి సిగ్గు వచ్చి తనను రక్షిస్తాడేమోనని. కాని జంట నగరాల దోమల్ని మాధవుడు కాదుకదా, త్రివిక్రమార్తులు వచ్చినా పారద్రోలజాలరని నా విశ్వాసం. "నాయనా దోమలు, మురుగు కాల్వలు, మురికి పేటలు ఎక్కువ ఉన్న నగరం ఏదయ్యో చెప్పవోయ్?" అన్నాడు తండ్రి కుమారుణ్ని. "ఎంత సులభమైన ప్రశ్న అడిగావు నాన్నా! మన హైదరాబాదే కదా!" అన్నాడు కుమారుడు. తెలుగు వారికి ఆధునిక రాజధాని నగరంకు పరిశుభ్రత విషయంలో ఉన్నంత అశ్రద్ధ మరే రాష్ట్రంలోను కనిపించదు. మనవారు ఇండ్లు సరిగా పెట్టుకోరు, ఊళ్లు సరిగా పెట్టుకోరు, రోడ్లు సరిగా పెట్టుకోరు, పార్కులు సరిగా పెట్టుకోరు. బర్కత్‌పురా, ముషీరాబాద్ పార్కులు చూడండి. పెంట కుప్పలకు ఆవాసమవుతున్నాయి. చాలా శ్రీమంతులున్న ఆదర్శనగర్ ప్రాంతంలో చూడండి. ఇళ్ళు కడిగిన నీరు వీధుల్లో పారడానికి వాహకంగా లోపలనే ఉంటాయి. కాల్వ కడిగిన నీరు నదులున్న మేరకుంచి రెండు మూడు వీధుల్లో పారుతుంది. మురికి పేటల సంగతి చెప్పక్కరలేదు. పబ్లిక్ మరుగుదొడ్డిని ఆనుకొనే ఇండ్లు. మరి దోమలు పుట్టకపోతాయా? మునిసిపాలిటీలకు కార్పొరేషన్లకు కావలసింది అధికారం, అవకాశమున్నంత ప్రచారం. జనాబ్ పోస్టాఫీసు ప్రక్కన, శాంతి, వెంకటేశ్వర థియేటర్ల దగ్గర, ఎక్కడ పొడుగాటి గోడ కనిపిస్తే అక్కడ మూత్రం పోసిన ముక్కు పుటాలు మూసుకుపోతాయిగా, జనంలో పౌర బాధ్యతా భావం ఏమన్నా ఉందా? కార్పొరేషన్ అధికారులలో సమాచారం ఏమైనా ఉందా? ఇదేమి వైపరీత్యమో గాని తెలుగు వానికి మాత్రం పిండాలు అదుపులో ఉండవు. సుందర ప్రదేశాన్ని చూస్తే వెంటనే మూత్రంతో ప్రోక్షించాల్సిందే. ద్వితీయ ప్రపంచ తెలుగు మహాసభకు మలేషియాకు వచ్చిన తెలుగు పెద్దలు పలువురు పెనాంగ్‌లో శయ్యాన ఉన్న మందిరం ఎదుట పచ్చికబయలు చూచి సంతోషం పట్టలేక బడి పిల్లలలా ఒకరి వెనుక ఒకరు మూత్రించారు. మరి దోమలు ఎలా చస్తాయి? అధికారుల పథకాలకు పౌరులు తమ విధినిర్వహణను తోడు చేసినప్పుడే ఏ పనైనా ఫలవంతమవుతుంది. దోమల సంహారం, మురికి పేటల పరిశుభ్రతా అంతే!

ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి సూచన:


1981వ సంవత్సరం ఉపాధ్యాయులకిచ్చే జాతీయ అవార్డులు రాష్ట్రం నుంచి ఆరుగురికి లభించాయి. అవార్డులు పొందిన ఉపాధ్యాయులు శ్రీయుతులు పి. కె. సీతయ్య, డి. నరసింగం, ఎం. వాసుదేవులు, కె. వి. సుబ్బారావు, హుస్సేన్ ఖాన్. ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య సెప్టెంబరు 5న స్టాన్లీ గరల్స్ హైస్కూలులో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొంటూ ఉపాధ్యాయులు బాధ్యతతో వ్యవహరిస్తే సమాజం బాగుపడుతుందని, డాక్టర్లు రోగులకు ఎంత శ్రద్ధగా చికిత్స చేస్తారో, ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను అంతగా తీర్చిదిద్దాలని ఉద్బోధించారు. ప్రభుత్వం ఏటా విద్య కోసం ఎక్కువ నిధులు కేటాయిస్తున్నదని, ఉపాధ్యాయుల గృహ వసతి, జీతాలు పెంచడం వంటి విషయాలలో శ్రద్ధ చూపుతున్నదని ఆయన అన్నారు. సంస్కృతాన్ని పాఠశాలల్లో బోధించడం మంచిదని ఆయన అన్నారు. పదవతరగతి, ఇంటర్‌మీడియట్‌లలోను, బి.ఎ., బి.కాం., బి.ఎస్‌సి.లలోను అత్యధికమైన మార్కులు సంపాదించిన వారికి ఏటా ముఖ్యమంత్రి షీల్డు ఇస్తామని ఆయన ప్రకటించారు. ఈ సంవత్సరం రాష్ట్రంలో పదవతరగతిలో ఎక్కువ మార్కులతో ప్రథముడుగా వచ్చిన శ్రీ బి. శ్రీధర్‌కు బంగారు పతకం, ద్వితీయుడుగా వచ్చిన శ్రీ శ్రీనివాస చక్రవర్తికి వెండి పతకం శ్రీ అంజయ్య బహూకరించారు. సభకు అధ్యక్షత వహించిన విద్యామంత్రి శ్రీ భవనం వెంకటరామిరెడ్డి ప్రసంగిస్తూ ఉపాధ్యాయులు తమ విధులను సక్రమంగా నిర్వహించకపోతే జాతికి అపార నష్టమని అన్నారు.

కొత్త పోలీసు కమిషనర్ శ్రీ పొన్నయ్య:

రాష్ట్ర పోలీసు శాఖలో హఠాత్తుగా మార్పులు జరిగాయి. నగర పోలీసు కమిషనర్ శ్రీ పి. జి. నల్వాలా డి. జి. పి. కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ ఇన్‌ఛార్జిగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో అడిషనల్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు శ్రీ టి. పొన్నయ్య పోలీసు కమిషనర్ అయ్యారు. శ్రీ పొన్నయ్య 1958 నుంచి రాష్ట్ర పోలీసు శాఖలో పని చేస్తున్నారు. వివిధ పదవులలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పని చేశారు. ఈయన వయస్సు 50 సంవత్సరాలు. "ఆధునిక భారతదేశంలో మతాలు" అనే విషయంపై డాక్టరేటు పట్టాకు అధ్యయనం చేస్తున్నారు. పోలీసు శాఖలో శ్రీయుతులు విజయ రామారావు, నారాయణరావు మున్నగు ఉన్నత విద్యావంతులు పలువురున్నారు.

ప్రత్యేక తపాలా బిళ్ళలు:

ఆమధ్య శ్రీ సాయిబాబా అనే మిత్రుడు "మీ వద్ద మానవల్లి రామకృష్ణకవిగారి ఫోటో ఉందా? ఆయన ప్రత్యేక తపాలా బిళ్ల విడుదలకై కేంద్రానికి ఫోటో కావాలి. ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు అడిగారు"— అన్నారు. రామకృష్ణకవిగారు పెక్కేళ్ళు ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు ఆనర్సు పరీక్ష



రైతులకేమో ఎక్కువ లాభం



మీకూ, నాకూ మరింత లాభం



మన రాష్ట్రంలో జీవ నదులున్నాయి సిరులు పండే భూములున్నాయి. కష్టించి పనిచేసే రైతుబిడ్డలున్నారు. వీటన్నిటినీ సమన్వయ పరచి ప్రభుత్వం వివిధ పథకాలు అమలు చేస్తోంది.

శ్రీమతి ఇందిరాగాంధి (ప్రధాన మంత్రి)

శ్రీ టి. అంజయ్య (ముఖ్యమంత్రి)

ఆయకట్టు ప్రాంతాల అభివృద్ధిని చేపట్టడంద్వారా వ్యవసాయం ఆధునికం చేయబడుతోంది. నాగార్జునసాగర్, కుడికాల్వ, నాగార్జునసాగర్ ఎడమకాల్వ, శ్రీరాం సాగర్, తుంగభద్ర సముదాయం — ఈ నాలుగు ఆయకట్టు ప్రాంతాలు అభివృద్ధి చేస్తున్నారు.

★ వంతులవారీగా నీటిని సరఫరా చేసే వరబంధి విధానం రైతుల ఆదరణ పొందుతోంది.

★ పొలాలకు కాల్వల ఏర్పాటు.

★ క్రమబద్ధంగా భూమిని అభివృద్ధి పర్చడం.

★ రైతులకు పరపతి సౌకర్యాల కల్పన.

★ సమగ్ర వ్యవసాయ విస్తరణ కార్యక్రమం.

పథకాలు అమలు జరిపేందుకు 1981-82 సం.లో రూ. 897 లక్షలు ఖర్చు చేస్తున్నాము. ఈనాడు అధికంగా ఆహారధాన్యాలు, వాణిజ్య పంటలు పండిస్తున్నాము.

రైతుల ఆనందం : మనకూ ఆనందమే

డైరెక్టరు, సమాచార, పౌర సంబంధశాఖ, హైదరాబాదు. DIPR. No. 25514/Advt/OI-3/81.

వెలువడినవి ! వెలువడినవి !!

ప్రసిద్ధ రచయిత్రి R. సంధ్యాదేవి మరో నవల

హరిచందనం ... రు. 15–00

మల్లాది వెంకట కృష్ణమూర్తి వెరైటీ నవల

బలికోరిన వజ్రాలు ... రు. 10–00

డీలక్స్ పబ్లికేషన్స్, ఏలూరు రోడ్, విజయవాడ-2.

Sangeetha
LIVE CASSETTES & RECORDS

ఈ నెల 'హిట్స్'

★ బాల మురళీకృష్ణ.
★ రాఘవేంద్రస్వామి తెలుగు పాటలు
★ పురందరదాస కీర్తనలు.
★ సిక్కిల్ సిస్టర్స్‌చే వేణునాదం.
★ ప్రపంచం సీతారామ్
★ కన్నడ హరికథ —కథకులు : కేశవదాస మరియు శ్రీమతి భద్రగిరి అచ్యుతదాస్

వీణ

★ పద్మశ్రీ
★ ఈమని శంకరశాస్త్రి.
★ గాయత్రి.
★ జలతరంగం —అనయంపట్టి ఎస్. దండపాణి.
★ పి.బి. శ్రీనివాస్ —గజల్స్

నకిలీల విషయమై జాగ్రత్త వహించండి. 'సంగీత' ట్రేడ్ మార్కుని చూసి ప్రధాన డీలర్సువద్ద కొనండి.

రిథం సెంటర్,
తాజ్‌మహల్ హోటల్ ఎదురు,
అబిడ్‌రోడ్, హైదరాబాద్.
ఫోన్ : 37257

కర్నాటక మ్యూజిక్ హౌస్,
రాష్ట్రపతి రోడ్,
సికింద్రాబాద్.
ఫోన్ : 74126

ఆశ

ఆశ ! అదే ! రెండక్షరాల పక్షి
వుంటుంది మన మనసునే
వెచ్చని గూడుగా వేసుకుని
మౌనంగానే పాడుతుంది మధురగీతాలో
గూడులోన పొదుగుతుంది కోరికలను
ఆ పక్షే ఎగిరిపోతే ?
గూడు వెల వెల పోతే ,?
అవుతాడు మనిషి జీవచ్ఛవం !

— పురాణం ప్రభాతలక్ష్మి

హైదరాబాద్ నోట్ బుక్

కులుగా ఉన్నారు. రాజమండ్రిలో పని చేశారు. గవర్నమెంటు హోరియంటల్ ట్రైనింగ్‌లో పనిచేశారు. వాటిలో కొన్నాళ్ళుగా పోటోలున్నాయి. రాజా తలచుకొంటే దెబ్బలకు కొదవా? అన్న సామెతగా, విశ్వవిద్యాలయం తలచుకుంటే ఆయన పోటో దొరకదా? ఎందుకు చెప్పవచ్చానంటే, తపాలా బిళ్లల పట్ల అధికారులవైఖరి ఎలాఉందో స్థాలీపులాక న్యాయంగా చూపడానికే. ఇతర రాష్ట్రాల వారు తమ రాష్ట్రంలోని ప్రతి రంగంలోని వారిని రాజకీయస్పర్థలు లేక జాబితా తయారు చేసి, ప్రత్యేక తపాలా బిళ్లల విడుదలకు ఒక్కుమ్మడిగా కృషి చేస్తారు. ముఖ్యంగా తమిళనాడులో ఆ వరవడుంది. రాజగోపాలాచారి గారు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు విద్యా సంఘానికి డాక్టర్ లక్ష్మణస్వామి మొదలియార్‌ను అధ్యక్షుడుగా వేస్తే పార్టీ వారు గోల పెట్టారు, జస్టిస్ పార్టీవాడిని వేశారేమని. ఏమన్నారా, విద్య పార్టీ విషయంకాదు. ఆయన గొప్ప విద్యావేత్త. ఆయనకన్నా గొప్పవాడిని రాష్ట్రంలో విద్యావేత్తను చూపండి— అని రాజగోపాలాచారిగారు విమర్శకుల నోళ్లు మూశారు. మన నాయకులకు అలాటిసమత, అవుదార్యం లేవు. కనుక తపాలా బిళ్లల విషయంలోను మనం వెనుకబడిఉన్నాము. రాష్ట్రప్రభుత్వం ప్రతి రంగంలోని ప్రముఖుల జాబితా సిద్ధపరచి వారి స్మారక ప్రత్యేక తపాలా బిళ్లల విడుదల కోసం అరమరికలు లేకుండా కృషి చేయాలి.

ఉపశ్రుతి :

మన మాజీ. రాష్ట్రపతుల పేరిట, ప్రధానుల పేరిట ఆయాదినాలు—కార్మిక దినమని, ఉపాధ్యాయ దినమని, బాలల దినమని —ఏర్పాటు చేశారు గదా? నీవు రాష్ట్రపతివైతే ఏమి చేస్తావు?— అని అడిగారు ఒక విద్యార్థిని. వెంటనే తడుముకోకుండా ''పాఠ్య పుస్తకాలు సరిగ్గా దొరకడంలేదు గనుక పాఠ్య పుస్తక దినం ఏర్పాటు చేస్తాను. ఆనాడు విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు ఉచితంగా పంచిపెడతాను'' అన్నాడు.

ప్రశ్నావళి!

కె.రామలక్ష్మి

కృష్ణవేణి – విజయవాడ

ఏమండీ! పాతసినీ కవిగారు అమ్మాయిల అందాన్ని ఆఖరుకి అరిసెల పాకంతో పోల్చారు. రాను రాను చెత్త కుండీలతో పోలుస్తారేమో ?

ఏమో చెప్పలేం — ఏ వాంప్‌నో పోల్చినా నాకు ఆశ్చర్యం లేదు! అమ్మాయి అరిసెల పాకం అందానికి తోడుగా ఏ ముసలి హీరో స్టెప్పులో వుంటాయి. వాటికే అశేషాంధ్ర ప్రజానీకం ఏకమై ఆనందం ప్రకటిస్తారు. అప్పుడు మీలా బాధపడే వాళ్లని చూసి వాళ్లు నవ్వుతారు కల్చర్ తెలియదని. అంచేత లోలోన బాధపడు కృష్ణవేణీ! అదొక్కటే— చీము నెత్తురూ వున్న ఆడవాళ్లి నాడు సినిమా కెళ్లి చేయగలిగినది.

రామలక్ష్మిగారూ, భగవద్గీత ద్వారా ఆ శ్రీకృష్ణుడు ఇచ్చిన సందేశం నాకంత బోధ పడడం లేదు.

గొట్టంతా వదిలి, క్లీన్ తీసుకో చిట్టితల్లీ! నీపని నువ్వుచెయ్యి. ఫలితానికి నువ్వుకాదుబాధ్యుడు —నీ రక్షణ నువ్వు చేసుకోడానికి ప్రయత్నించు. అది ధర్మమే. నిన్ను చంపవచ్చిన గోవునైనా నువ్వు నిర్భయంగా సంహరించు. గోవు కదా అని భూపం అంటే కుమ్మకుండా వూరుకుంటుందా! అంతే!!

బి. ఆర్ కె – రాయగడ

నవలల్లో రచయిత్రి నూటికి 90 శాతం స్త్రీలు, పురుషుడు లేనిదే బ్రతకలేరు. పురుషుల కోసమే స్త్రీలు పుట్టారు అని రాస్తారు నిజమేనా?

నిజమా? పాడా! స్త్రీ పురుషులు— ఎవరికి వారు సగం సగం. సంపూర్ణత్వానికి ఇద్దరు కావాలి. అంచేత ఎవరి కోసమూ ఎవరూ పుట్ట లేదు. ఒకరి కొకరి కోసం పుట్టారనుకోండి. ఆడదాన్ని హింసించకూడదు, ఇలా హింసించితే పాపం అని చిత్రమంతా ఎలా హింసించకూడదో హింసించి చూపినట్లుగానే ఈ నాడు నవలా రచనలో కూడా ఆడదెలా దిగజారి పోకూడదో దిగజార్చి చూపెట్టి— శుభం దగ్గర రెండు వాక్యాల్లో నీతిబోధ చేసేస్తున్నారు. ఇవన్నీ చదివి వూరుకోవాలి, అంత పట్టించుకునేదేం కాదు.

వై. పి. బి. – పెడేకల్

కుమారి శ్రీమతిగా మారుతుంది. మరి శ్రీమతి కుమారిగా మారే అవకాశం వుందా?

ఏముంది! పేరే కుమారి చేసుకుంటే సరి! అసలా ఈ శ్రీమతి, కుమారి, ఇవన్నీ దేనికి?! పేర్లలో ఆడా, మగా తేడా తెలియడానికి ఏ మిస్టరో, ఏ మిస్సో వాడడమే నాగరికం.

వాను, ప్రసాద్ – అండలూరు

ఈ మధ్య నవలలు కూడా సినిమాలలాగ ఫలానా తేదీ విడదలవుతాయని ప్రకటిస్తూ పోటా పోటీగా విడుదల చేస్తున్నారు. కామెంట్?

వ్యాపారానికి ప్రకటన అవసరం. చెప్పినమాట మీద నిలబడడం అవసరం.

కె. టి. ఎస్. ఎస్. – బంగారపేట

నా జీవితాన్ని అక్షయ పాత్రలోంచి, నా జీవితాన్నిసినిమాస్క్రిప్టులో నుంచి తీయాలనిపిస్తుంది. ప్రస్తుతం నేను నిరుద్యోగిని సన్యాసం చేయ మంటారు?

కలలు కట్టిపెట్టి వాస్తవంలోకి రండి ముందు. అక్షయ పాత్రలో ఏ ఉద్యోగం రాదు. ఉద్యోగ ప్రయత్నం చేయడమనే సినిమా కథ ప్రారంభించండి. ఉద్యోగంజీవితంలో స్థిరపడడం తరవాత మీ యిష్టం జీవితాన్ని కలగా బ్రతికేస్తారో, సినిమాస్క్రిప్టు సినిమా చేస్తారో—మీ కూడా నడిచే వాళ్ల కర్మ!!

వి. బి. ఆర్. – బెల్లూరు

దొంగతనాలు, దారుణాలు చేసినా దానికేదోబలీయమైన కారణం సృష్టించి హీరోని క్షమించేస్తారు. బలవంతాన పడుపు వృత్తిలోకి దింప బడిన ఆడదాన్ని క్షమించడం చూపించరేం?

ఆడదాని శీలం పెర్మనెంటుగా చెడిపోయినట్టు మగవాడి శీలం చెడదు. అంచేత అసహజంగా వుంటుందని— అలా చూపెట్టరు.

హుస్సేన్ – రామవరపాడు

లక్ష్మిగారూ, మొట్టమొదటి సారిగా భూమి మీద కాలు పెట్టిన వారెవరు ?

ఎవరైతేనేం గాక— మహా దృష్టపాదులు! అనిపించుకుంటున్నారు.

టి. వి. వి. – ఎమ్మిగనూరు

జీవితమే ప్రశ్నగా మారిన వారికి మీ జవాబు!

బ్రతికి చూపెట్టడమే.

అక్షౌహిణి అంటే ఎంత?

పెద్దబాలశిక్ష చూడండి.

సీక్, రఘు – అనంతపురం

ఈస్త్రీలను స్త్రీలే ఎగతాళి, విమర్శ చేస్తుంటే ఈరోజుల్లో పురుషులు అన్యాయం చేయడంలో ఆశ్చర్యం ఏముంది ?

ఇది మరీ బాగుంది. విమర్శించడం, వేళాకోళం చేయడం తప్పుకాదు. కాని అన్యాయం చేయడమే తప్పు.

చంద్రిక, సువర్ణ – ఉండి

మీరు ఇన్నాళ్ళ వ్యాసాలు రాసేవారు కదా ఇప్పుడు మీరు ప్రశ్నావళి తప్పితే యింకేం రాయడం లేదేం ?

పెద్దదాన్ని అయిపోడం లేదా ? రెండుచేతులా రాయలేకపోతున్నను. మళ్లీ యిదివరలో రాసిన కార్డులే వ్యాసాల్లాంటివి. ఆడది — పిల్లలు — మొగుడు — కొంపకు సంబంధించినవి రాయా లని ప్లాను చేస్తున్నాను.

యు. కె – పాకాల


ప్రశ్నావళి నిర్వహణకు మీకు ముడుతున్న పారితోషికం, అహా మనలో మన మాట.

మోహమాటం దేనికండీ— సగటుఆంధ్రులు అడిగే తొలి ప్రశ్న యిదే కద?!

బి. వి ఆర్ ఎస్ – అరసవల్లి

మీరు సూర్యకాంతంగారిని హీరోయిన్ చేసి మగజాతిని దుయ్యబట్టే సంచలనాత్మక చిత్రం నిర్మిస్తే చూడాలని వుంది.

ఒక్క మనిషి సరదా తీర్చడం కోసం— అంత ధైర్యం చెయ్యలేనయ్యా! క్షమించు.



ప్రఖ్యాతి చెందిన!


ఖటావ్ మిల్లు వారి

★ 100% పాలియస్టర్ చీరలు..
★ ఫుల్‌వాయిల్, ఆఫ్‌వాయిల్ చీరలు
★ షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★ డ్రస్ మెటీరియల్సు, 2x2 రూబియాలాన్సు
★ స్కూలు యూనిఫారంలు ... వగైరాలకు


విజయ షోరూమ్
ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్
గవర్నరుపేట, విజయవాడ - 2.

నరముల బలహీనత, గుప్త రోగములకు

ఉత్తమ చికిత్స!



పెండ్లికి ముందు, పెండ్లి తర్వాత సంప్రదించండి
r.Z.H. ROY (Govt Rdgd)
Dr. K. Kesava (Govt Regd)
ఆసియా క్లినిక్
ఆర్.టి.సి. క్రాస్‌రోడ్
వెంకటేశ్వర టాకీస్ ఎదుట,
హైదరాబాద్ - 500020.
కృష్ణాటాకీస్ వద్ద, కడప - 1.



1981-82లో
మీ అదృష్టం

ఒక పోస్టు కార్డుపై మీకు బాగా ఇష్టమైన పువ్వు పేరు వ్రాసి పంపితే నేను రాబోయే పన్నెండు నెలలలోను మీ ఉద్యోగం, ఆరోగ్యం, ఐశ్వర్యం, వివాహం, భార్య, పిల్లలు, ప్రేమ కలాపాలు, లాటరీ అన్నీ ఒడిదుడుకులను గురించి సంవత్సర ఫలం వ్రాసి రు. 2.25 లకు వి. పి. ద్వారా పంపుతాము. పోస్టేజి అదనం. దుష్టగ్రహ దోషం తొలగింపబడుతుంది. మీకు పూర్తి సంతృప్తి.

SRI KRISHNA JYOTISH, ASHRAM, (AP-2), JAGATJIT NAGAR-144802 (Pb.)



బులుసు
వేంకట
రమణయ్య

కష్టార్జితపు విలువ

పూర్వకాలంలో భోజ మహారాజు గొప్ప వదాన్యుడని పేరు పొందాడు. ఆయన పండితులనూ, కవులనూ గౌరవించి లెక్కలేని ధనాన్ని యిచ్చేవాడు. ఆయన అక్షర లక్షలిచ్చేవాడని కూడా ప్రసిద్ధి.

ఒకప్పుడు ఆయనను దర్శించి సత్కారాన్ని పొందుటకు ఒక గొప్ప కవి వచ్చాడు. అతని కవిత్వ పాండిత్యాలకు సంతోషించి ఆ ప్రభువాతనికి కొన్ని బంగారు నాణెములు ఇచ్చాడు. కాని, ఆ కవి వాటిని తీసుకోలేదు. "ఎందుకు తీసుకోలేదు ?" అని మహారాజు ప్రశ్నించాడు.

"ప్రభూ! నా మనవి చిత్తగించండి: మీరు మీ తాత, తండ్రుల నుండి వస్తూవున్న ధనాన్ని, రాజ్యంలో పన్నుల మూలంగా వస్తున్న ధనాన్నీ దానం చేస్తున్నారు. మీరు కష్టపడి సంపాదించిన ధనం కాదిది. కష్టపడి సంపాదించిన ధనానికి ఉన్న విలువ కష్టపడకుండా వచ్చిన ధనానికి ఉండదు. అట్టి విలువలేని ధనం నాకు అక్కరలేదు మీరు కష్టపడి సంపాదించినదేమైనా ఉంటే దానిని యిస్తే స్వీకరిస్తాను" అని అతడు అన్నాడు.

ఆ మాటలు విని భోజ మహారాజు ఒక్క క్షణం ఆలోచించాడు. "ఆ కవి చెప్పిన మాట నిజమే! తానింతవరకూ శ్రమపడి సంపాదించిన డబ్బు ఎవ్వరికీ ఇవ్వలేదు. శ్రమపడి చిల్లిగవ్వ అయినా సంపాదించలేదు అందువల్ల దానికి తాత్వికంగా విలువలేదు," అని ఆయన గ్రహించాడు. మర్నాడు రావలెనని ఆ కవితో చెప్పి పంపివేశాడు అతనిని.

భోజ మహారాజు మారువేషంలో సమ్మెట పట్టుకొని కాలుతున్న ఇనుమును సాగగొట్టే కూలిపని చేసి పదహారు రాగి నాణాలు సంపాదించాడు. మరునాడు తన దర్శనానికి వచ్చిన ఆ కవి చేతిలో వాటిని పెడుతూ "ఈ పైకం నా కష్టార్జితం. మీరు కోరిన విలువైన ధనం! దీనిని స్వీకరించండి" అని అన్నాడు. కవి చేతిలో పడిన ఆ రాగి నాణాలు బంగారు నాణాలయిపోయాయి! (అవి బంగారునాణాలు అయినా, కాకున్నా వాటికి బంగారు నాణాల విలువ వచ్చిందన్నమాట!)

మనం కష్టపడి సొమ్ము సంపాదించాలే గాని, ఇతరుల త్యాగానికి ఎదురు చూడకూడదు. కష్టార్జితం ఒక తృణమయినా పణంగా భావించాలి. ఇతరుల దయాధర్మ భిక్ష పణమయినా అది తృణంకిదనే లెక్కకు వస్తుంది.

(శ్రీ భగవాన్ సత్యసాయి ప్రసంగవశాత్తు బోధించిన కథ ఆధారంగా.) ★

మహామనీషి

పాంచ భౌతికంలో
బ్రతికినంతకాలం
తాను ప్రపంచాన్ని పరిశోధిస్తాడు
పంచభూతాల్లో కలిసిపోయాక
తనను ప్రపంచం పరిశోధిస్తుంది.
అందుకే మహామనీషి జీవితం
మరణంతో ప్రారంభం.

— యం. జ్ఞాన సుందర్రావ్



ఇప్పుడు 20 పై. తగ్గింపుతో అందుకోండి
ట్రిలో
ఇప్పటికే ఇతర వాటికన్న 25% తక్కువ ఖరీదైన నీలి డిటర్జెంట్ బిళ్ళ!
ట్రిలోతో వచ్చే నురుగు ఎక్కువ—గనక మీరు మరెన్నో బట్టల్ని ఉతికే వీలు. మరే యితర డిటర్జెంట్ బిళ్ళతో కన్న మరింత ఎక్కువగా!
ట్రిలో ఎంతో బాగా శుభ్ర పరుస్తుంది—బాగా మురికి పట్టిన మీ బట్టల్ని కూడా శుభ్రపరచగల శక్తిగలది యిది. దీంట్లోనే గల నీలి మందు మీ బట్టల్ని మరింత తెల్లగా, బాగా రూపొందిస్తుంది.
ట్రిలో మరెంతోకాలం మన్నుతుంది—ఇది ముద్దగా అయిపోదు. దీన్ని పూర్తిగా అరిగిపోయేదాకా వాడేవీలు.
అదనంగా నురుగు
అదనంగా శక్తి
అదనంగా పొదుపు
NEW Triple action
Trilo
BLUE DETERGENT WASHING TABLET
Extra lather • Extra power • Extra economy •
A Godrej Product
ఇప్పుడే కొని చూడండి—త్రివిధ చర్యగల ట్రిలో ఎంత ఎంతెంత మేలైనదో!
గోద్రెజ్
ఉత్పాదన
CHAITRA-G-146



సంతానము
గర్భాశయ వ్యాధులు
సుఖ ప్రసవము
సెక్స్ ఆంతరంగిక సమస్యలు
మొలలు, చర్మవ్యాధులకు
అనుభవ చికిత్స
పోస్టుద్వారా చికిత్సకలదు.

సరోజ నర్సింగ్ హోమ్

డా. ఎస్. సరోజినీదేవి - డా. వి. మధు
(సెక్సాలజిస్ట్)
శ్రీనివాసమహల్, గణపతిరావురోడ్, విజయవాడ-1
బ్రాంచి: జిన్నాటవర్, శీలంవారి వీధి, గుంటూరు-1

రిస్టువాచి

వెల రు. 12 మాత్రమే

17 జ్యూయల్స్ రిస్టువాచి, చెయిన్ సిస్టమ్‌తో 5 సం.లు గ్యారంటీతో రు. 12-లకే లభించును. పోస్టేజి ప్యాకింగ్ రు. 7—95 అదనం.

STEEL WATCH Co (R6)
P. O. Katri Sari (Gaya)

ఆంధ్రపత్రిక

దినపత్రిక చదవండి.

- సాహిత్య సేవకు
- సాహిత్య స్థాయికి
- తాజా వార్తలకు
- కొత్త శీర్షికలకు

చదవండి!

పవిత్ర రుద్రాక్ష

1 నుండి 14 ముఖములుగల పవిత్ర రుద్రాక్షలు, చందనం, తులసి, పసుపువచ్చ మరియు గులాబిరంగుల జపమాలలు, శిలాజిత్తు, గోరోచనం, దక్షిణావర్త శంఖము, అదృష్టమును కల్గించే శ్రేష్ఠమైన రాళ్ళు, లభించును. కోరినవారికి వరలపట్టి పంపబడును. హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి.

Shree Jagdamba Bhawan
(A.M.) SONEPAT.131001.

సౌండ్ అండ్ లైట్ ఇన్‌స్టిట్యూట్

నక్రేకల్, నల్లగొండ జిల్లా -508211 ఫోన్ : 80.

రేడియో, టి.వి., టేప్‌రికార్డర్, సినిమా ప్రొజెక్టర్, మైక్‌సెట్లు మొదలైన వాటి రిపేరింగ్ ఇంటివద్దనే నేర్చుకొనుటకు తగిన ఏర్పాట్లతో తెలుగు పోస్టల్ కోర్సులు గలవు. పూర్తి వివరములకు 50 పైసల పోస్టలు స్టాంపులు పంపాలి. రేడియో రిపేరర్స్, టెక్నికల్ స్టూడెంట్స్‌కు తగిన మాన్యువెల్స్, ఇన్‌ఫర్మేషన్స్, నోట్సు, పుస్తకాలు గలవు.


ట్రాన్సిస్టర్ రేడియోల పోస్టల్ కోచింగ్ తెలుగు నోట్సు రు. 45/-
కాని 15—8—81 వరకు ప్రత్యేక తగ్గింపుతో రు. 25/- లకే పంపబడును.

నెలకు రు. 1000 సంపాదించండి

ఎలక్ట్రిక్ గైడు రు. 10, రేడియో గైడు రు. 10, ఫొటోగ్రఫీ రు. 10, వివాహపు జీవితము 100 బొమ్మలతో రు. 10, మెడికల్ సెక్సు గైడు 88 బొమ్మలతో రు. 10, టైలరింగు & కట్టింగు రు. 10, 300 కుటీర పరిశ్రమల గైడు రు. 20, ట్రాన్సిస్టర్ రేడియో గైడు రు. 10, 350 ఎంబ్రాయిడరీ డిజైను. ప్రతిఒక్కటి పోస్టేజి రు. 1-50 అదనము.

International Book Co.,
ALIGARH-25.

లతకు పందిరే అందం.....
మహిళకు



ఆభరణములే అందం
22 c.t. బంగారు కవరింగ్ చేయబడినవి
PHONES: 235, RESI: 785.
nirmala
తయారుచేయువారు:
శ్రీ గోల్డు కవరింగ్ వర్క్స్ Regd.
P.B.No.35, ...

భారతీయ జ్ఞానపీఠ్ అవార్డు 1,00,000 రూపాయలు బహుమతి పొందిన నవల

చిత్రసుందరి

సుప్రసిద్ధ తమిళ రచయిత అఖిలన్ రచనకు అనువాదం మధురాంతకం రాజారాం

3.11.1981న విడుదల! వెల 30/రూ.

పలుభాషలలో ప్రకటించిన లక్షలాది ప్రతులు విక్రయమైన ఈ పెద్దనవల అందరికీ అందుబాటులో ఉండే నిమిత్తం - అక్టోబర్‌లోనే తమకాపీ రిజర్వు చేసుకొని 21 రూపాయలు M.O. పంపినవారికే విడుదల కాగానే పోస్టు ఖర్చులకు మాత్రం వి.పి.లో పంపిస్తాం.

అఖిలన్ తొలినుంచే మరో ఆణిముత్యం

మనస్విని

అనువాదం మధురాంతకం రాజారాం

స్నేహసౌరభాలను వెదజల్లే నవలా పారిజాతం, ప్రపంచ ప్రసిద్ధి పొందిన ప్రణయగాథలలో మరొక మణిపూస.
3.11.1981న విడుదల! వెల 7-50 పైసలు.
అక్టోబర్‌లోనే తమ కాపీ రిజర్వు చేసుకొని రూ.6/- M.O. పంపినవారికి పోస్టు ఖర్చుకు వి.పి.లో పంపి...

మాలతీ చందూర్

అల్లికలు కుట్లు

ఎన్నో కొత్త విషయాలను విశేషాలను, డిజైన్లను బొమ్మలను చేర్చి కూర్చి విస్తృత పరచిన అపురూపమైన ఈ పుస్తకం త్రివర్ణ ముఖచిత్రంతో 3-11-1981న విడుదల! వెల 30/రూ.
అక్టోబరులోనే తమ కాపీ రిజర్వు చేసుకొని 21/రూ. M.O. పంపినవారికి పోస్టు ఖర్చులకు మాత్రం వి.పి.లో పంపిస్తాం...

వినువీధిలో వింతలు.

రావూరి భరద్వాజ రచన...

3-11-1981 విడుదల! వెల 27/రూ. అక్టోబర్‌లోనే తమకాపీ రిజర్వు చేసుకొని 21/రూ. M.O. పంపినవారికి పుస్తకం విడుదల కాగానే పోస్టు ఖర్చులకు మాత్రం వి.పి.లో పంపిస్తాం.

శ్రీ కమలా

పబ్లిషింగ్ హౌస్
గవర్నరుపేట... విజయవాడ-2
GEETHA


Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna

అద్దె భార్య...

''నేను అందగాణ్నని నాకు గర్వం...ఏ ఆడదైనా నేను పిలిస్తే వస్తుందని నా అహంకారం. కాని అది నిజం కాదని తేలిపోయింది... నా గర్వం వర్షించిన మేఘంలా విడిపోయింది... నిన్న నువ్ ఇంట్లో లేనప్పుడు...నీలాంటి కురూపిని చేసుకుందన్న ఆలోచనతో నీ భార్యతో చెడ్డగా ప్రవర్తించబోయాను. కాని ఆమె దేవతరా... నాకు బాగా బుద్ధి చెప్పింది 'నా భర్త నాకు దేవుడు. నన్ను దేవతలా చూసుకుంటాడు. మా సంసారాన్ని, మా కుటుంబాన్ని నాశనం చెయ్యకు. అందం ఒక్కటే కాదు...మంచి మనసు కూడా ఉండాలి. అప్పుడే నువు మనిషివి అవుతావు' అంది. నన్ను క్షమించరా! అలాంటి భార్య ఉన్న నీవు అదృష్టవంతుడివిరా!'' అని వాపోయాడా చుట్టపు చూపుగా వచ్చి వారం రోజులుండి వెళ్తున్న మిత్రుడు...ఆశ్చర్యపోయాడతను. కారణం ఆమె నిజంగా తన భార్య కాదు. వారం రోజులపాటు భార్యగా నటించేందుకు అద్దెకు తీసుకురాబడిన వేశ్య. ఒక వేశ్య అలా ప్రవర్తించటం సంభవమా...? ప్రఖ్యాత తమిళ రచయిత్రి అనూరాధారామన్ కథ ''అద్దె భార్య'' అక్టోబర్ నెల 'విపుల'లో చదివిచూడండి.

విపుల

132 పేజీలు
రెండు రూపాయలే!



'విపుల'
పాఠకులకు అందజేసే
వివిధ భాషల
కథానికా
సుమ
సౌరభంలోని
వైవిధ్యం అనంతం!
ప్రపంచంలోని
అనేక భాషల నుండి
సేకరించిన
విశిష్ట కథానికలకు
నెలవు
'విపుల'
కథా ప్రియులకు
షడ్రసోపేత
విందు
'విపుల'

'విపుల'లోని
అనేక
భాషల
విశిష్ట కథలు
మిమ్మల్ని
ఆసక్తితో
చదివింప జేస్తాయి.

తెలుగులో
మరే పత్రికా
అందించని
వైవిధ్యం గల
విభిన్న భాషల
విశిష్ట కథలకు
ఏకైక వేదిక
'విపుల'


మారాం చేసేవారిని కూడా
మైమరిపించే ప్రియ
'ప్రియ' ఆకర్షణలో పడనివారు లేరు. మూత తీసి తియ్యటంతోనే ఎన్నెన్నో రుచులూరిస్తుంది 'ప్రియ'. ఆకలి లేదని మారాంచేసే పిల్లలు కూడా 'ప్రియ' పచ్చళ్లు ఉంటే ఆప్యాయంగా తింటారు.
వెల్లుల్లితోనూ, వెల్లుల్లి లేకుండానూ 300, 650 గ్రాముల సీసాల్లో దొరుకుతాయి.
• మామిడికాయ • నిమ్మకాయ • టొమాటో • అల్లం • గోంగూర • ఉసిరికాయ • చింతకాయ • పండు మిరపకాయ • వంకాయ
తీపిరకాలు : • మామిడికాయ • అల్లం.
ఎంతో రుచి... ఎంతో రుచి... ప్రియ
priya
ప్రియ ఫుడ్స్
ప్రైవేట్ లిమిటెడ్
Marketed by:
MARGADARSI
MARKETING
PRIVATE LIMITED
Eenadu Compound
Hyderabad - 500 004
KIRON/PF/81.1.TEL